ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
: fb.com/vaartha Digital
Published from Guntur, Ongole, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
2-7-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 152 పేజీలు: 12 వెల: 6.50

**ట్రైలర్‌ను ఢీకొన్న బస్సు.. 8 మంది సజీవ దహనం**

**మగవాళ్లను చంపడం ఎలా? పుస్తకంపై హాట్‌హాట్ చర్చలు**

9లో

# యువతే సమాజానికి దిక్సూచి

**సుస్థిర అభివృద్ధి లక్ష్యాలతో కదలాలి**

**పారిశ్రామికవేత్తలు, శాస్త్రవేత్తలుగా ఎదగాలి**

**అణగారిన వర్గాలకు చేయూతనివ్వండి**

**సెంట్రల్ వర్సిటీ స్నాతకోత్సవ సభలో రాష్ట్రపతి ముర్ము**




బుధవారం సెంట్రల్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రులు లోకేష్, పయ్యావుల కేశవ్

**అనంతపురం, జూలై 1, ప్రభాతవార్త బ్యూరో:** మన యువత సవాళ్లను అవకాశాలుగా మార్చుకొని మరింత సమ్మిళిత సుసంపన్నమైన భారత దేశ నిర్మాణానికి తోడ్పడాలి. పట్టభద్రులు సమాజానికి తిరిగి సేవ చేసేందుకు సిద్ధం కావాలని, ఏ రంగంలో ఉన్న అణగారిన వర్గాలకు బలంగా మారాలని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలం లోని సెంట్రల్ యూనివర్సిటీలో బుధవారం జరిగిన మొదటి స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. పట్టభద్రులు, వారి తల్లిదండ్రుల ఆనందోత్సవాల మధ్య కన్నుల పండుగగా జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమంలో రాష్ట్రపతితోపాటు గవర్నర్ ఎస్.అబ్దుల్‌నజీర్, రాష్ట్ర మానవ వనరుల >>2

## ఉద్యోగాల సృష్టికర్తలుగా యువతరం ఎదగాలి

**స్వర్ణాంధ్ర 2047 దిశగా చంద్రబాబు అడుగులు..**

**సెంట్రల్ వర్సిటీ సభలో మంత్రి లోకేష్**

**బుక్కరాయ సముద్రం/అనంతపురం, జూలై 1, ప్రభాత వార్త బ్యూరో:** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీజీ దూరదృష్టి గల నాయకత్వంలో భారతదేశ జాతీయ విద్యా విధానం డిజిటల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, వికసిత్ భారత్ 2047 దార్శనికత ద్వారా విజ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థను నిర్మిస్తున్నారు. ఈ స్ఫూర్తితో మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'స్వర్ణాంధ్ర 2047' దిశగా అడుగులు వేస్తున్నారు. తద్వారా విద్య, ఆవిష్కరణలు, ఉపాధి అవకాశాలను సృష్టించగల, భవిష్యత్తుకు సంసిద్ధమైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దుతున్నారని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. బుధవారం అట్టహాసంగా జరిగిన అనంతపురం లోని ఏపీ సెంట్రల్ యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము, గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ ప్రసంగిస్తూ ఈరోజు యువ పట్టభద్రులతోనిండిన ఈసభను చూస్తున్న >>2




బుధవారం'జాతీయ వైద్యుల దినోత్సవ' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి సత్యకుమార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## 3వేల డాక్టర్ పోస్టుల భర్తీ

**జీరో వేకెన్సీ ప్రాధాన్యంతో నియామకాలు: మంత్రి సత్యకుమార్**

**ప్రొద్దుటూరు అర్బన్,జూలై 1, ప్రభాత వార్త :** సమాజంలో వైద్యులపట్ల గౌరవ భావం పెరగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఆరోగ్య పరిస్థితి ఆధారంగా చికిత్స అందించే వైద్యులకు ఆసుపత్రుల్లో తగిన వాతావరణం, భద్రత కల్పిస్తేనే రోగులు సత్వరం కోలుకుంటారని పేర్కొన్నారు. వైద్యులు అందించే ఉత్తమ వైద్య సేవలవల్ల రోగుల కుటుంబాలకు భరోసా లభిస్తోందని తెలిపారు. అటువంటి పవిత్ర వృత్తిలో ఉన్న వైద్యులకు గౌరవంఇవ్వాల్సిన అవసరం ఉందని, అన్ని స్థాయి >>2

## 10న 'తల్లికి వందనం' జమ

**విజయవాడ,జూలై 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వం విద్యార్థులకు శుభవార్తతెలిపింది. సిఎం చంద్రబాబు నేతృత్వంలో. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న "తల్లికి వందనం" పథకం నిధుల విడుదలకు ముహూర్తం ఖరారు చేసింది. జులై 10 న తల్లికి వందనం డబ్బులు ఖాతాల్లో జమ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. గత ప్రభుత్వంలో ఒకే బిడ్డకు పరిమితమైన ఈ పథకాన్ని, ఇప్పుడు ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటున్నా వారందరికీ వర్తింపజేయనున్నారు. ఇది చదువుకునే పిల్లలున్న ప్రతి కుటుంబానికి పెద్ద ఊరటనిచ్చే విషయమనే ప్రభుత్వం భావిస్తోంది. తల్లికి వందన పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికీ రూ.13,000 ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం నేరుగా తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనుంది. రూ.2 వేలు పాఠశాలల అభివృద్ధికి అందిస్తుంది. ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలనుకునే వారు కొన్ని నిబంధనలను ఖచ్చితంగా పాటించాల్సి ఉంటుంది. పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు కనీసం 75 శాతం హాజరు కలిగి ఉండాలి. లబ్ధిదారులైన తల్లుల బ్యాంక్ అకౌంట్లకు ఇకేవైసీ ప్రక్రియ పూర్తి అయ్యి ఉండాలి. ఎన్‌పిసిఐ లింక్ కూడా ఉండాలి. తల్లికి వందన పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికీ రూ.13,000 ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం నేరుగా తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనుంది. రూ.2 వేలు పాఠశాలల అభివృద్ధికి అందిస్తుంది.

## పలు జిల్లాల్లో భారీ వర్షాలు

**విజయవాడ,జూలై 1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అల్పపీడన ప్రభావంతో పలు జిల్లాల్లో చెదురుమదురు నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. కొన్ని జిల్లాల్లో వర్షం జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తోంది. విజయవాడ నగర పరిస రాల్లో. గుంటూరు. విజయనగరం, విశాఖ, గోదావరి జిల్లాల్లో అక్కడ వర్షాలు భారీగానే కూరుస్తున్నాయి. తీవ్ర ఉక్కపోత అనంతరం కురుస్తున్న ఈ వర్షాలతో పాటుగా ఉరుములు, మెరుపులు., ఈదురుగాలులు ఉండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పలు చోట్ల చెట్లుకూలడం, విద్యుత్తు స్దంభాలు ఒరగడంతో సమస్యలు ఏర్పడుతున్నాయి. ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విజయనగరం, ఉత్తర కోస్తా తీర జిల్లాలు కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, మధ్య కోస్తా ప్రాంతాలు కృష్ణాతో పాటు ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో చెదురుమదురుగా తేలికపాటి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందనిపేర్కొంది. మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు పడొచ్చు. రాయలసీమలోని తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప జిల్లాల్లో తేలికపాటి జల్లులు కురుస్తాయని విపత్తు నిర్వహణ సంస్థ అంచనా వేసింది. అక్కడక్కడ పిడుగులుపడేఅవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించింది.

# పెన్షన్ల పంపిణిలో ఎపి టాప్

**ప్రతినెల 28 కేటగిరీల లబ్ధిదారులకు అందిస్తున్నాం**

**పొదుపులో డ్వాక్రా మహిళలు ఆదర్శం**

**నెల్లూరు జిల్లా పున్నపువారిపల్లె పేదల సేవలో సిఎం చంద్రబాబు**



**చిల్లకూరు, (నెల్లూరు) జూలై 1, ప్రభాతవార్త:** రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన అందిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజాభీష్టం మేరకే సుపరిపాలన అందిస్తున్నామని వివరించారు. ప్రజల జీవితాల్లో శాశ్వతంగా వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. గూడూరు నియోజకవర్గం ఓడూరు పంచాయతీలోని పున్నపువారిపాలెంలో బుధవారం పేదల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ప్రజా వేదికసభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రజలు చూపిస్తూన్న అభిమానంతో పడుతున్న కష్టాన్ని మర్చిపోతున్నామని గత పాలకులు నెల్లూరు జిల్లాను అశాస్త్రీయంగా విభజించారు. గూడూరును తిరిగి నెల్లూరు జిల్లాలో కలుపుతామని హామీ ఇచ్చి నెరవేర్చాం. సైదాపురం, కలవాయి రాపూరు మండలాలను కూడా నెల్లూరు జిల్లాలో కలిపాం. ప్రజల అభీష్టం ప్రకారమే పరిపాలన జరగాలి. పెత్తందారీ వ్యవస్థకు చోటు లేదు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా ఆశాస్త్రీయంగా జరిగినల్లాల విభజనను సవరించాం. ప్రజల జీవితాల్లో శాశ్వతంగా వెలుగునింపాలనే లక్ష్యంతోనేపనిచేస్తున్నాం. సామాజిక బాధ్యతగానే ప్రతీ నెలా 1వ తేదీన కనీస అవసరాలు తీర్చుకోలేని ఆపన్నులకు పెన్షన్ అందిస్తున్నాం. వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులు సహా 28 కేటగిరీల లబ్దిదారులకు పెన్షన్లు అందిస్తూ వారిని ఆదుకుంటున్నాం. పేదల జీవన ప్రమాణాలను పెంచాలనే లక్ష్యంతో పీ4 కార్యక్రమాన్ని కూడా అమలు చేస్తున్నాం. ఇప్పటి వరకూ రూ.68,598 కోట్ల మేర పెన్షన్ల కింద కూటమి ప్రభుత్వం పంపిణీ చేసింది. ప్రతీ నెలా 62.20 లక్షల మందికి రూ.2,712 కోట్లు పెన్షన్లకు చెల్లిస్తున్నామని సిఎం అన్నారు.

**పొదుపు ఉద్యమానికి డ్వాక్రా మహిళలే దిక్సూచి**

గడిచిన రెండేళ్ల ప్రయాణంలో రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయటంతో పాటు వ్యవస్థలను గాడిలో పెట్టామని, సంక్షోభాలు, సమస్యలను దాటుకుని ప్రజలకు మేలు చేసేలా అనునిత్యం పనిచేస్తున్నామని అన్నారు. గత అవినీతి పాలనను మార్చి రాష్ట్రంలో మళ్లీ సుపరిపాలన తీసుకువచ్చాం. మనమిత్ర వాట్సప్ గవర్నెన్సు ద్వారా ఆన్‌లైన్‌లో సేవలను అందిస్తూ ప్రజల చేతిలోకి పౌర సేవలను తీసుకు >>2

## ఎపి ఇఎపిసెట్ ఫలితాల్లో బాలికల ఆధిక్యం

**ఇంజినీరింగ్‌లో మొత్తం 1,82,317 మంది విద్యార్థులు ఉత్తీర్ణత**

**అగ్రికల్చర్, ఫార్మసీలో 63,546 మంది అభ్యర్థులు అర్హత**

**విజయవాడ, జూలై1,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ఇఎపిసెట్ 2026 ఫలితాలు విడుదలయ్యాయి. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఈ ర్యాంకులను అధికారికంగా వెల్లడించారు. ఇఎపిసెట్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఇంజినీరింగ్‌లో 71.65 శాతం ఉత్తీర్ణతతో బాలికలు ముందంజలో నిలవడం గర్వకారణం అని ఆయన కొనియాడారు. విద్యార్థులు సాధించిన ఈ విజయం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు సరికొత్త ఉత్తేజాన్ని ఇస్తుందని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఇక ఈ యేడాది ఫలితాల్లో బాలికలు పైచేయి సాధించగా, ఉత్తరాంధ్రకు చెందిన విద్యార్థులు టాపర్లుగా నిలిచారు. విజయనగరం జిల్లా రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించి సత్తా చాటింది. ఇంజినీరింగ్ విభాగంలో మొత్తం 1,82,317 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇది 70.52 శాతంగా నమోదైంది. అలాగే అగ్రికల్చర్, ఫార్మసీ విభాగాల్లో 63,546 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. ఈ విభాగంలో ఏకంగా 89.59 శాతం అత్యుత్తమ ఉత్తీర్ణత నమోదైంది. ఇంజినీరింగ్ విభాగంలో అమ్మాయిలు ప్రతిభ కనబరిచారు. బాలుర కంటే బాలికలే ఎక్కువ శాతం ఉత్తీర్ణత సాధించి ముందంజలో నిలిచారు. ఈ విభాగంలో బాలురు 1,00,844 (69.63 శాతం) మంది పాస్ అయ్యారు. కానీ బాలికలు 71.65 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇఎపిసెట్ ఫలితాల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థుల వివరాలను మంత్రి వెల్లడించారు. అగ్రికల్చర్, ఫార్మసీలో జస్వంత్ నాయుడు (విజయనగరం) ప్రథమ ర్యాంకు, వెంకటమహంత్ (కూకట్‌పల్లి) ద్వితీయర్యాంకు, హారికా దేవి >>2

## తమిళనాట విజయ్ సర్కార్‌ను కూల్చే కుట్ర!

**ముగ్గురు అరెస్టు.. దర్యాప్తు**



**చెన్నై, జూలై 1:** తమిళనాడులో ముఖ్య మంత్రి విజయ్ నేతృత్వంలోని టివికె ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర జరిగినట్లు రాష్ట్ర ఇంటెలిజెన్స్ విభాగం వెల్లడించింది. ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కూడా పూర్తికాకముందే ఈ కుట్రను భగ్నం చేసినట్లు అధికా రులు తెలిపారు. సమాచారం ప్రకారం టివికెకు చెందిన 15 మంది ఎమ్మెల్యేలతో ఒకేసారి రాజీనామాలు చేయించి ప్రభుత్వాన్ని అస్థిరపరిచే ప్రయత్నం జరిగినట్లు దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది. ఈ వ్యవహారంపై టివికె ఎమ్మెల్యే ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. ఈ క్రమంలో ఒక కన్సల్టెన్సీ సంస్థ ఉద్యోగిని చెన్నైలో అరెస్టు చేశారు. అతని విచారణలో డిఎంకె ఎమ్మెల్యే సెంథిల్ బాలాజీతో సంబంధాలు ఉన్నట్లు గుర్తించిన అధికారులు, కరూర్‌లో మరో ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ కుట్ర వెనుక మరెవరైనా ఉన్నారా అనే >>2

# రాష్ట్రంలో 18 నగర వనాలు

**రూ. 36 కోట్ల వ్యయంతో అభివృద్ధి: డి.సిఎం పవన్**

**అటవీ సంపద, సంప్రదాయాల కలబోతగా నిర్మాణం**

**వినోదం, ఆరోగ్యం ఒకేచోట ఉండేలా ప్రత్యేక సౌకర్యాలు**



బుధవారం రాష్ట్రంలో 8 నగరవనాలను వర్చువల్‌గా ప్రారంభిస్తున్న డి.సిఎం పవన్

**విజయవాడ,జూలై1, ప్రభాతవార్తప్రతినిధి:** ఏ దేశమైతే ప్రకృతితో కలిసి ఎదుగుతుందో, ఆ దేశం ఎప్పటికీ నిలిచి ఉంటుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ప్రకృతితో పాటు సాధించే అభివృద్ధే శాశ్వతంగా ఉంటుందని పేర్కొన్నారు. మన వారసత్వం అనేది కేవలం మనం నిర్మించిన కట్టడాలు కాకూడదన్నారు. మనం కాపాడిన ప్రకృతి అయి ఉండాలని ఆకాంక్షించారు. అటవీ, పర్యావరణ మంత్రిత్వశాఖల పరిధి రాష్ట్రంలో కొత్తగా అభివృద్ధి చేసిన 18 నగరవనాలు, ఎకో పార్కులు, కమ్యూనిటీ బేస్డ్ ఎకో టూరిజం ప్రాజెక్టులను బుధవారం తన క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా డి.సిఎం ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఆనం రాంనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ 'నగరాలు, పట్టణాలు శరవేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత తరుణంలో ఈ నగర వనాలు పట్టణాలకు గ్రీన్ లంగ్స్ లాగా పని చేస్తూ.. పర్యావరణ సమతుల్యతను కాపాడతాయి. కేంద్ర ప్రభుత్వ నగర వన యోజన నిధులతో పాటు స్థానిక నిధులను సమకూర్చుకుంటూ రూ. 36 కోట్ల భారీ వ్యయంతో ఈ ప్రాజెక్టును సిద్ధం చేశాం. ఒక్కో నగర వనాన్ని సుమారు 50 హెక్టార్ల విస్తీర్ణంలో, రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మించాం. కొడూరు, కైలాసగిరి, మదనపల్లెలో ప్రత్యేకంగా ఎర్రచందనం పరిరక్షణ పార్కులను ఏర్పాటు చేశాం. మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయ జ్ఞానాన్ని చాటి చెప్పేలా, జీవవైవిధ్య పరిరక్షణే ధ్యేయంగా నక్షత్ర వనాలు, రాశి వనాలను అభివృద్ధి చేశాం. ఈ పార్కులు కేవలం >>2

## మరో ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు అరెస్టు

**సాయికృష్ణ లాకప్‌డెత్ కేసు**

**విజయవాడ,జూలై1, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విజయవాడ కృష్ణలంక గాదె సాయి కృష్ణ (25) కస్టడీ మృతి కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసులో తాజాగా మరో ఇద్దరు పోలీస్ కానిస్టేబుళ్లను అరెస్ట్ చేసింది. దీంతో ఇప్పటివరకు అరెస్టయిన వారి సంఖ్య ఐదుకుచేరింది. కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుళ్లు బాబూరావు, సాంబయ్యలను సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. కేసులో ఐదో నిందితుడిగా బాబూరావు, ఆరో నిందితుడిగా సాంబయ్య ఉన్నారు. వారిని రెండో ఎసిఎం కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి వారికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. బాబూరావును అవనిగడ్డ జైలుకు, సాంబయ్యను గన్నవరం జైలుకు తరలించాలని న్యాయస్థానం ఆదేశించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (ఎస్‌హెచ్‌ఓ) ఎస్‌ఎస్‌వివి నాగరాజుకు వీరిద్దరూ సహకరించారని ఆరోపణలు ఉన్నాయి. మే 6వ తేదీన పోలీసులు అదుపులోకి తీసుకున్న సాయి కృష్ణ అదృశ్యమయ్యాడు. లాకప్‌లో చిత్రహింసలకు గురిచేసి, కొట్టి చంపేశారని, ఆ తర్వాత మృతదేహాన్ని ఎలక్ట్రిక్ శ్మశానవాటికలో దహనం చేసి ఆధారాలు మాయం చేశారని అతని కుటుంబం ఆరోపిస్తోంది. సాయి కృష్ణ తల్లి విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు జూన్ 19న భారతీయ న్యాయ సంహిత కింద పోలీసులు కేసు నమోదు చేశారు. కస్టడీలో తీవ్ర గాయాల వల్లే సాయి కృష్ణ మరణించాడని సిట్ ఇప్పటికే కోర్టుకు నివేదించింది. అంతేకాకుండా పోలీస్ స్టేషన్‌లోని సిసిటివి ఫుటేజీని ఉద్దేశపూర్వకంగా తొలగించారని కూడా >>2



ప్రమాదంలో రెండు లారీలు దగ్ధమవుతున్న దృశ్యం

## గుంటూరు జిల్లాలో ఘోర ప్రమాదం భగ్గుమన్న రెండు లారీలు

**ఇద్దరు డ్రైవర్లు, క్లీనర్ సజీవ దహనం**

**యడ్లపాడు(పల్నాడు జిల్లా), జూలై 1, ప్రభాతవార్త :** ఉమ్మడి గుంటూరు మరియు పల్నాడు జిల్లా సరిహద్దు ప్రాంతము గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం తుమ్మలపాలెం పంచాయితీ పార్వతీ పురం గ్రామ సమీపంలోని 16వ నెంబరు జాతీయ రహదారిపై రెండు లారీలు ఢీకొని మంటలు చెలరేగి ఇరువురు డ్రైవర్లు, ఒక >>2

02-07pg2exHMNWJQE_02-07pg2exHMNWJQE.qxd 01/Jul/26 11:52 PM Page 1






బుధవారం ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో భారీ వర్షాలకు జలమయమైన రహదారులు

# యువతరం ఎదగాలి

>> ప్పుడు.. నాకు కేవలం పట్టాలు స్వీకరిస్తున్న విద్యార్థులు మాత్రమే కనిపించడం లేదు. భవిష్యత్తును తీర్చిదిద్దడానికి సిద్ధంగా ఉన్న ఒక తరం కనిపిస్తోంది. ప్రతి తరానికీ ఒక ప్రత్యేక గుర్తింపు ఉంటుంది. భవిష్యత్తును నిర్మించే అవకాశం ఈ తరానికి లభించింది. ఇది మీ సమయం, ఇది మీకు లభించిన గొప్ప అవకాశం. మీ నేపథ్యం మీ భవిష్యత్తును నిర్ణయించేలా ఎప్పుడూ అనుమతించకండి. మీ కలలు, మీ కఠోర శ్రమ, మీ వ్యక్తిత్వం... ఇవే మీరు ఎవరన్నదానిని నిర్వచించేలా చూసుకోండి అన్నారు.

**ముర్ము జీవితం... స్ఫూర్తిదాయకం..**

ఈరోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలిసి ఇక్కడ కూర్చునే భాగ్యం మనకు దక్కింది. ఆమె జీవితం కేవలం తరగతి గదిలో నేర్పలేని ఒక పాఠం. ఆమె ఒక చిన్న గిరిజన గ్రామంలో జన్మించారు. చాలా మందిలాగే కుంగదీసే వ్యక్తిగత విషాదాలను ఆమె ఎదుర్కొన్నారు. అయినా ఆమె ఎన్నడూ విశ్వాసం కోల్పోలేదు. సేవ చేయడం ఆపలేదు.ఒక ఉపాధ్యాయురాలిగా, ఒక శాసనసభ్యురాలిగా,. ఒక గవర్నర్‌గా, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాష్ట్రపతిగా మన ముందున్నారు. ఆమె ప్రయాణం ప్రతి యువ విద్యార్థికి ఒక సత్యాన్ని చెబుతుంది. మీ ప్రారంభం మీ గమ్యాన్ని నిర్ణయించదు. మీ ధైర్యమే నిర్ణయిస్తుంది. మేడమ్ జీవితం లక్షలాది మంది భారతీయ యువతకు స్ఫూర్తినిస్తూనే ఉంటుంది. సెంట్రల్ యూనివర్సిటీ మొదటి బ్యాచ్ స్నాత కోసం ఎప్పుడూ గుర్తిండిపోయి ఉంటుందన్నారు.

**అవకాశాలు సృష్టించే వారు కావాలి..**

నేటి ప్రపంచానికి అవకాశాల కోసం ఎదురుచూసే వారు అవసరం లేదు. అవకాశాలను సృష్టించే వారు కావాలి. కేవలం ఉద్యోగార్థులుగా ఉండాలని ఆశించవద్దు. ఉద్యోగ సృష్టికర్తలుగా మారండి. సంస్థలను నిర్మించండి. ఆవిష్కరణలను నిర్మించండి. పరిష్కారాలను రూపొందించండి. ఇతరుల్లో ఆశను నింపండి. ఎప్పుడూ సౌకర్యవంతమైన మార్గాన్ని ఎంచుకునే వారికి విజయం దక్కదు. కఠినమైన మార్గాన్ని ఎంచుకునే ధైర్యం ఉన్నవారికే విజయం లభిస్తుంది. తక్కువ మంది ప్రయాణించే మార్గమే తరచుగా అద్భుతమైన విజయానికి దారితీస్తుంది. కొత్త విషయాలను అన్వేషించే ఆసక్తి పెంపొందించుకోండి. విఫలమైనా తట్టుకునే ధైర్యం, మళ్లీ పుంజుకునేంత దృఢ సంకల్పం కలిగి ఉండండి. గుర్తుంచుకోండి... పట్టభద్రుల వేడుకతో విద్య ముగిసిపోదు. అది జీవితకాల అభ్యాసానికి నాంది పలుకుతుందని లోకేష్ అన్నారు.

**యూనివర్సిటీ గర్వపడే స్థాయికి ఎదగండి..**

ఈ రోజు మీరు ఈ ప్రాంగణం నుండి వెళుతున్నప్పుడు మీ విజ్ఞానాన్ని ఆత్మవిశ్వాసంతో, మీ విలువలను వినయంతో, మీ కలలను ధైర్యంతో ముందుకు తీసుకువెళ్ళండి. జీవితంలో ఎక్కువ మంది ప్రయాణించని మార్గాన్ని ఎంచుకోవడానికి ఎప్పుడూ భయపడకండి. ఎందుకంటే గొప్ప విజయాలు సమూహాలను అనుసరించడం వల్ల రావు. దానికి నాయకత్వం వహించే ధైర్యంతోనే వస్తాయి. మీ కుటుంబం గర్వపడేలా చేసే వృత్తిని ఎంచుకోండి. మీ విశ్వవిద్యాలయానికి గర్వకారణమయ్యే వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోండి. భారతదేశం గర్వపడేలా ఒక గొప్ప వారసత్వాన్ని సృష్టించండి. ఎందుకంటే, పట్టభద్రులయ్యే మొదటి బ్యాచ్ కేవలం డిగ్రీలను మాత్రమే పొందదు. అది మీ తర్వాత వచ్చే ప్రతి తరానికీ స్ఫూర్తినిస్తుంది. కొత్త ప్రపంచంలోకి అడుగుపెట్టండని మంత్రి లోకేషు సూచించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, ఏపీ సెంట్రల్ యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ శంకర్ ఆచార్య, వైస్ ఛాన్సర్ కోరి , ప్రభుత్వ విప్ రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎపి ఇఎపిసెట్ ఫలితాల్లో బాలికల ఆధిక్యం

>> (కృష్ణా జిల్లా), తృతీయ ర్యాంకు హారికాదేవి (కృష్ణా జిల్లా) సాధించారు. కొండ్రెడ్డి హారికాదేవి శ్రీ అనూహ్య నాలుగవ ర్యాంకు,కర్రి సత్యనారాయణ అయిదువ ర్యాంకు బంటు ధాత్రిక ఆరవ ర్యాంకు పల్లికొండ దర్శ్‌తేజ ఏడవ ర్యాంకు వల్లెపు ధీరజ్ కృష్ణ 8వ ర్యాంకు దండమూడి జాగృతి తొమ్మిదివ ర్యాంకు ఆళ్ల శ్రీలక్ష్మి సత్యసాయి నిఖితారెడ్డి రేలంగి జయ షణ్ముణ 10వ ర్యాంకు సాధించారు.ఇంజినీరింగ్‌లో రోషన్ మణిదీప్ (తాడేపల్లి) ప్రథమ ర్యాంకు, శ్రావ్య (శ్రీకాకుళం జిల్లా) ద్వితీయ ర్యాంకు, ప్రవీణ్ కుమార్ (పల్నాడు జిల్లా) తృతీయ ర్యాంకు సాధించారు.తెల్లూరి శ్రేయస్ రెడ్డి నాలుగవ ర్యాంకు ముక్కార సాకేత్ అయిదవ ర్యాంకు బండి వెంకట సాత్విక్ ఆరవ ర్యాంకు నూర్ బాషా హాఫీజ్ ఏడవ ర్యాంకు,పసల మోహిత్ 8వ ర్యాంకు,మరక వంశీధర్ రెడ్డి తొమ్మిదవ ర్యాంకు సాధించారు.వాస్తవానికి ఈ ఫలితాలు గురువారం విడుదల కావాల్సి ఉంది. సిబిఎస్ఇ 12వ తరగతి విద్యార్థులకు సంబంధించి ఇంకా కొంతమంది మార్కులు రావాల్సి ఉండటం, అలాగే ఇంటర్మీడియట్‌లో ఒక సబ్జెక్టు ఫెయిలై అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఇఎపిసెట్‌లో 25 శాతం వెయిటేజీ ఇవ్వాల్సి ఉండటంతో ఫలితాలను వాయిదా వేశారు. అయితే తాజాగా ఈ ప్రక్రియ పూర్తై లైన్ క్లియర్ అవ్వడంతో బుధవారం మధ్యాహ్నమే ర్యాంకులను వెల్లడించారు. విద్యార్థులు తమ ర్యాంకు కార్డులను అధికారిక వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చు. సంబంధిత వెబ్‌సైట్‌లోకి వెళ్లి వివరాలు నమోదు చేసి ర్యాంకు కార్డులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. విద్యార్థుల సౌకర్యార్థం ఫలితాల కోసం ప్రత్యేకంగా వాట్సప్ నంబర్‌ను కూడా అధికారులు అందుబాటులోకి తెచ్చారు. 95523 00009 నంబర్‌కు మెసేజ్ చేయడం ద్వారా కూడా విద్యార్థులు తమ ఫలితాలను పొందవచ్చు

# సమాజానికి దిక్సూచి

>> అభివృద్ధి, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్, రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, కేంద్రీయ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ డా.శంకరఆచార్య, ఉపకులపతి ఆచార్య ఎస్.ఎ.కోరి, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కేంద్ర విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవం కేవలం ఒక వేడుక దినం మాత్రమే కాదని, ఈ యువ సంస్థ ప్రస్థానంలో ఇది ఒక కీలకమైన మైలురాయి అని అన్నారు. భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే సంస్థగా మారడానికి ఈ విశ్వవిద్యాలయం ఒక దీర్ఘకాలిక దార్శనికతను అభివృద్ధి చేసుకుందని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల పట్ల, ముఖ్యంగా నాణ్యమైన విద్యకు సంబంధించిన లక్ష్యాల పట్ల దీనికున్న నిబద్ధత, సమ్మిళిత, సమానత్వ అభివృద్ధి పట్ల బాధ్యతా స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని ఆమె అన్నారు. ఆంధ్రప్రదేశ్ కేంద్ర విశ్వవిద్యాలయం ఒక శ్రేష్ఠతా కేంద్రంగా ఆవిర్భవించి, 2047 నాటికి వికసిత్ భారత్ దార్శనికత సాకారానికి గణనీయంగా దోహదపడుతుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. పట్టభద్రులైన విద్యార్థులను ఉద్దేశించి రాష్ట్రపతి మాట్లాడుతూ, ఈ స్నాతకోత్సవం వారి సంవత్సరాల అంకితభావం, పట్టుదల, కఠోర శ్రమకు పరాకాష్ట అని అన్నారు. విద్యార్థులు కలలతో విశ్వవిద్యాలయంలో ప్రవేశించారు. ఈ రోజు వారు జ్ఞానం, ఆత్మవిశ్వాసంతో పాటు వారికి కొత్త అవకాశాల తలుపులు తెరిచే డిగ్రీతో బయటకు వెళ్తున్నారు అని ఆమె అభిప్రాయపడ్డారు.విద్యార్థుల విజయం వారి సొంత కఠోర శ్రమ ఫలితమే అయినప్పటికీ, అది వారి తల్లిదండ్రుల త్యాగాలు, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, సమాజ మద్దతుతో కూడా రూపుదిద్దుకుందని రాష్ట్రపతి అన్నారు. అందువల్ల, సమాజానికి తిరిగి సేవ చేయాల్సిన బాధ్యత వారిపై ఉంది అని చెప్పారు. పట్టభద్రులు ఉపాధి కల్పించే పారిశ్రామికవేత్తలుగా, ఆవిష్కరణలను నడిపించే శాస్త్రవేత్తలుగా, ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులుగా, లేదా సమాజ సేవ చేసే దాతలుగా మారినా, వారి విద్య అణగారిన వర్గాలకు బలంగా మారాలి అని రాష్ట్రపతి పిలుపునిచ్చారు. సాంకేతిక పురోగతులు ప్రతి రంగాన్ని మారుస్తున్నాయని రాష్ట్రపతి అన్నారు. ఇంత వేగంగా మారుతున్న ప్రపంచంలో, డిగ్రీ సంపాదించడంతో చదువు ముగిసిపోకూడదు. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలకు నిరంతరం అనుగుణంగా మారే తపన విద్యార్థులకు గొప్ప బలాలలో ఒకటిగా ఉంటుంది. కొత్త ఆలోచనలను అన్వేషించడానికి, కొత్త జ్ఞానాన్ని సంపాదించడానికి ధైర్యాన్ని పెంపొందించుకోవాలని ఆమె వారికి సూచించారు. నేర్చుకోవాలనే తపన, పట్టుదల, నూతన ఆవిష్కరణలు చేసే మన యువత మన అమూల్యమైన జాతీయ సంపద అని రాష్ట్రపతి అన్నారు. తమ జ్ఞానాన్ని సృజనాత్మకత, పట్టుదల, బాధ్యతా భావంతో మేళవించడం ద్వారా, మనయువత సవాళ్లను అవకాశాలుగా మార్చుకుని, మరింత సమ్మిళిత, సుసంపన్నమైన భారతదేశ నిర్మాణానికి దోహదపడగలరు. నైతిక విలువలను అలవర్చుకోవడం విద్యార్థులకు ఎంతో సహాయపడుతుందని రాష్ట్రపతి చెప్పారు. నిజాయితీ, కరుణ, సానుభూతి, ప్రకృతి పట్ల గౌరవం అనేవి కేవలం ఉన్నతమైన నైతిక ఆదర్శాలు మాత్రమే కాదని, అవి సంపూర్ణ అభివృద్ధికి పునాదులని ఆమె అన్నారు. ఈ గుణాలు వారి జీవితాన్ని సుసంపన్నం చేసుకోవడానికి, సమాజానికి, దేశానికి అర్థవంతంగా తోడ్పడటానికి వీలు కల్పిస్తాయి. మన యువత యొక్క శక్తి, ప్రతిభ, నిబద్ధత ద్వారా మాత్రమే వికసిత భారత్ దార్శనికతను సాకారం చేసుకోగలమని రాష్ట్రపతి అన్నారు. వారు ఏ మార్గాన్ని ఎంచుకున్నా, అంకితభావంతో, నిజాయితీతో శ్రేష్ఠతను సాధించాలి అని అన్నారు.

**పట్టబదులకు గోల్డ్ మెడల్స్ ను బహుకరించిన రాష్ట్రపతి**

ఈ కార్యక్రమంలో భాగంగా గోల్డ్ మెడల్ సాధించిన కేంద్రీయ విశ్వవిద్యాలయం విద్యార్థులకు గోల్డ్ మెడల్ లను రాష్ట్రపతి బహుకరించారు. అంతకుముందు రాష్ట్రపతిని రాష్ట్ర గవర్నర్‌ను, రాష్ట్ర మంత్రులు మంత్రి నారా లోకేష్, పయ్యావుల కేశవ్‌ను ఉపకులపతి ఆచార్య ఎస్.ఎ.కోరి శాలువా కప్పి జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, ఏపీపీఎస్సీ మాజీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్ హేమచంద్ర రెడ్డి, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ జగదీష్, ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, తాడిపత్రి ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి, ఆయా శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# యూట్యూబర్ 'ప్రశ్న రావణ్' అరెస్టు

## పిఠాపురం పోలీస్టేషన్ వద్ద హైరానా

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,జులై 1 (ప్రభాతవార్త):** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాధా మనోహర్ దాస్‌పై ఇటీవల ఏలూరు బహిరంగ సభలో యూట్యూబర్ ప్రశ్న రావణ్ అనుచిత వ్యాఖ్యలు చేసారంటూ పిఠాపురం జనసేన నాయకుడు బొజ్జా కుమార్ ఇచ్చిన ఫిర్యాదుపై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.కాకినాడ జిల్లా పిఠాపురం పోలీసులు ప్రశ్న రావణ్‌ను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ వద్ద జరిగిన నాటకీయ పరిణామాలతో ఉత్కంఠ నెలకొంది.అదుపులోకి తీసుకున్న ప్రశ్న రావణ్‌ను పిఠాపురం టౌన్ పోలీస్టేషన్‌లో విచారించారు. విచారణ అనంతరం రావణ్‌ను జిల్లా కోర్టులో హాజరుపరచాలని పోలీసులు ప్రయత్నించారు. పిఠాపురం పోలీస్ స్టేషన్ నుంచి వైద్య పరిక్షల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించబోతుండగా జనసేన నాయకులు భారీ సంఖ్యలో చేరుకుని ఆందోళనకు దిగారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు క్షమాపణలు చెప్పిన తరువాతే తరలించాలని డిమాండ్ చేసారు. అయితే రావణ్‌కు మద్దతుగా మరో వర్గం ఆందోళనకు రావడంతో ఉత్కంఠగా మారింది. దీంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. 24 గంటల లోపు న్యాయమూర్తి ఎదుట హాజరు పరచాలని పోలీసులు ప్రయత్నాలు చేసారు. పోలీసు స్టేషన్ వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొనడంతో అదనపు బలగాలను మోహరించారు. దీంతో ఏంజరుగుతుందోనని ఆందోళన వ్యక్తంఅవుతుంది.ఎట్టకేలకు పిఠాపురం పోలీసులు న్యాయమూర్తి ముందు హాజరుపరిచారు.

### వారం - వర్జ్యం

02-07-2026, గురువారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
నిజ జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం, ఆరుద్ర కార్తె
విదియ ఉ.9.37
ఉత్తరాషాఢ ఉ.9.26
వర్జ్యం : మ.1.49-మ.3.34
దు.ఉ.10.00-ఉ.10.52, 2) మ.3.14-సా.4.00
శుభసమయం : ఉ.7.00-8.00
రాహుకాలం - మ.1.30-3.00

### వార్తాఫలం

**మేషం:** పాతమిత్రులనుండి కీలక సమాచారం అందుకుంటారు. సంతాన పరంగా బాధ్యతగా వ్యవహరిస్తారు.

**వృషభం:** అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. పెట్టుబడులకు తగిన సమయం.

**మిథునం:** కలలప్రపంచంలో విహరించక కుండా వాస్తవికతను దృష్టిలో ఉంచుకొని ముందడుగువేసి లాభపడతారు.

**కర్కాటకం:** కార్యాలయంలో అర్థంలేని రాజకీయాలు మిమ్మల్ని విసుగుకలిగిస్తాయి. యాంకరింగ్ రంగంలోవారికి అనుకూలం.

**సింహం:** దీర్ఘకాలిక ఋణాలు తీరి ఊరట చెందుతారు. సంఘంలో కీర్తిప్రతిష్ఠలు నామమాత్రంగా పెరుగుతాయి.

**కన్య :** సంతానపరంగా విశేషశ్రద్ధను కనబరుస్తారు. ఈరోజు అనేక అనుకూల ఫలితాలను సాధిస్తారు.

**తుల :** రాజకీయరంగాలవారు గౌరవ సత్కారాలు పొందుతారు. మోకాళ్ళనొప్పులు బాధించవచ్చు. వాహన సౌలభ్యం.

**వృశ్చికం:** నూతనకార్యక్రమములను గురించి ఆలోచనలు, చర్చలు మాటల రూపములోనికి వస్తాయి.

**ధనుస్సు:** ఆరోగ్య, వాహనాల విషయంలో జాగ్రత్తలు అవసరం. దూరప్రాంతాలనుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

**మకరం:** మీరు చేస్తున్న పనులను గోప్యంగా ఉంచండి. హోటల్ వ్యాపారస్థులకు అనుకూలమైన కాలం.

**కుంభం:** మీ మాటలకు, మంచి తనమునకు గాను సమాజములో మీకు గౌరవప్రతిష్ఠలు పెంపొందుతాయి.

**మీనం:** దీర్ఘకాలిక సమస్యలు తీరి ప్రశాంతత పొందుతారు. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పెన్షన్ల పంపిణీలో ఎపి టాప్

>> వచ్చామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు అందించగలుగుతున్నామన్నారు. తల్లికి వందనం, స్త్రీశక్తి, దివ్యాంగ శక్తి, మత్స్యకారుల సేవలో, ఆటో డ్రైవర్ల సేవలో లాంటి వివిధ పథకాలను అమలు చేశాం. మహిళలను పారిశ్రామిక, వ్యాపార వేత్తలుగా తయారు చేసేందుకు వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమం చేపట్టాం. పొదుపు ఉద్యమంలో మన డ్వాక్రా మహిళలు దేశానికే ఆదర్శంగా నిలిచారు. అందుకే బ్యాంకులు కూడా డ్వాక్రా మహిళలకు పెద్ద ఎత్తున రుణాలు అందించేందుకు ముందుకు వస్తున్నాయ్ణి అని ముఖ్యమంత్రి అన్నారు.

**రాష్ట్రంలోనే అగ్రగామిగా నెల్లూరు జిల్లా**

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలూ సమానంగా అభివృద్ధి చెందాలన్నదే మా ఆకాంక్ష. విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రంగా మూడు రీజియన్లుగా చేసి అభివృద్ధి ప్రణాళికలు అమలు చేస్తున్నాం. అభివృద్ధిలో సంపద సృష్టిలో నెల్లూరు జిల్లా దేశంలోనే అగ్రగామి జిల్లాగా మారుతుంది. రామాయపట్నం పోర్టు, కృష్ణపట్నం పోర్టు, దుగరాజపట్నంలో షిప్ బిల్డింగ్ సెంటర్ వస్తున్నాయి. రామాయపట్నం వద్ద బిపిసిఎల్ లక్ష కోట్లతో రిఫైనరీ పెడుతోంది. ఇఫ్కో కిసాన్ సెజ్‌లో కూడా పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయి. ఇప్పటికే గూడూరు ప్రాంతంలో 27 మెగా పరిశ్రమలు వచ్చాయి. మెగా ఫర్నిచర్ పార్కు కూడా ఏర్పాటు కాబోతోంది. మన రాష్ట్రంలోనే ఉన్న శ్రీసిటీ దేశ పారిశ్రామిక ప్రాంతాలకు ఆదర్శం. జాతీయ రహదారి కారిడార్లు, 4 లేన్ రైల్వే ట్రాక్ కూడా మన ప్రాంతం నుంచి వెళ్లేలా ప్రాజెక్టులు వస్తున్నాయి. అన్ని పోర్టులకూ రైల్వే లైన్లను అనుసంధానించి ఈ ప్రాంతాన్ని లాజిస్టిక్స్ కేంద్రంగా తయారు చేస్తాం అని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ అవసరమైన రాజధాని అమరావతి గొడ్డలి పార్టీకి అవసరం లేదు. అందుకే ఇంకా రాజధానిపై కుట్రలను కొనసాగిస్తూనే ఉన్నారు. ఇప్పుడు వేగంగా పనులు జరుగుతుంటే సహించలేకపోతున్నారు. గత పాలకుడు తీసుకున్న అస్తవ్యస్త నిర్ణయాలతో రాష్ట్రానికి రాజధానే లేకుండా పోయింది. మూడు రాజధానుల పేరిట గందరగోళ పరిచారు. ఎవరైనా పొరుగు రాష్ట్రాలకు వెళ్తే ఎపికి మూడు రాజధానులా అని హేళనకు గురయ్యారు. పార్లమెంటులో శాశ్వత రాజధాని చట్టం చేస్తుంటే మావిగన్ అంటూ కొత్త ఆటలు మొదలు పెట్టారు. అమరావతి పరిరక్షణ కోసం అంటూ రౌడీలతో ఇప్పుడు దండయాత్ర చేస్తున్నారు. నిలకడలేని వ్యక్తులు రాజకీయ పార్టీ పెట్టి ప్రజల్ని ఇబ్బందులు పెడుతున్నారు.

**హోంమంత్రిపై అవమానర వ్యాఖ్యలు**

విజయవాడలో యువకుడి అదృశ్యం ఘటన నా దృష్టికి వస్తూనే సిఐను సస్పెండ్ చేశాం, చర్యలకు ఆదేశించాం. కానీ వైసీపీ నాయకులు కులాల మధ్య వివాదాన్ని సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుటుంబ సభ్యులపై సామాజిక మాధ్యమాల్లో అసభ్య పోస్టులతో విష ప్రచారం చేస్తున్నారు. గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లతో ఆ పార్టీ నేతలు రెచ్చిపోతున్నారు. హోం మంత్రి అనిత మేకప్‌పై ఆ పార్టీ నేతలు అసహ్యంగా, అవమానకరంగా మాట్లాడారు. మహిళా కమిషన్ ఈ అంశంపై గట్టిగా ప్రశ్నించినా ఆ పార్టీ నేతలు తమ వ్యాఖ్యల్ని సమర్థించుకుంటున్నారు. జగన్ సహకారం లేకపోతే ఆయన వెంట ఉన్న నేతలు విచ్చలవిడిగా మాట్లాడే పరిస్థితి ఉండదు. మా పార్టీలో ఈ తరహా మాట్లాడిన వారిని పార్టీ నుంచి బయటకు పంపించాం. మేం యజ్ఞంలా అభివృద్ధి చేస్తుంటే వైసీపీ నేతలు రాక్షసుల్లా దానికి ఆటంకం కలిగిస్తున్నారు అన్ని చంద్రబాబు అన్నారు.

**డ్వాక్రా మహిళలకు అభినందన**

అనంతరం ప్రజా వేదిక సమీపంలో వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను ముఖ్యమంత్రి సందర్శించారు. సెర్ప్ ఆధ్వర్యంలో స్వయం సహాయ సంఘాల మహిళలు ప్రదర్శించిన అధునాతన కుట్టు మిషన్లను సిఎం తిలకించారు. ఆధునిక కుట్టు మిషన్‌తో సీఎం చంద్రబాబు చిత్ర పటాన్ని అప్పటికప్పుడే తయారు చేసిన మహిళలు దానిని ముఖ్యమంత్రికి అందించారు. అరటి నారతో తయారు చేసిన వివిధ ఉత్పత్తులను చూసిన సిఎం డ్వాక్రా సంఘాల మహిళలను అభినందించారు. ప్రకృతి సేద్యం ద్వారా పండిస్తున్న ఉద్యాన పంటల ఉత్పత్తులు, మత్స్యకార బోట్లకు బిగించే ట్రాన్స్ పాండర్లను సిఎం పరిశీలించారు. అదే విధంగా పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా గతంలో అభివృద్ధి సంక్షేమ విషయంలో రెండవ స్థానంలో ఉండేదని ఇప్పుడు రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందని జిల్లా కలెక్టర్ హిమాన్ శుక్లాను అభినందించడం జరిగింది. గూడూరు నియోజకవర్గ అభివృద్ధి బాగుందని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్‌ని అభినందించారు జిల్లాలో పెన్షన్ పంపిణీ విషయంలో 91 శాతం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అనంతరం శాఖల వారీగా వారి వారి పనితీరును బట్టి ఎంతవరకు పని చేస్తున్నారో రికార్డు పూర్వకంగా తెలుపుతూ ఇంకా చురుగ్గా పనిచేయాలన్నారు.

**ఓడూరు గ్రామానికి వరాల జల్లు..**

గూడూరు గ్రామపంచాయతీలో సిసి రోడ్డు డ్రైనేజీ వాటర్ పైప్లైన్ పూర్తిస్థాయిలో గ్రామానికి కావాల్సిన అన్ని పనులు త్వరితిగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్‌కి ఎమ్మెల్యేకి ఆదేశాలు జారీ చేయడం జరిగింది జిల్లాలో అక్రమ గంజాయి డ్రగ్స్ పూర్తిస్థాయిలో అరికట్టినందుకు జిల్లాఎస్పీ అజిత వేజెండ్ల ఏఎస్పి సౌమ్య, డి.ఎస్.పి దీక్షిత్లను ప్రత్యేకంగా అభినందించారు. ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు రౌడీయిజాలో రాజీ పడకూడదని వారికి ఆదేశాలు ఇచ్చారు.



వెనెజులా భూకంప దుర్ఘటనలో భవన శిధిలాలవద్ద విచారకరంగా కూర్చున్న బాధితులు

# విజయ్ సర్కార్‌ను కూల్చే కుట్ర!

>> కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది.

**ఎమ్మెల్యేకు రూ.35 కోట్ల ఆఫర్!**

తంగరై టివికె ఎమ్మెల్యే ఎన్. ఎళయ్యరాజా చెన్నై పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో సంచలన ఆరోపణలు చేశారు. ఐపీడీఎస్ అనే కన్సల్టెన్సీ సంస్థకు చెందిన వ్యక్తి తనకు రూ.35 కోట్ల ప్రలోభం చూపించి, తమిళనాడు అసెంబ్లీ స్పీకర్ జెసిడి ప్రభాకర్‌పై అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఈ విషయాన్ని బయటకు చెబితే పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని బెదిరించినట్లు కూడా ఆయన ఆరోపించారు.అరెస్టయిన వారిలో ఒకరు డిఎంకె ఎమ్మెల్యే సెంథిల్ బాలాజీ, ఆయన సోదరుడు అశోక్‌కు అత్యంత సన్నిహితుడని సమాచారం. డిఎంకెపై టివికె మంత్రి తీవ్ర ఆరోపణలుఈ ఘటనపై తమిళనాడు మంత్రి సీటీ నిర్మల్ కుమార్ డిఎంకేపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.సెంథిల్ బాలాజీకి సన్నిహితులు, అలాగే కరూర్ గ్యాంగ్‌కు చెందిన వ్యక్తులు ఈ కుట్రలో నేరుగా పాల్గొన్నారని ఆరోపించారు. కుట్రలో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ పోలీసులు అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డీఎంకే ఏఐఏడీఎంకే నేత ఎడప్పాడి పళనిస్వామితో కుమ్మక్కై విజయ్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తమ పార్టీ ఎమ్మెల్యేలకు రూ.10 కోట్ల నుంచి రూ.50 కోట్ల వరకు ఆఫర్లు ఇస్తున్నారని మంత్రి పేర్కొన్నారు.డిఎంకే అగ్రనేతలు ఎంకే స్టాలిన్, ఉదయనిధి స్టాలిన్ ఆదేశాల మేరకు సెంథిల్ బాలాజీ పలువురు టివికే ఎమ్మెల్యేలను సంప్రదించారని కూడా మంత్రి ఆరోపించారు. డిఎంకే కౌంటర్ టివికె ఆరోపణలను డీఎంకే ఖండించింది. విచారణ పూర్తికాకముందే దర్యాప్తు వివరాలను లీక్ చేసి ప్రజల్లో తప్పుడు అభిప్రాయం కల్పించేందుకు టీవీకే ప్రయత్నిస్తోందని డీఎంకే అధికార ప్రతినిధి ఏ. శరవణన్ విమర్శించారు.సెంథిల్ బాలాజీపై స్పష్టమైన ఆధారాలు ఉంటే వెంటనే అరెస్టు చేయాలని టీవీకే ప్రభుత్వానికి ఆయన సవాల్ విసిరారు.

# భగ్గుమన్న రెండు లారీలు

>> క్లీనరు సజీవ దహనం జరిగిన సంఘటన బుధవారం తెల్లవారుజామున చోటు చేసు కుంది. సంఘటనకు సంబంధించి స్థానికుల సమాచారం మేర జాతీయ రహదారి ఫ్లైఓవర్‌పై ఒక లారీ డీజిల్ అయిపోయి బ్రేక్ డవున్ అవ్వటం లారీ ముందుకు కదలక సుమారు అర్ధ రాత్రి నుండి అక్కడే నిల్చిపోవటం జరిగింది. అయితే గ్రానైట్‌లోడు కలిగిన తాడిపత్రికి చెందిన ఎపి 02 టిఇ 2679 నంబరు లారీ చిలకలూరిపేట వైపు నుండి గుంటూరు వైపు వెళుతున్న క్రమంలో అగి ఉన్న లారీని గుర్తించలేకపోవటంతో లారీ సమీపంలోకి వచ్చేసరికి లారీని తప్పించే క్రమంలో కుడివైపు డివైడర్‌ను బలంగా ఢీకొనటంతో డివైడర్‌పై ఉన్న ఇనుప గడ్డర్‌లు ఎగిరి పడిపోవటం కారణంగా గుంటూరు వైపు నుండి చిలకలూరిపేట వైపు వెళుతున్న పేపర్ లోడు లారీ కర్ణాటక లోని కోలార్ జిల్లా శెట్టి లింగం పల్లి గ్రామంకు చెందిన ఎపి 39 వియఫ్ 1959 నంబరు లారీని బలంగా ఢీకొనటం ఢీకున్న సమయంలో గ్రానైట్ లారీ సుమారు మూడు నుండి నాలుగు మీటర్లు ఎత్తు ఎగిరి పడిపోవటం జరిగిందన్నారు. ఈ క్రమంలో లారీలోని గ్రానైట్ మరియు ఎదురు లారీలోని పేపర్ ఎగిరి రెండు లారీల క్యాబిన్‌లను కప్పి వేయటం జరిగింది. బలంగా ఢీకొనటంతో రెండు లారీల క్యాబిన్‌లు పూర్తిగా అతుక్కు పోయాయి. ఈ విషయం స్థానిక ప్రజలు గమనించి వెంటనే సంఘటన ప్రాంతానికి చేరుకొని లారీ క్యాబిన్‌లలో నుండి వస్తున్న డ్రైవర్ల అర్తనాధాల అధారంగా కప్పివేసిన రాళ్లను, పేపర్ కట్టలను తొలగించుకుంటూ ముందుకు పోయి వారిని కాపాడే ప్రయత్నం చేయటం ప్రారంభిస్తున్న తరుణంలో మంటలు ఒక్కసారిగా ఎగిసి పడేసరికి ఎక్కడి వారు అక్కడ నుండి పక్కకు రాక తప్పలేదు. విషయాన్ని వెంటనే అగ్నిమాపక, పోలీసులకు చేరవేయటం జరిగిందన్నారు. లారీల డ్రైవర్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నాపరాయి లారీ డ్రైవర్ మేకల రవికుమార్‌గా గుర్తింపు, నంద్యాల జిల్లా నేరేడుచర్ల గ్రామవాసి అయిన రవికుమార్‌కు భార్య అపర్ణ, ఇద్దరు పిల్లలు ఉన్నారని, అదేవిధంగా రెండో మృతుడు నాపరాయి లారీకి చెందిన క్లీనర్ రమేష్‌గా గుర్తించారు. రెండవ పేపర్ లారీ లోడు డ్రైవర్ ధర్మపతిగా పోలీసులు గుర్తించారు. సంఘటనా స్థలంకు అగ్నిమాపక సిబ్బంది రెండు వాహనాల ద్వారా మంటలను అదుపులోకి తీసుకు వచ్చినా అప్పటికే జరగవల్సి న నష్టం జరిగిపోయింది. సంఘటనా స్థలాన్ని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు అందజేసారు.

# రాష్ట్రంలో 18 నగర వనాలు

>> పచ్చదనాన్ని ఇవ్వడమే కాకుండా, ప్రజల శారీరక, మానసిక ఉల్లాసానికి కేంద్రాలుగా నిలవనున్నాయి. ఇందులో పక్షుల ఆవాసాలు, బోటింగ్, కయాకింగ్ (చిన్న పడవలు నడపడం), ట్రెకింగ్ పాయింట్లు, యోగా కేంద్రాలు, ఓపెన్ జిమ్‌లు వంటి ఎన్నో ప్రత్యేక ఆకర్షణలను అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు.

**పచ్చదనాన్ని కాపాడుకుందాం**

కాంక్రీట్ జంగిల్‌గా మారుతున్న ఆధునిక నగరాలలో, అలసిన మనుషులకు ఈ నగర వనాలు ప్రకృతిలోని ప్రశాంతతను పరిచయం చేస్తాయి. ఇవి కేవలం నేటి అవసరాల కోసమే కాదు, రాబోయే తరాల కోసం మనం అందిస్తున్న పచ్చని వారసత్వం. ప్రతి ఒక్కరూ వీటిని కాపాడుకుంటూ, మరింత పచ్చని, పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగస్వాములు కావాల్ఠి అని పిలుపు నిచ్చారు.

**స్వయంగా పరిశీలించాను... నిజంగా అద్భుతం**

ఈ సమావేశంలో తన కార్యాలయం నుంచి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఉన్న నగర వనాన్ని స్వయంగా వెళ్లి పరిశీలించాను. పచ్చదనం, ప్రశాంతతో పాటు ఏర్పాటు చేసిన అత్యాధునిక వసతులు కుటుంబంతో కలిసి సమయం గడపడానికి ఎంతో అద్భుతంగా ఉన్నాయి. నగర వనానికి సమీపంలోనే ఉన్న గుట్టను, దానిపై వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానాన్ని ఈ పార్కుతో అనుసంధానం చేస్తే బాగుంటుంది అన్నారు.పార్కును, గుట్టను కలిపి ట్రెకింగ్ పాయింట్‌గా అభివృద్ధి చేస్తే, అది నగరవాసులకు ఒక సరికొత్త ఆధ్యాత్మిక, సాహస పర్యాటక అనుభూతిని అందిస్తుంద"న్నారు.

# 3వేల డాక్టర్ పోస్టుల భర్తీ

>> ల్లోని వారందరూ ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని కోరుతున్నానని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో చోటు చేసుక్నుటుకున్న పలు సంఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. వైద్యులతో వాగ్వాదాలు , దూషణలు లకు దిగకుడా గౌరవాన్ని ప్రదర్శించాలని తెలిపారు. భగవంతుడు ప్రాణాలు ఇస్తుంటే.. వాటిని నిలుపుతున్న వైద్యులకు అభినందనలు తెలుపుతున్నానని చెప్పారు. వైద్యులు కూడా వృత్తిపట్ల నిబద్ధత పాటిస్తూ రోగులు, వారికుటుంబాల్లో ఉండే ఆందోళనను అర్ధంచేసుకుంటూ సేవా భావం, మానవతా వాదంతో వ్యవహరించాలని కోరారు. గడిచిన 2 సంవత్సరాల్లో కొత్తగా విధుల్లోనికి వచ్చిన 3000 మంది యువ వైద్యులు రోగులకు వైద్య సేవలు అందిస్తూనే పరిశోధనలపై దృష్టి పెట్టాలన్నారు.కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు బాలరాజు, కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, స్థానిక పట్టణ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, వరుణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం జరిగిన 'జాతీయ వైద్యుల దినోత్సవ' వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ గడిచిన రెండు సంవత్సరాల్లో కూటమిప్రభుత్వం ప్రభుత్వాసుపత్రుల బలోపేతానికి అవసర మైన అన్ని రకాల చర్యలు తీసుకున్నందువల్ల ఓపీలో 18!!, ఐపీలో 6.5!! చొప్పన వృద్ధి నమోదైందన్నారు. జీరో వెకెన్సీ విధానంలో ప్రభుత్వాసుపత్రుల్లో పారా మెడికల్ కేటగిరిలో అన్ని స్థాయుల్లో కలిపి 12వేల ఖాళీలను అత్యంత పారదర్శకంగా భర్తీ చేసామన్నారు.వైద్యుల ఖాళీల్లో 3వేల వరకు భర్తీచేసినట్లు తెలిపారు.

# హెడ్ కానిస్టేబుళ్లు అరెస్టు

>> దర్యాప్తులో తేలింది. కొన్ని కేసులు, నాన్‌బెయిలబుల్ వారెంట్లు ఉన్న సాయి కృష్ణను మార్కాపురంలో అదుపులోకి తీసుకుని, కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో అక్రమంగా నిర్బంధించినట్లు సిట్ పేర్కొంది.

ఈ కేసులో ప్రధాన నిందితుడైన ఇన్‌స్పెక్టర్ నాగరాజును సిట్ జూన్ 23న అరెస్ట్ చేయగా, కోర్టు అతనికి జులై 8 వరకు రిమాండ్ విధించింది. మరో ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు అశోక్, నాని ఇప్పటికే పోలీసులకు లొంగిపోగా, వారిని కూడా ప్రభుత్వం సస్పెండ్ చేసి జ్యుడీషియల్ కస్టడీకి పంపింది. ఐజీ ఎం. రవిప్రకాశ్ నేతృత్వంలోని సిట్ బృందం కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తోంది.

# ఇటు సంక్షేమం, అటు అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

● మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టీకరణ ● శ్రీకొలనులో రూ.1.31 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం



**అనుమసముద్రంపేట, (నెల్లూరు), జులై 1 ప్రభాతవార్త:** ఆనం రామనారాయణరెడ్డి ఏఎస్‌పేట మండలంలోని శ్రీకొలను గ్రామ పర్యటన సందర్భంగా గ్రామమంతా పండుగ వాతావరణాన్ని తలపించింది. గ్రామ ప్రజలు, మహిళలు, యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి మంత్రికి ఘనస్వాగతం పలికారు. జిల్లాపరిషత్ హైస్కూల్ ప్రాంగణానికి బాలికలు పూలబాటతో మంత్రిని ఆహ్వానించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. ఈసందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి శ్రీకొలను గ్రామంలో మొత్తం రూ.1.31 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించి, శంకుస్థాపనలు చేశారు. రూ.31.50 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ ఆరోగ్య కేంద్రం భవనాన్ని ప్రారంభించగా రూ.31 లక్షలతో నిర్మించిన 5సిసిరోడ్లను ప్రజలకు అంకితం చేశారు. రూ.28 లక్షలతో చేపట్టనున్న సాగునీటి చెరువు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. టిటిడి శ్రీవాణి ట్రస్ట్ నిధులతో రూ.40లక్షల వ్యయంతో నిర్మించనున్న శ్రీ గంగమ్మ అమ్మవారి ఆలయానికి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు కట్టుబడి ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, రాష్ట్ర పాఠశాలల, సంక్షేమ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్, టిడిపి మండల అధ్యక్షుడు అబ్బూరి రమేష్‌నాయుడు, రాజవోలు సొసైటీ చైర్మన్ కాటంరెడ్డి నర్సింహారెడ్డి, టిడిపి మండల ఉపాధ్యక్షుడు పులిమి సుధాకర్‌రెడ్డి, టిడిపి మండల మైనార్టీ సీనియర్ నాయకులు షేక్ జిలానీబాషా, జిల్లా తెలుగుయువత మాజీ అధ్యక్షుడు ఏలూరి మాల్యాద్రి నాయుడు, పేట మాజీ ఎంపిటిసి సభ్యులు షేక్ షబ్బీర్‌బాషా, జనసేన పార్టీ మండల మాజీ అధ్యక్షుడు సయ్యద్ అక్బర్‌బాషా, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్‌బాషా, షేక్ యస్దానిబాషా, ఇతర పార్టీ ముఖ్య నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత, విద్యార్థులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

**శ్రీకొలను గిరిజన కాలనీలో పెన్షన్లు పంపిణీ చేసిన మంత్రి 'ఆనం':** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్‌పథకం కింద లబ్ధిదారులకు మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి బుధవారం ఏఎస్‌పేట మండలంలోని శ్రీకొలను గ్రామ గిరిజన కాలనీలో స్వయంగా ఇంటింటికి వెళ్ళి పెన్షన్లు పంపిణీ చేశారు.

ఈసందర్భంగా మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి వృద్ధులు. వికలాంగులు, వితంతువులు, బ్రాహ్మణులతోపాటు ఇతర పెన్షన్ లబ్ధిదారులను ఆప్యాయంగా పలుకరించి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ అవసరమైన సూచనలు స్వీకరించారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేస్తున్న మూడు కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి రామనారాయణరెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# హీరో మోటోకార్ప్ గ్లోబల్ పార్ట్స్ సెంటర్-2.0కు సిఎం చంద్రబాబు శంకుస్థాపన

**రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి ప్రాజెక్టు దోహదమన్న ముఖ్యమంత్రి**

**సత్యవేడు, జులై 1 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బుధవారం తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం సత్యవేడు మండలం మదనపాళెం గ్రామంలోని హీరో మోటోకార్ప్ గ్లోబల్ పార్ట్స్ సెంటర్ 2.0 కేంద్రానికి శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ప్రపంచంలోనే అతి పెద్ద ద్విచక్రవాహన తయారీ సంస్థ హీరో మోటోకార్ప్ తన రెండో గ్లోబల్ పార్ట్స్ సెంటర్ నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవతో ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లా వరదయ్యపాళెం మండలంలో శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాళెం మండలం మదనపాళెంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకుని అక్కడి నుంచి శంకుస్థాపన ప్రాంగణానికి ముఖ్యమంత్రి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హీరో మోటోకార్ప్ సంస్థ చేపట్టనున్న గ్లోబల్‌పార్ట్స్ సెంటర్ 2.0 ఏర్పాటు ద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి, ఉపాధి అవకాశాల విస్తరణకు దోహదం అవుతుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. హీరో మోటోకార్ప్ గ్లోబల్ విడి భాగాల సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, దేశీయ, అంతర్జాతీయ మార్కెట్‌లకు వేగవంతమైన సేవలు అందించడం లక్ష్యంగా ఈ గ్లోబల్ పార్ట్స్ సెంటర్‌ని ఏర్పాటు చేస్తున్నట్లు హీరో సంస్థ తెలిపింది. అనంతరం





హీరో మోటోకార్ప్ సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డా. పవన్ ముంజాల్, అనీషా ముంజాల్, సీఈవో హర్షవర్ధన్ చిట్లే, సంస్థ ప్రతినిధులు, రాష్ట్ర మంత్రులు, అధికారులతో కలసి హీరో మోటోకార్ప్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్న ప్రదేశాన్ని ముఖ్యమంత్రి పరిశీలించారు. భవిష్యత్‌లో ప్లాంట్ ద్వారా చేయనున్న ఉత్పత్తి, నిల్వ పంపిణీ విధానాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రిని, జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను హీరో మోటోకార్ప్ సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ పవన్ ముంజాల్ ఘనంగా సన్మానించారు. హీరోమోటోకార్ప్ వ్యవస్థాపకుడు, మాజీ చైర్మన్ బ్రిజ్‌మోహన్ లాల్ ముంజాల్, 103వ జయంతిని పురస్కరించుకుని ఈ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు.

అనంతరం హీరోమోటో కార్ప్ సంస్థ సిఇఒ హర్షవర్ధన్ చిట్లే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధికి మరో మైలురాయిగా రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధికి మరింత ఊతమిస్తూ తిరుపతి జిల్లాలో హీరో మోటోకార్ప్ సంస్థ రెండవ గ్లోబల్ పార్ట్స్ సెంటర్‌కి శంకుస్థాపన నిర్వహించామన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి, సుపరిపాలన, సమ్మిళిత అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలకు అందిస్తున్న ప్రోత్సాహం, అనుకూల విధానాలు పెట్టుబడులను ఆకర్షించబడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు, జేసీ ఆర్.గోవిందరావు, ఎమ్మెల్యే ఆదిమూలం, సూళ్లూరుపేట ఆర్డీఒ దేవేందర్‌రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు కంభంపాటి రామ్మోహనరావు, ప్రజాప్రతినిధులు, హీరో మోటోకార్ప్ సంస్థ శ్రీసిటీ అధికారులు, సిబ్బంది, వివిధశాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లతో పెన్షనర్ల కళ్ళల్లో ఆనందం

● విజయనగరం జిల్లా పాచలవలసలో పెన్షన్లు పంపిణి చేసిన మంత్రి శ్రీనివాస్



**విజయనగరం, జులై 1 ప్రభాతవార్త:** ప్రభుత్వం నుంచి ఇస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో పెన్షనర్ల కళ్ళల్లో ఆనందం చూడగలుగుతున్నామని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం దత్తిరాజేరు మండలం పాచలవలస గ్రామంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రతి నెలా ఒకటినే పింఛన్ల పంపిణీ చేయటం జరుగుతుందనీ, పింఛన్ల పంపిణీ విధానంలో దేశానికే ఏపీ ఆదర్శం అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి పెన్షన్ల కోసం రూ.68,598.44 కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో సంక్షేమానికి పునాదిగా అన్న ఎన్టీఆర్ నిలిచారు. 1983లో ఎన్టీఆర్ పెన్షన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 2014-19లో పెన్షన్ రూ.2 వేలు చేసిన ఘనత సీఎం చంద్రబాబు గారిదేనని, నేడు రాష్ట్రంలో సామాజిక పెన్షన్ ద్వారా లబ్ధిదారులకు రూ.4 వేల పెన్షన్‌ను అందిస్తున్న ఘనత కూడా కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం రెండేళ్ల కాలంలో రూ.66 వేల కోట్లు పింఛన్ పంపిణీ కోసం ఖర్చు చేయటం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని పెన్షన్లు పంపిణీ చేసి పేదలు మరింత గౌరవంగా జీవించేలా చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఉద్ఘాటించారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవి, ఏఎంసీ చైర్మన్ పివివి గోపాల రాజు, దత్తిరాజేరు పార్టీ మండల అధ్యక్షులు చప్పా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# భావ ప్రకటన స్వేచ్ఛ పేరుతో హక్కులకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవు

● సద్విమర్శలను స్వాగతిస్తాం.. వ్యక్తిగత దూషణలు చేస్తే సహించం ● సోషల్ మీడియా ఫిర్యాదులపై ప్రత్యేక విభాగం అవసరమైతే కొత్త చట్టాలు తీసుకొస్తాం ● ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్




**విజయవాడ, జులై 1 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును మన స్ఫూర్తిగా స్వాగతిస్తామని, అయితే సరైన ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే మాత్రం ఎంత మాత్రం ఉపేక్షించబోమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు. వాక్ స్వాతంత్రం అనేది అపరిమితమైన హక్కు కాదని, దానికీ కొన్ని పరిమితులు ఉన్నాయన్నారు. ఇతరుల హక్కులను కాలరాసే హక్కు దానికి లేదన్నారు. సోషల్ మీడియాలో మత విశ్వాసాలను గాయపంచడం, వ్యక్తిగత దూషణలకు దిగడం, హత్యా బెదిరింపులకు పాల్పడడం, దేవుళ్ళు, దేవతలపై ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేయడం సమంజసం కాదని స్పష్టం చేశారు. ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇందుకోసం అవసరమైతే కొత్త చట్టాలు, ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తామని హెచ్చరించారు. వాక్ స్వాతంత్రం.. సోషల్ మీడియా దుర్వినియోగంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ బుధవారం సాయంత్రం సోషల్ మీడియాలో సందేశం ఇచ్చారు. 'సోషల్ మీడియా మన అభిప్రాయాలను చెప్పడానికి, ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి, ఒకరితో ఒకరు అనుసంధానమవ్వడానికి, ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి ఇది ఒక శక్తివంతమైన వేదిక. భావ ప్రకటన స్వేచ్ఛ అనేది మన రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు. ఆ హక్కును గౌరవిస్తాను.. ప్రభుత్వం గౌరవి స్తుంది. కానీ వాక్ స్వాతంత్రం ముసుగులో ఇతరుల హక్కులకు భంగం వాటిల్లితే చట్ట పరమైన పరిణామాలు తప్పవు' అని హెచ్చ రించారు. 'ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్ అంటే ఫ్రీడమ్ టూ అబ్యూజ్ కాదు. ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు మీకుంది. మమ్మల్ని ప్రశ్నించే హక్కు మీకుంది. మా నిర్ణయాలతో విభేదించే హక్కు మీకుంది. అదే ప్రజాస్వామ్యం... దాన్ని మేము స్వాగతిస్తాము' అని పేర్కొన్నారు.

**ఫేక్ అకౌంట్ల వెనుక దాక్కుని అరాచకాలా?:** 'గత కొన్ని ఏళ్లుగా సోషల్ మీడియాను కొందరు తప్పుడు పనులకు వాడుతుండడం ఆందోళన కలిగిస్తోంది. ఫేక్ అకౌంట్ల వెనుక దాక్కుని అసభ్యంగా మాట్లాడడం, వ్యక్తిగతంగా తిట్టడం, పరువు తీయడం, ఎలాంటి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం ఎక్కువైపోయింది. అబద్ధపు ప్రచారాలు చేయడం, ఫోటోలను అసభ్యంగా మార్ఫడం, భయపెట్టడం వంటి పనులకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా మహిళలను టార్గెట్ చేస్తూ చండాలమైన పోస్టులు పెడుతున్నారు. ఇలాంటి పనులను భావ ప్రకటన స్వేచ్ఛ అనరు. ఇది మంచి విమర్శ కాదు, ప్రజాస్వామ్యం అసలే కాదు. తప్పులను ఎత్తిచూపడం, సరదాగా సెటైర్లు వేయడం, సొంత అభిప్రాయాలను చెప్పే హక్కును మేము పూర్తిగా గౌరవిస్తాము. కానీ కావాలనే అబద్ధాలు ప్రచారం చేయడం, విద్వేషాలు రెచ్చగొట్టడం, ప్రాణాలతో చెలగాటం ఆడుతామని బెదిరించడం, ఆన్‌లైన్ వేధింపులకు పాల్పడడం, ఒకరి పరువు తీయాలని చూడడం... ఇవన్నీ భావ ప్రకటన స్వేచ్ఛ కిందకు రావు. వీటిని ఏమాత్రం సమర్థించలేము' అని డి.సిఎం పవన్ హెచ్చరించారు. 'నేరానికి కులం, మతం, లేదా రాజకీయ పార్టీ అనే తేడాలు ఉండవు. తప్పు చేసిన తర్వాత కులం వెనుకో, మతం వెనుకో, ప్రాంతం లేదా రాజకీయ పార్టీల వెనుకో దాక్కోవాలని ఎవరూ ప్రయత్నించవద్దు. చట్టం ముందు ప్రతి ఒక్కరూ సమానమే. తప్పు చేసిన వాడు ఎంతటి వాడైనా చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవు' అని డి.సిఎం పవన్ స్పష్టం చేశారు.

'సోషల్ మీడియాలో వేధింపులు, దూషణల వల్ల ఇబ్బందులుపడుతున్న బాధితులందరికీ నేను ఒకే మాట చెబుతున్నాను... మీరు అస్సలు ఒంటరివారు కాదు. ఈ ప్రభుత్వం మీకు పూర్తి అండగా ఉంటుంది. మీ సమస్యలపై ఫిర్యాదులు తీసుకోవడానికి ఉప ముఖ్యమంత్రి కార్యాలయంలో ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాము. వేధింపులకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌లు, లింక్‌లు, వీడియోలు వంటి డిజిటల్ ఆధారాలతో మీరు ఫిర్యాదు చేయవచ్చు. ప్రతి నిజమైన ఫిర్యాదును మేమే స్వయంగా పరిశీలించి, అధికారుల

# జగన్‌కు దమ్ముంటే పులివెందుల వదిలి ఎక్కడి నుంచైనా పోటీ చేయాలి

● రాజ్యసభ సభ్యుడు చింతకాయల విజయ్ ● నర్సీపట్నంలో ఎంపికి ఘన సన్మానం ● జనసంద్రంగా మారిన భారీ ర్యాలీ



**నర్సీపట్నం, జులై 1 ప్రభాతవార్త:** రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన చింతకాయల విజయ్ అభినందన సభ నర్సీపట్నంలో అత్యంత ఘనంగా జరిగింది. రాజ్యసభ ఎంపీగా ప్రమాణస్వీకారం చేసి తొలిసారిగా నర్సీపట్నం వచ్చిన సందర్భంగా ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఆయన నర్సీపట్నం దుర్గా మల్లేశ్వరి అమ్మ వారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేలాది మంది ప్రజలు, అభిమానులు, కార్యకర్తల నడుమ భారీ ర్యాలీగా సభా ప్రాంగణానికి చేరుకున్నారు. దారిపొడవునా ఇసుకవేస్తే రాలనంత జనసందోహంతో ఈ ర్యాలీ నర్సీపట్నంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎన్టీఆర్ మినీ స్టేడియంలో జరిగిన ఈ వేడుకలో పలువురు రాజకీయ ప్రముఖులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొని విజయ్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ప్రసంగించారు. భవిష్యత్తులో జిల్లాను విజయ్ ముందుకు నడిపించాలని గండి బాబ్జీ ఆకాంక్షించారు. సీనియర్ నాయకులు దాడి వీరభద్రరావు మాట్లాడుతూ వైసిపి హయాంలో అయ్యన్న కుటుంబాన్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని, చెరువులను ఆక్రమించింది వైసిపి నాయకులేనని విమర్శించారు. పెద్ద చెరువులో శివ పార్వతులు ఏర్పాటును అడ్డుకోవడం సిగ్గుచేటని, విజయ్ పడిన కష్టానికి దక్కిన ఫలితమే ఈ రాజ్యసభ పదవి అని కొనియాడారు. అనకాపల్లి ఎంపి సిఎం రమేష్ మాట్లాడుతూ.. రాజ్యసభలో పలువురు సభ్యులు తెలుగులో ప్రమాణస్వీకారం చేస్తే, విజయ్ హిందీలో అనర్గళంగా చేశారని, ఆయన సామాన్యమైన వ్యక్తి కాదని ప్రశంసించారు. దేశంలోనే అతి చిన్న వయసులో రాజ్యసభ సభ్యుడు కావడం చిన్న విషయం కాదని, అనకాపల్లి పార్లమెంటు అభివృద్ధికి తామిద్దరం కలిసి సమష్టిగా కృషి చేస్తామని స్పష్టం చేశారు. హోం మంత్రి అనిత ప్రసంగిస్తూ సైకోలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజకీయాలు చేయడం ఎంతో కష్టమని, అయినా వారి కుట్రలను, కేసులను ధైర్యంగా ఎదుర్కొని నిలబడ్డ వ్యక్తులు అయ్యన్న, విజయ్ లే అని ప్రశంసించారు. అయ్యన్న ఒకే పార్టీకి కట్టుబడి ఉన్న నాయకుడని, ఆయనపై కేసులు పెట్టిన రోజు కూడా ఏమాత్రం వెనుకడుగు వేయలేదని గుర్తుచేశారు.

మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కేంద్రం తీసుకునే నిర్ణయాల్లో విజయ్ భాగస్వామ్యం కావడం శుభపరిణామం అన్నారు. వైసిపి ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టడంలో విజయ్ కీలక పాత్ర పోషించారని, అప్పట్లో జగన్మోహన్ రెడ్డికి చెమటలు పట్టించింది అయ్యన్న, విజయ్ లేనని అన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ స్పీకర్ పదవి ఇచ్చి తన నోటికి తాళం వేశారని సరదాగా వ్యాఖ్యానించారు. ఇది సన్మాన సభ కాదని, ఆశీర్వాద సభ అని పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులతో చేపట్టే పనులను పార్టీ నాయకులు బాధ్యతగా పర్యవేక్షించాలని సూచించిన ఆయన, తప్పుడు పనులను తాను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించనని స్పష్టం చేశారు. సభలో చివరగా రాజ్యసభ సభ్యులు చింతకాయల విజయ్ మాట్లాడుతూ.. కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, నియోజకవర్గ ప్రజల సహకారంతోనే తాను ఈ స్థాయికి చేరుకున్నానని వినమ్రంగా తెలిపారు. ఏ కార్యకర్తకు అన్యాయం జరిగినా తాను ముందుండి పోరాడతానని భరోసా ఇచ్చారు. తాను ఎప్పటికీ పార్టీ జెండాకు కూలీగా పనిచేస్తానని చంద్రబాబుకు మాటిచ్చానని, దానికి తగ్గట్టుగానే గతంలో ఇచ్చిన మాటను తాను నిలబెట్టుకున్నానని చంద్రబాబు చెప్పారని గుర్తుచేసుకున్నారు. తనను సొంత కుటుంబ సభ్యుడిలా భావించిన నారా లోకేష్ ఈ అవకాశం కల్పించారని కృతజ్ఞతలు తెలిపారు. జగన్‌కు దమ్ముంటే పులివెందుల వదిలి బయటకు వచ్చి పోటీ చేయాలని సవాల్ విసిరారు.

# విషపురుగు కాటు

● 16మంది విద్యార్థులకు అస్వస్థత... ఆస్పత్రిలో చేరిక ● చిత్తూరు జిల్లా డిఎంపురం ఉన్నతపాఠశాలలో ఘటన

**చిత్తూరు(కార్వేటినగరం), జులై 1 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా జిడినెల్లూరు నియోజకవర్గం కార్వేటినగరం మండలంలోని డియం పురం ఉన్నతపాఠశాల విద్యార్థులకు విషపురుగుకాటు వేయడంతో శరీరమంతా దద్దుర్లు, దురదలతో విలవిల్లాడారు. ఈ ఉదంతం మంగళవారం జరిగింది. ఉన్నతపాఠశాలలో 8, 9, 10 తరగతులు చదువుతున్న వారిలో దాదాపు 19మంది వరకు విద్యార్థినీవిద్యార్థులు వింత పురుగు పాకడంతో ఏం జరిగిందో తెలియక భయంతో వణికిపోయారు. కార్వేటినగరం మండలంలోని డి.యం. పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విషపురుగుల దాడి కలకలం రేపింది. తరగతి గదుల్లో ఉన్న విద్యార్థుల శరీరంపై ఒక్కసారిగా దురదలు రావడంతో అవస్థలు పడ్డారు. ఇలా సుమారు 16 మంది విద్యార్థుల శరీరంపై దద్దుర్లు ఏర్పడడంతో అసలు ఏం జరిగిందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. అస్వస్థతకు గురైన విద్యార్థుల విషయం తెలుసుకున్న పాఠశాల హెచ్ఎం తో పాటు ఉపాధ్యాయులకు ఏదో విష పురుగు కాటుకు గురైనట్లు గుర్తించారు. అప్రమత్తమైన ఉపాధ్యాయులు వెంటనే పుత్తూరు ఆసుపత్రికి తరలించారు. విద్యార్థుల పరిస్థితిని గమనించిన ఉపాధ్యాయులు వెంటనే అసలు కారణాన్ని వెతికే ప్రయత్నం చేశారు. పాఠశాల పరిసరాల్లో తిరుగుతున్న ఒక రకమైన విషపురుగు కాటు వల్లే పిల్లలకు ఈ పరిస్థితి వచ్చిందని వారు గుర్తించారు. ఆలస్యం చేయకుండా, దురదలతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులందరినీ వెంటనే పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాదముని రెడ్డి ఈ విషయాన్ని వెంటనే కార్వేటినగరం ఎంఇఒ విజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఉన్నతాధికారులకు సమాచారమిచ్చారు. పుత్తూరు ఆసుపత్రి వైద్యులు విద్యార్థులకు తక్షణమే అత్యవసర చికిత్స, యాంటీ అలర్జీ మందులను అందించారు. ఈ విషపురుగుల కాటు వల్ల ప్రాణాపాయం ఏమీ లేదని, పిల్లలందరూ క్షేమంగానే ఉన్నారని వైద్యులు స్పష్టం చేయడంతో అటు తల్లిదండ్రులు, ఇటు విద్యాశాఖ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## రేపటిలోగా గురుకుల పాఠశాలల్లో చేరాలి

**విజయవాడ, జులై 1 ప్రభాతవార్త:** ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థినీ విద్యార్థులు ఈనెల 3వ తేదీలోపు తమకు కేటాయించిన పాఠశాలల్లో చేరాలని కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల సమన్వయ అధికారి ఏ.మురళీ తెలిపారు. రేపు సాయంత్రంలోగా పాఠశాలల్లో చేరని విద్యార్థుల సీట్లు రద్దుచేసి వారి స్థానంలో తదుపరి మెరిట్ జాబితాలో ఉన్న అర్హులైన విద్యార్థులకు సీట్లు కేటాయిస్తామన్నారు. ఎంపికయిన విద్యార్థులు ఆలస్యం చేయ కుండా తక్షణమే తమకు కేటా యించిన పాఠశాలలకు వెళ్ళి ప్రవేశ ప్రక్రియను పూర్తిచేయాలని, గడువు దాటిన వారిసీట్లు రద్దు చేస్తామని హెచ్చరించారు.



# ప్రాజెక్టులు గడువు లోగా పూర్తి చేయాలి: మంత్రి గొట్టిపాటి

**విజయవాడ, జులై 1 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో విద్యుత్ అంతరాయాలు, లో ఓల్టేజ్ సమస్యల నివారణ దిశగా అధికారులు పని చేయాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు. ట్రాన్స్‌కో పరిధిలో చేపడుతున్న ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

బుధవారం రాష్ట్ర సచివాలయంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో విద్యుత్ సరఫరా, ప్రాజెక్టుల పురోగతి, థర్మల్ విద్యుత్ ఉత్పత్తి, బీఈఎస్ఎస్ ప్రాజెక్టులు, భవిష్యత్తు విద్యుత్ అవసరాలపై సమీక్షించారు. ట్రాన్స్‌కో పరిధిలో జరుగుతున్న ప్రాజెక్టు పనుల్లో జాప్యానికి తావులేకుండా కాంట్రాక్టర్లతో సమావేశాలు నిర్వహించి, గడువు లోపు ప్రాజెక్టులను పూర్తి చేయించే బాధ్యత అధికారులు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

# అమరావతి అజరామరం.. దాన్ని ఏ శక్తీ అడ్డుకోలేదు

**- బిజెపి ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాశ్**

విజయవాడ, జులై 1 ప్రభాతవార్త ప్రతినిధి: అమరావతి అజరామరమని, దాన్ని ఏ శక్తీ అడ్డుకోలేదని బిజెపి ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాశ్ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ జగన్ వ్యాఖ్యలు రాష్ట్రాభివృద్ధిని అడ్డుకునే రాజకీయ యత్నమని, అమరావతిపై అన్ని రాజ్యాంగ, చట్టబద్ధ ప్రక్రియలు పూర్తయ్యాయని అన్నారు. అమరావతికి కేంద్రం సంపూర్ణ మద్దతు ప్రకటించిందని, పెట్టుబడిదారుల్లో భయాందోళనలు సృష్టించే రాజకీయాలు రాష్ట్రానికి హానికరమని అన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలోని కేంద్రం అమరావతికి అండగా నిలుస్తోందని అన్నారు.

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
హోమ్‌లోన్ సెంటర్ (RACPC), డోర్ నెం.26-1-52, కన్నవారితోట, గుంటూరు-522004, ఫోన్: 0863-2337730

**డిమాండ్ నోటీసు**
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద జారీ చేయబడిన నోటీసు

(I) ఋణగ్రహీతల పేరు మరియు చిరునామా: 1. శ్రీ మేకా శ్రీనివాసరావు, తండ్రి: కుటుంబ రావు, డోర్ నెం. 5-75-23, 3వ లైన్, పండరీపురం, బ్రాడీపేట, సాయిబాబా గుడి దగ్గర, గుంటూరు-522002. 2. శ్రీమతి అనగాని శాంత లక్ష్మి, భర్త: మేకా శ్రీనివాసరావు, డోర్ నెం. 5-75-23, 3వ లైన్, పండరీపురం, సాయిబాబా గుడి దగ్గర, బ్రాడీపేట, గుంటూరు-522002.
NPA అకౌంట్‌నెంలు: 1) హోమ్ లోన్: 30281676267, 2) హోమ్ లోన్: 33835712573, 3) హోమ్ టాప్-అప్ లోన్: 37043307905, 4) హోమ్ టాప్-అప్ లోన్: 41629606503.
(II) బకాయి మొత్తం: తేది 11.06.2026 నాటికి రూ. 1,27,72,397/- (అక్షరాల ఒక కోటి ఇరవై ఏడు లక్షల డెబ్బై రెండు వేల మూడు వందల తొంభై ఏడు రూపాయలు మాత్రమే)+ పైన పేర్కొన్న మొత్తానికి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీతో కలిపి ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు, మొ॥వితో కలిపి చెల్లించవలెను.
(III) డిమాండ్ నోటీసు: తేది: 11.06.2026 NPA: తేది: 08.06.2026

షెడ్యూలు ఆస్తి వివరములు
శ్రీమతి అనగాని శాంత లక్ష్మి, భర్త: మేకా శ్రీనివాసరావు & శ్రీ మేకా శ్రీనివాసరావు, తండ్రి: కుటుంబ రావు గార్లకు చెందిన ఆస్తి: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, బ్రాడీపేట (3వ లైన్, పండరీపురం), పాత వార్డు నెం.2, కొత్త వార్డు నెం.2, బ్లాక్ నెం.12, డి.నెం.21,22/5, విస్తీర్ణం 109 ½ చ॥గ॥ల స్థలంలో ఆర్‌సిసి బిల్డింగ్ పాత డోర్ నెం.5-75-22, కొత్త డోర్ నెం.5-75-23 తో కలదు. హద్దులు: తూర్పు: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు - 13'4". దక్షిణం: ఆలపాటి ఆంజనేయులు గారికి చెందిన హద్దు గోడ - 74'0". పడమర: ఆలపాటి జాలయ్య గారి భార్య ఆలపాటి వెంకట సుబ్బమ్మ గారికి చెందిన హద్దు గోడ - 13'4". ఉత్తరం: ములుకూరి శ్రీమన్నారాయణమూర్తి గారికి చెందిన ఆస్తి - 73'10".
ఈ హద్దుల యందు విస్తీర్ణం 109 ½ చ॥గ॥లు లేదా 94.55 చ॥మీ॥లు స్థలం మరియు RCC భవనం. (రిజిష్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1832/2005, తేది: 10.02.2005 ప్రకారం).

పైన చెప్పబడిన ఋణగ్రహీతలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ట్రెజరీ బ్రాంచ్ (06307), వారి నుండి ఋణము పొందియున్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమ నిబంధనలననుసరించి సకాలంలో చెల్లించకపోవటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమ నిబంధనల ప్రకారం నిరర్థక ఖాతాగా పరిగణించబడినది. బ్యాంకువారు రిజిష్టర్ పోస్టు ద్వారా పంపించిన డిమాండ్ నోటీసులు తిరిగి వచ్చినందున ఋణగ్రహీత సంతకములు సరిగా లేనందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీచేయడమగుచున్నది. కావున మీరు పైన పేర్కొన్న మొత్తములను ఈ పత్రికా ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా వడ్డీ & ఇతర ఖర్చులతో కలిపి మొత్తమును చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది: 11.06.2026, ప్రదేశం: గుంటూరు సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

వార్త


మనం ఎంత నిజాయితీ పరులం అయి ఉంటే, ప్రభుత్వం పరిపాలన అంత చక్కగా సాగుతుంది.

న- జఫర్సన్

# 'పెళ్లి' పుస్తకానికి చెదలు!

భారతీయ వైవాహిక వ్యవస్థ కట్టుబాట్లకు ప్రపంచ వ్యాప్తంగా జనం నీరాజనాలర్పిస్తున్నారు. మన సంస్కృతీ సంప్రదాయాలంటే పాశ్చాత్య దేశాలూ మెచ్చుకోలుగా ప్రస్తావిస్తాయి. ఇదే తరుణంలో వైవాహిక భాగస్వాముల మధ్య వికారాలు కూడా నవ్వులపాలవుతున్నాయి. ఎన్నో వేల సంవత్సరాలుగా ఈ కట్టుబాట్లకు అగ్రస్థానమిస్తున్నాం. రెండు వేర్వేరు కుటుంబాల నుంచి వచ్చిన ఒక ఆడ మగా పాణిగ్రహణం పూర్తయ్యాక ఒకరినొకరు అర్థం చేసుకుని తరించడమే అందులోని అంతరార్థం. పవిత్ర ధర్మంలా ఆచరించి నూరేళ్లు పండించుకోవడమే కీలకం. వరకట్నాలు, కన్యాశుల్కాల వంటి ఆచారాలకు కాలదోషం పట్టి ఇప్పుడు భార్యాభర్తల అనురాగ మైత్రి మాత్రమే జీవితానుబంధంగా పెనవేసుకుపోతుందని చాటి చెప్పగల రోజుల్లో జీవిస్తున్నాము. ప్రాశ్చాత్య దేశాలలో కలిసికట్టుగా ఉండలేని కాంట్రాక్టు ఉన్నా లేకున్నావద్దనుకుంటే తప్పుకాదు. వారి మధ్య ఏవిధమైన ఆత్మీయ బంధాలు ఉండవు. అక్కడేమీ ఎలాంటి అభ్యంతరాలుండవు. అనుమానాలుండవు. విపరీత వికృత వికారాలు తక్కువే. అలా సాగిపోయే వ్యవస్థనూ తప్పుపట్టలేం. కానీ భారతీయ సంస్కృతికి పట్టుకొమ్మగా ఎంతో బలిష్టమైన నియమ నిబంధనలు ఉన్నాయంటూ ఎన్నో వందల ఏళ్లుగా చెప్పుకునే వైవాహిక వ్యవస్థ కొన్ని వెర్రితలలు వేస్తోంది. సాఫ్ట్‌వేర్ చదువులొచ్చాక యువతలో కొన్ని నిర్దిష్టమైన అభిప్రాయాలు ఏర్పడడం కొందరు వివాహం ఆలస్యం చేసుకోవడం, కొందరు వయసు మళ్లుతున్నా వివాహం వైపు దృష్టి మరల్చుకోకపోవడం వంటి ఆలోచనల్లో పడ్డారు. ఇదే సమయంలో ప్రపంచం యావత్తూ ఇదేదో కొత్తగా ఉందనుకుంటున్న డేటింగ్ సంస్కృతి, సహజీవనం వంటి కొత్త పోకడలతో పోటీపడుతున్న పరిస్థితినీ గమనిస్తున్నాము. వివాహం, ప్రేమ, అప్యాయతలు, అనురాగాలకు, అనుబంధాలకు ఆటపట్టుగా ఉంటుంది. ఇప్పుడు జరుగుతున్న కొన్ని ఘటనలు చూస్తే కట్టుబాట్లకు విలువల్లేకుండా మారిపోయాయి. యువత ప్రవర్తనలో వికృత ప్రవర్తన బయటపడుతుంది. సమాజం చెడిపోయిందనేంత పెద్ద మాట వాడనక్కర్లేదు కానీ అదే దిశగా పయనిస్తుందేమోనన్న భయం వేయకమానదు. ఏది ఏమైనా వ్యవస్థ కుళ్లిపోవడం మొదలౌతోందని అనుకున్నప్పుడే మందు ఎలావేయాలో ఆలోచించాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. యువత వికృత చేష్టలకు పాత తరాల వారయితే కంగారు పడుతున్నారు. వివాహ వ్యవస్థలో భాగస్వాములకు ఒకరి మీద ఒకరికి నమ్మకం ముఖ్యం. అదే సన్నగిల్లి ఒకరి చావును మరొకరు కళ్లారా చూడాలనుకున్న కొన్ని ఉదంతాలను గూర్చి చర్చించుకోవాలి. ఉత్తరాఖండ్‌లోని ముస్సోరిలో జరిగిన విశాఖ పట్నంకు చెందిన రాధా గాయత్రి హత్యకేసు, పూణెలో కేతన్ అగర్వాల్ హత్య కేసులను విశ్లేషించుకుంటే అన వసర కారణాలు, అనుమానాలతో తనను నమ్మి వచ్చిన భాగస్వాములను పరలోకానికి పంపి తమ జీవితాలను ఎలా జైళ్లపాలు చేసుకున్నారో అర్థమవుతుంది. ఇవే ఇప్పు డు వివాహ వ్యవస్థను కుదిపేసాయి. వ్యవస్థకు చెదలు పడుతున్నట్లు చెప్పుకోవచ్చు. పెళ్లంటే ఇష్టం లేకపోతే తల్లి దండ్రులకు, చెబితే వాళ్లే సాహసించరు కానీ వాళ్లకు చెప్పి ఒప్పించడం కన్నా కాబోయే వరుడిని చంపడమే తేలికగా భావించి కటకటాలపాలైన పూణె యువతి సియాగోయెల్ వ్యవహారం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. పూణెలోని లోహగఢ్ కోటలో ఔత్సాహక పారిశ్రామికవేత్త కేతన్ అగర్వాల్‌తో సియో వివాహం కుదుర్చుకుంది. తనకు అంత క్రితమే పరిచయమున్న ప్రియుడు చేతన్ చౌదరి సాయంతో నమ్మించి లోయలోకి తోసేసింది. కేతన్‌తో పెళ్లి వద్దనుకున్నప్పుడు అప్పటికే కోటి రూపాయలు ఎందుకు తీసుకున్నట్లు? డబ్బు ఇవ్వక్కర్లేకుండా ప్రియుడితో కాలక్షేపం చేసేందుకు ఈ దురాగతానికి పాల్పడి ఉండొచ్చునన్న అనుమానం రాకపోదు. పెళ్లి వద్దని చెప్పేస్తే కేతన్ మరో మంచి సంబంధం చేసుకుంటాడుగా. ఆమె ఆలోచన దుష్కృత్యం వైపు ఎందుకు మళ్లింది. వివాహ బంధాన్ని తేలిక తీసుకున్నట్లు అనుకోవాలి. అంటే తాంబూలాలు మార్చుకుని కూడా తప్పుడు త్రోవతొక్కింది. అతని ప్రాణాల్ని తీసే హక్కు ఆమెకెవరు ఇచ్చారు? ఆ మధ్య మేఘాలయాలో హనీమూన్ హత్యకేసు ఇదే స్థాయి లో సంచలనం సృష్టించింది. మధ్యప్రదేశ్‌కు చెందిన ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారి రాజా రఘువంశీని సాక్షాత్తు అతని భార్య సోనమ్ తన ప్రియుడి రాజ్‌కుశ్వాహతో కలిసి అత్యంత కిరాతకంగా హత్యచేసింది. మే 23న హనీమూన్ ట్రిప్' ఫొటోషూట్' కని తీసుకెళ్లి అక్కడ హత్యకు ప్లాన్ చేసింది. ఇక్కడ కిరాయి హంతకులకు రూ.20 లక్షల సుపారీ ఖర్చు. భర్తతో సంసారం చేయలేనని నిర్ణయించు కున్నప్పుడు హుందాగా చెప్పి విడాకులు తీసుకోవచ్చు. ఈకాలంలో అదేదీ తప్పేకాదు. మరి ఇప్పుడే మయ్యింది. ఒకళ్ల ప్రాణం తీయడం అంత సులువా, తీరా జైలు గతిని తప్పించుకోవడం సాధ్యమేనా? ఎందుకు ఆలో చించరు? ముస్సోరిలో విశాఖపట్నంకు చెందిన రాధా గాయత్రి దుర్మరణం మరీ ఘోరం. అనుమానపు భర్తతో హనీమూన్ కెళ్లడమే ఆమె చేసిన తప్పు. అంతిమ నిర్ణయం తీసుకునే లోపు ఓ శాడిస్టు భర్త చేతన్‌కుమార్ మారతాడని చివరి అవకాశం ఇవ్వడమే ఆమె అపరాధమని ఇప్పుడు అందరూ అనుకుంటున్న మాట. పైగా తప్పుకోడానికి ఎన్నో డ్రామాలు ఆడుతున్నాడు. చదువు నేర్పిన సంస్కారమిదా? అందరూ ముక్కున వేలేసుకుంటున్నారు. ఇవన్నీ వివాహ బంధాన్ని వికృత క్రీడగా భావించి దురాగతానికి అంకురార్పణ చేసిన వారు శిక్షార్హులు. దేశ కాలమాన పరిస్థితులు యువతలో వైపరీత్య ఆలోచనలు పెచ్చు పెరుగుతున్నాయని ముందే గ్రహించి సంబంధాల కూర్పులో

ఎంత గొప్ప చదువు అయినా,
ప్రావీణ్యత అలవాటు అవ్వాలంటే
అది చెప్పే వారిపై ఆధారపడి
ఉంటుంది.



మహాత్మా గాంధీ

చదరంగంలో మాదిరిగానే
జీవితంలో కూడా
ముందుచూపు ఎంతో
అవసరం.



వి.జాన్సన్

## ప్రజావాక్కు



### అగ్నిప్రమాదాల నుంచి గుణపాఠం నేర్చుకోవాలి

లక్నోలో వాణిజ్యభవనంలో నిర్వహిస్తున్నకోచింగ్ సెంటర్‌లో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదం దేశాన్ని తీవ్ర విషాదంలో ముంచెత్తింది. విద్యార్థుల ప్రాణాలను బలిగొన్న ఈ ఘటన భవన భద్రత, అగ్నిమాపక ఏర్పాట్లు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే సామర్థ్యంలో ఉన్న లోపాలను బహిర్గతం చేసింది. గతఏడాదిలో ఢిల్లీలోని మాలవీయనగర్ అతిథి గృహం, తుగ్లకాబాద్ నివాస భవనం, బెంగళూరులోని కుంబారపేట గిడ్డంగి వంటి చోట్ల జరిగిన అగ్నిప్రమాదాలు కూడా భద్రతా నిబంధనల నిర్లక్ష్యానికి ఉదాహరణలుగా నిలిచాయి. అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేయడం మాత్రమే సరిపోదు. వాటిని ఎలా ఉపయోగించాలి? అత్యవసర పరిస్థితుల్లో భవనం నుంచి ఎలాబయటపడాలి?అనే విషయాలపైవిద్యార్థులు, ఉద్యోగులు, సిబ్బందికి అవగాహన ఉండాలి. ప్రతి కోచింగ్ సెంటర్, పాఠశాల,కళాశాల,వాణిజ్య భవనంలో నిరంతరం ఫైర్ డ్రిల్స్, ఎవాక్యుయేషన్ శిక్షణ, భద్రతా సూచనలను తప్పనిసరి చేయాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### మద్యం దుకాణాలను ఎత్తివేయాలి

తమిళనాడుప్రభుత్వం ప్రార్థనాలయాలు, విద్యాసంస్థలు, బస్టాండ్ల సమీపంలో ఉన్న మద్యం దుకాణాలను తొలగించేందుకు తీసుకున్న నిర్ణయం ప్రశంసనీయమైనది. ఇటువంటి చర్యలు విద్యార్థులకు, ప్రజలకు ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించడంలో దోహదపడతాయి. ఆధ్యాత్మిక కేంద్రాల పవిత్రతను, విద్యాలయాల గౌరవాన్ని కాపాడే ఈ విధానాన్ని ఇతర రాష్ట్రాలు కూడా పరిశీలించి అమలు చేస్తే సమాజ శ్రేయస్సుకు మరింత తోడ్పాటు అందుతుంది. సమాజంలో సానుకూల ఆలోచనలు, మంచి విలువలు,ఆరోగ్యకరమైన జీవనవిధానాన్ని ప్రోత్సహించేందుకు కూడా ఇది దోహదపడుతుంది.

- ఎన్. కృష్ణ, హైదరాబాద్

### పాఠశాలలో తనిఖీలు చేపట్టాలి

ప్రభుత్వ పాఠశాలలో బడి పిల్లలకు నాణ్యమైన విద్య, మౌలిక వసతులు, సరైన పౌష్టికాహారం అందినప్పుడే వారు నిరంతరం అభివృద్ధి చెందగలరు. కావున అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రత్యేక తనిఖీలు చేపట్టి పిల్లలకు సరైన నాణ్యమైన విద్య, అందేలా చర్యలు తీసుకోవాలి. దీనిపై అధికారులు దృష్టి పెట్టాలి.

-మోతె శివకుమార్, నల్గొండ జిల్లా

### భక్తుల మనోభావాలతో చెలగాటం!

అయోధ్య రామమందిరంలో భక్తులు సమర్పించిన కోట్లాది రూపాయల విలువైన కానుకలు మాయమైన వార్తలు ఆందోళనకరంగా ఉన్నాయి. ఈ మందిరంలో ఉండాల్సిన అయిదు నుంచి ఏడున్నర కోట్ల మేర భక్తులు సమర్పించిన డబ్బు మాయమైనట్లు వివిధ పత్రికల్లో కథనాలు వస్తున్నాయి. భారీ దోపిడీకారణంగా పూజ్యమైన 'అయోధ్య' ఇప్పుడు 'అయోజ్ఞల' నగరంగా మారింది. ఉత్తరప్రదేశ్‌లో మత అల్లర్లు, ప్రభుత్వ ఆస్తుల విధ్వంసం వంటి ఘటనల్లో నిందితుల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చివేస్తున్నారు. చాలా మంది దీనిని 'త్వరిత న్యాయం' అని ప్రశంసించినారు. ఇదే న్యాయం రామమందిర విరాళాల కానుకలు మాయమైన కేసులో నిందితులకు వర్తించదా?. కోట్లాదిమంది భక్తుల మత విశ్వాసాలను దెబ్బ తీసిన ఈ కేసును దేశద్రోహ నేరంగా పరిగణించి, 'త్వరిత న్యాయం' అందించాలి. అలాచేయకపోతే, స్వయంగా శ్రీరాముడినే న్యాయ నిర్ణేతగా ఉండనివ్వండి.

- దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### డబుల్ బెడ్‌రూమ్స్ ఇవ్వాలి

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా డబుల్ బెడ్ రూమ్లను వెంటనే ఇవ్వవలెను. గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్‌లు ఇప్పుడు ఉన్న ప్రభుత్వం లబ్ధిదారులకు కేటాయించాల్సినవి కేటాయిస్తే తమకేమీ నష్టంవాటిల్లుతుందో అర్థం కావటం లేదు. ప్రజలను ఒక రకమైన ఆందోళనకు గురి చేస్తున్నారు. గత ప్రభుత్వంలో డబుల్ బెడ్రూంలో నిర్మించి ఇంత వరకు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారు. గ్యారెంటీ వారంటీ అనుకుంటూ ఓట్లు దండుకోవటం తప్ప ప్రజలకు మేలు చేకూర్చే,బాగోగులు చూసే పథకాలను ప్రణాళిక తీసువచ్చి ప్రజలకు లబ్ధిదారులకు న్యాయం చేయాలి.

- ఎస్. లక్ష్మీనారాయణ, కరీంనగర్

### గ్రామాలలో జంతుబలిని నిషేధించాలి

గ్రామాలలో ఇండ్ల వీధులలో జంతు బలిని నిషేధించాలి. వర్షాకాలంలో జంతువులను వధించడం వలన జంతువు కళేబరాలు,వ్యర్థపదార్థాలను,రక్తం, మాంసం,ఎముకలు, కసరు, వంటి పదార్థాలు మురుగు వాసనతో అంటూ రోగాలు వస్తున్నాయి. జంతువులు బలిచేసే వారు ఆర్థికంగా లాభం పడుతున్నారు. కానీ చుట్టూ ప్రక్కల ప్రజలు అనారోగ్యం పాలు అవుతున్నారు. కనుక తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య, హెల్త్ డిపార్ట్మెంట్, స్థానిక గ్రామ పంచాయతీ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో జంతు బలిని నిషేధం చేయాలి.

- కదురు శ్రీనివాస్, వరంగల్

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన వి ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు
మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

# 'నాణ్యమైన విద్య' అందరికీ అందాలి

**ప్రభుత్వ పాఠశాలలను కేవలం పేదల పాఠశాల లుగా కాకుండా ప్రతి వర్గం పిల్లలు చదవాలనుకునే స్థాయికి తీసుకురావాలి. ఆధునికభవనాలు, స్మార్ట్ క్లాస్‌రూమ్స్, నాణ్యమైన ఉపాధ్యాయులు, ఇంగ్లీష్‌తో పాటుమాతృభాషలో బోధన, క్రీడలు, కళలు, సాంకేతిక విద్య అన్నీ అందుబాటులో ఉండాలి. కామన్ స్కూలింగ్ విధానం, సమాన విద్యా అవ కాశాలు, పారదర్శక పెట్టుబడులు, ప్రభుత్వ బాధ్యతాయుత మైన అమలు ద్వారా మాత్రమే ఈ అసమానతలను తగ్గిం చగలం. విద్య అనేది ధనికులకు మాత్రమే లభించే ప్రత్యేక హక్కు కాదు. ప్రతి చిన్నారి హక్కు. పుట్టుక కాదు, ప్రతిభ భవిష్యత్తును నిర్ణయించే దేశాన్ని నిర్మించాలంటే విద్యలో సమానత్వం అత్యవసరం. నాణ్యమైన విద్య కొందరికే కాదు, అందరికీ అందాలి. 'క్వాలిటీ ఎడ్యుకేషన్ ఫర్ ఆల్ - నాట్ ఫర్ ది ప్రివిలేజ్డ్' అనే సూత్రం నినాదంగా కాకుండా ప్రభుత్వ విధానంగా మారిన రోజే భారతదేశం నిజమైన అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది.**

వనకల్ల వీరప్ప

ఒకే వయసు, ఒకే తెలివితేటలు, ఒకే తరహా కలలు, అయినా ఇద్దరు పిల్లల జీవితాలు పూర్తిగా భిన్నంగా మారుతున్నాయి. కారణం వారి ప్రతిభ కాదు, వారు చదివే పాఠశాల. నేటి భారతదేశంలో పిల్లల భవిష్యత్తును వారి కృషి కంటే ముందే వారి కుటుంబ ఆర్థిక స్థితి, వారు చేరే స్కూల్ నిర్ణయిస్తున్న పరిస్థితి ఏర్పడింది. ఇది కేవలం విద్యా రంగంలోని సమస్య మాత్రమే కాదు, సమాజంలో కొత్త తరహా అసమానతలకు బలమైన పునాది. ఒకప్పుడు పదో తరగతి లేదా ఇంటర్ తర్వాత పోటీ మొదలయ్యేది. ఇప్పుడు ఎల్‌కేజీ అడ్మిషన్‌తోనే పోటీ ప్రారంభమవుతోంది. ఇంటర్నేషనల్ స్కూల్స్, ఐబీ, కేంబ్రిడ్జ్, డిజిటల్ క్లాస్ రూమ్స్, రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, విదేశీ భాషలు వంటి అవకాశాలు సంపన్న కుటుంబాల పిల్లలకు అందుబాటులో ఉంటున్నాయి. మరోవైపు ప్రభుత్వ పాంశాలల్లో చదివే పిల్లలు ఇప్పటికీ ప్రాథమిక మౌలిక వసతుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉంది. అత్యంత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే మధ్యతరగతి కుటుంబాలు కూడా ఈ పోటీలో వెనుకబడకూడదనే ఆందోళనతో భారీ ఫీజులు చెల్లిస్తూ అప్పుల ఊబిలో చిక్కుకుంటున్నాయి. విద్య అనేది ఒకప్పుడు కుటుంబ భవిష్యత్తుపై పెట్టుబడిగా భావించేవారు. ఇప్పుడు అది రుణాల భారంగా మారుతోంది. చిన్నారి అడ్మిషన్ నుంచి ఇంటర్మీడియట్ వరకు లక్షల రూపాయల ఖర్చు సాధారణమైపోయింది. విద్య కోసం బ్యాంకు రుణాలు, వ్యక్తిగత అప్పులు తీసుకోవడం అనేక కుటుంబాలకు తప్పనిసరి అవుతోంది. ఈ పరిస్థితి ఒక్క రోజులో ఏర్పడలేదు. 1990ల తర్వాత జనాభా పెరిగింది. విద్యపై ప్రజల్లో అవగాహన పెరిగింది. అయితే ప్రభుత్వ పాఠశాలలు అదే స్థాయిలో అభివృద్ధి చెందలేదు. అవసరమైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన బోధన, ఇంగ్లీష్ మీడియం, ఆధునిక సాంకేతికత వంటి అంశాల్లో ఆలస్యం జరిగింది. ఈ ఖాళీని ప్రైవేటు విద్యా సంస్థలు భర్తీచేశాయి. కానీ విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చడంతో అసమానతలు మరింత పెరిగాయి. ఈ మార్పుకు సంబంధించిన గణాంకాలు కూడా ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతోంది. ముఖ్యంగా ప్రాథమిక తరగతుల్లో ఈ తగ్గుదల మరింత స్పష్టంగా కనిపిస్తోంది. విద్యావంతులైన తల్లిదండ్రులు, మంచి ఆర్థికస్థితి కలిగిన కుటుంబాలు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానంగా పేద కుటుంబాలు, తొలితరం విద్యార్థులు, సామాజికంగా వెనుకబడిన వర్గాల పిల్లలే చేరుతున్నారు. ఇక్కడే అసలు అసమానత మొదలవుతుంది. ప్రైవేటు పాఠశాలల్లో చదివే పిల్లలకు ఇంట్లో చదువు చెప్పే తల్లిదండ్రులు, ట్యూషన్లు, డిజిటల్ వనరులు, ప్రశాంత వాతావరణం లభిస్తాయి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లల్లో చాలా మంది పేదరికం, పోషకాహార లోపం, కుటుంబ సమస్య



లు, మొదటి తరం విద్యార్థులుగా ఉండటం వంటి అనేక సవాళ్లను ఎదుర్కొంటారు. ఈ రెండు వర్గాల ఫలితాలను ఒకే కొలమానంతో పోల్చడం అన్యాయం. 'నీళ్లు ఉన్న చోట ఎవరైనా పంట పండించగలరు. ఎడారిలో పంట పండించడం నిజమైన సవాలు' అనే సామెత ఇక్కడ పూర్తిగా వర్తిస్తుంది. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులను మాత్రమే విమర్శించడం సరైన పరిష్కారం కాదు. వ్యవస్థ మొత్తం ఎదుర్కొంటున్న నిర్మాణాత్మక సమస్యలను గుర్తించాలి. మౌలిక వసతులు, తగిన ఉపాధ్యాయ నియామకాలు, నిరంతర శిక్షణ, డిజిటల్ సదుపాయాలు, బాధ్యతాయుతమైన పరిపాలన వంటి అంశాల్లో పెట్టుబడులు పెరగాల్సిన అవసరం ఉంది. ఇది కేవలం విద్యా సమస్య మాత్రమే కాదు, సామాజిక న్యాయం, ఆర్థిక అభివృద్ధికి సంబంధించిన అంశం కూడా. ఒకప్పుడు రైతు కొడుకు డాక్టర్ అయ్యేవాడు. కూలీ బిడ్డ ఐఏఎస్ అధికారి అయ్యేవాడు. పేద కుటుంబానికి చెందిన విద్యార్థి ప్రతిభతో జీవితాన్ని మార్చుకునే అవకాశం ఉండేది. ఇప్పుడు పుట్టిన కుటుంబం, చదివే స్కూల్, తల్లిదండ్రుల ఆర్థిక స్థితి భవిష్యత్తును ముందుగానే నిర్ణయిస్తున్నాయి. ప్రతిభ కంటే అవకాశాలు ఎక్కువ ప్రాధాన్యం పొందుతున్నాయి. ఈ ధోరణి కొనసాగితే సామాజికచలనం తగ్గిపోతుంది. పేద కుటుంబానికి చెందిన పిల్లలు అదే వర్గంలో ఉండిపోతారు. ధనిక కుటుంబాల పిల్లలు మరింత ముందుకు వెళ్తారు. ఇలా సమాజం రెండు వర్గాలుగా విడిపోయే ప్రమాదం ఉంది. ఇది ప్రజాస్వామ్యానికికూడా మంచిది కాదు. సమాన అవకాశాలు లేని సమాజంలో అసంతృప్తి పెరుగుతుంది. సామాజిక ఐక్యత బలహీనపడుతుంది. అంతర్జాతీయంగా చూస్తే విద్యలో సమాన అవకాశాలకు ప్రాధాన్యం ఇచ్చినదేశాలు వేగంగా అభివృద్ధిచెందాయి. ముఖ్యంగా చైనా విద్యారంగంలో భారీప్రభుత్వ పెట్టుబడులు పెట్టి గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య ఉన్న అంతరాలను గణనీయంగా తగ్గించింది. నాణ్యమైన ప్రభుత్వ విద్య ద్వారా అన్ని వర్గాల విద్యార్థులను ఆర్థికవ్యవస్థలో భాగస్వాములను చేసింది. ఫలితంగా మానవ వనరులు పెరిగాయి. ఉత్పాదకత పెరిగింది. ఆర్థిక వృద్ధికి బలమైనపునాది ఏర్పడింది. భారతదేశం కూడా ప్రపంచంలో అతిపెద్ద యువ జనాభా కలిగిన దేశం. కానీ ఈ యువశక్తిని నాణ్యమైన విద్యతో తీర్చిదిద్దలేకపోతే అది డెమోగ్రాఫిక్ డివిడెండ్ గా కాకుండా డెమోగ్రాఫిక్ భారంగా మారే ప్రమాదం ఉంది. ప్రతిభ ఉన్న లక్షలాది మంది విద్యార్థులు అవకాశాల కొరత వల్ల వెనుకబడితే దేశ ఆర్థికాభివృద్ధి కూడా మందగిస్తుంది. అందుకే ఇప్పుడు అవసరమైనది తాత్కాలిక సంస్కరణలు కాదు. నిర్మాణాత్మక మార్పులు. ప్రభుత్వ పాఠశాలలను కేవలం పేదల పాఠశాలలుగా కాకుండా ప్రతి వర్గం పిల్లలు చదవాలనుకునే స్థాయికి తీసుకురావాలి. ఆధునికభవనాలు, స్మార్ట్ క్లాస్‌రూమ్స్, నాణ్యమైన ఉపాధ్యాయులు, ఇంగ్లీష్‌తో పాటుమాతృభాషలో బోధన, క్రీడలు, కళలు, సాంకేతిక విద్య అన్నీ అందుబాటులో ఉండాలి. కామన్ స్కూలింగ్ విధానం, సమాన విద్యా అవకాశాలు, పారదర్శక పెట్టుబడులు, ప్రభుత్వ బాధ్యతాయుతమైన అమలు ద్వారా మాత్రమే ఈ అసమానతలను తగ్గించగలం. విద్య అనేది ధనికులకు మాత్రమే లభించే ప్రత్యేక హక్కు కాదు. ప్రతి చిన్నారి హక్కు. పుట్టుక కాదు, ప్రతిభ భవిష్యత్తును నిర్ణయించే దేశాన్ని నిర్మించాలంటే విద్యలో సమానత్వం అత్యవసరం. నాణ్యమైన విద్య కొందరికే కాదు, అందరికీ అందాలి. 'క్వాలిటీ ఎడ్యుకేషన్ ఫర్ ఆల్ - నాట్ ఫర్ ది ప్రివిలేజ్డ్' అనే సూత్రం నినాదంగా కాకుండా ప్రభుత్వ విధానంగా మారిన రోజే భారతదేశం నిజమైన అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది. ●

# నకిలీ నోట్లకు పూర్తిస్థాయిలో కళ్లెం వేసేదెప్పుడు!

బుగ్గన మధుసూదనరెడ్డి

కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా వుంది కేంద్ర ప్రభుత్వ వ్యవహారం! కేంద్ర ప్రభుత్వం పెద్ద నోట్లను రద్దు చేసి దాదాపు ఆరేళ్ల అవుతున్నా ఇంకను నకిలీ నోట్లకు పూర్తి స్థాయిలో కళ్లెం వేయాలనుకున్న వారిలక్ష్యం నెరవేరిన దాఖలాల్లేవు అని నిస్సందేహంగా చెప్పవచ్చు. ముఖ్యంగా సమాంతర ఆర్థిక వ్యవస్థను అరికట్టి, నగదు రహిత లావాదేవీలను పెంచడానికి దేశంలో నకిలీ నోట్లను కనిపించకుండా చేయడానికి నోట్ల రద్దు నిర్ణయం తీసుకు న్నామని అప్పట్లో గొప్పగా, అట్టహాసంగా కేంద్రప్రభుత్వం ప్రకటించినప్పటికి ఎందుకనో ఆచరణలో వారు తీసుకున్న నిర్ణయాలు సమర్థవంతంగా అమలు చేయలేకపోయారు అనే చేదువాస్తవం మన కళ్ళముందు కనపడుతూనేవుంది. ఒక వైపు సాక్షాత్తు రిజర్వుబ్యాంకు వారే గత ఏడాది 102 శాతం మేర నకిలీ నోట్లు పెరిగాయి అని ప్రకటించడంతో నకిలీ నోట్లను అరికట్టడంలో కేంద్రం అనుసరించినఎత్తుగడ అంతగా సఫలీకృతం కాలేదు అనే పచ్చి నిజం మనందరికీ బోధపడుతూనే వుంది. దీన్ని బట్టి చూస్తే ఎన్ని చట్టాలు తెచ్చిన కట్టలు కట్టలుగా, గుట్టలు,గుట్టలుగా నకిలీ నోట్లు పుట్టుకొస్తూ మన ఆర్థిక వ్యవస్థకు సవాలు విసురుతుండటం ఎంతైనా ఆందోళనకరమైన విషయం. పైగా మన మంతా ఏమాత్రం జీర్ణించుకోలేని అంశం కూడా. ఇకపోతే పాత వెయ్యి, ఐదువందల నోట్లను రద్దు చేసి వాటికి బదులుగా కొత్త రెండువేలు,ఐదు వందల రూపాయల నోట్లను ప్రవేశపెట్టి ఇక ఈనోట్లకు నకిలీలు సృష్టించడం దాదాపు అసాధ్యం అని ప్రకటించిన కేంద్రప్రభుత్వానికి ఇప్పుడు దేశవ్యాప్తంగా విచ్చలవిడిగా చలామణి అవుతున్న నకిలీ నోట్ల బెడదను అరికట్టడం ఒక శక్తికి మించినపనిగా, తల బొప్పి కడుతున్న వైనంగా పరిణమించడం ఎంతైనా ఆలోచించాల్సిన పరిణామం. దీన్నిబట్టి చూస్తే కేంద్రప్రభుత్వం నకిలీ నోట్లకు చెక్ పెట్టడానికి అనుసరించిన వ్యూహాలు, ప్రతి వ్యూహాలు బెడిసికొట్టి కొండను తవ్వి ఎలుకను పట్టిన చందగా అవతరించడం కేంద్రప్రభుత్వం పరిపాలన లోపాలను ఎత్తి చూపుతున్నది. ఒక విధంగా చెప్పాలంటే ఈ నకిలీ నోట్ల కరెన్సీ సమస్య అంతా తేలికగా వదిలించుకునే వ్యవహారం కాదు అని మనకు ఇదివరకే తెలిసిన సత్యం. ఎందుకంటే నకిలీ కరెన్సీ తయారీలో కొద్దిమంది స్థానికుల పాత్ర ఉండటంతో పాటు చాలా వరకు విదేశీ గూఢచార సంస్థలు, మాఫియా ముఠాలు, ఉగ్రవాద మూకల పాత్ర సైతం ఇందులో ఉండటంతో పాటు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను శాసిస్తున్న అగ్రరాజ్యాలకు సైతం ఈనకిలీ కరెన్సీ బెడద తప్పడం లేదు. అంటే నకిలీ కరెన్సీ వ్యవహారం ప్రపంచ దేశాలను ఎంతగా బేంబేలు ఎత్తిస్తుందో మనమంతా ఇట్టే ఊహించవచ్చు. ఏది ఏమైనా నకిలీ కరెన్సీ ప్రపంచవ్యాప్త సమస్యగా పరిణమించిన నేపథ్యంలో నకిలీ కరెన్సీ బెడదను అరికట్టడానికి, దాని పీడ విరగడ అవ్వడానికి ప్రతి దేశం తమ వంతు ప్రయత్నంగా తాము అధికారికంగా ముద్రించే కరెన్సీలో ఎప్పటికప్పుడు సెక్యూరిటీ ఫీచర్స్ ఏర్పాటు చేసుకుంటున్నప్పటికీ నకిలీ నిపుణులు వాటికి దీటుగా నకిలీకరెన్సీని చాప కింద నీరులా విస్తరింపచేస్తుండటం, చలామణిలోకి తెస్తూనే ఉండటం అత్యంత బాధాకరమైన, శోచనీయమైన విషయం. ఏమైనా ప్రపంచ వ్యాప్తంగా కరెన్సీ బెడద ఎక్కువగా వున్న అన్ని దేశాలు ముకుమ్మడిగా తమ ఆలోచనలకు, వివేకానికి పదునుపెట్టి ఈ నకిలీ కరెన్సీ ఆటకట్టించడానికి యుద్ధ ప్రాతిపదికన ఒక మాస్టర్ ప్లాన్‌ను అనుసరించి ఈనకిలీ కరెన్సీని చలామణిలోకి తెస్తున్న అక్రమార్కుల ఆగడాలకు చరమగీతం పాడాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుంది. ఈ సందర్భంగా 'చట్టాలు అంటే వారి చుట్టం కాదు, వారి పాలిట యమపాశం అని చట్టాలతో ఆటలాడుకోవాలని చూస్తే వారు ఏదో ఒక రోజు చట్టం చేతికి చిక్కి జైలు ఊచలు లెక్కబెట్టాల్సిందే, యావజీవ కారాగారశిక్ష అనుభవించాల్సిందే' అనే నగ్న సత్యాన్ని, ఎవరు కాదనలేని వాస్తవాన్ని నకిలీ కరెన్సీ చలామణిదారులు వీలయినంత త్వరగా ఆకలింపు చేసుకొని, గుర్తుపెట్టుకొని, ఒళ్లు దగ్గర పెట్టుకొని ఇలాంటి దుస్సాహసాలకు పునుకోకుండా ఉండటం వారి ఇంటికి, వంటికి మంచిది. లేకపోతే చట్టం చేతిలో వారు ఏదో ఒక చెడ్డరోజు అత్యంత చావు దెబ్బ తినడం తథ్యం! ఒక విధంగా 'దొరికితే దొంగ, దొరక్కపోతే దొర' అనే సామెత ఈ నకిలీ కరెన్సీ

# దేశభక్తితో జాతీయవాదాన్ని పోల్చడమా?

డా. ఎ. భాగ్యరాజ్

దేశాన్ని ప్రేమించడం అనే భావన ప్రతి పౌరుడిలో ఉండాల్సిన గొప్ప విలువ, అయితే దేశభక్తి (పేట్రియాటిజం) జాతీయవాదం (నేషనలిజం) ఒకటే కావు. ఈ రెండింటిని ఉద్దేశపూర్వకంగా కలిపివేయడం వల్ల ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు ప్రజాస్వామ్య సంక్షోభాలను ఎదుర్కొన్నాయి. ముఖ్యంగా భారతదేశంలో కూడా గత కొన్నేళ్లుగా 'ప్రభుత్వాన్ని విమర్శిస్తే దేశద్రోహి', ప్రశ్నిస్తే 'దేశ వ్యతిరేకి' అనే రాజకీయ సంస్కృతి పెరిగిందనే విమర్శలు పెరిగాయి. ఇక్కడ దేశభక్తి ఎక్కడ ప్రారంభమౌతుంది, ఎక్కడ ముగుస్తుంది? జాతీయవాదం ఎక్కడ ప్రారంభమవుతుంది, ఎక్కడ ముగుస్తుంది? అనే ప్రశ్నలు చాలా ముఖ్యమైనవి. దేశభక్తి అంటే దేశాన్ని ప్రేమించడం, ప్రజల సంక్షేమాన్ని కోరుకోవడం, రాజ్యాంగ విలువలను గౌరవించడం. దేశభక్తి కలిగిన వ్యక్తి ఎల్లప్పుడూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాడు, తప్పులను విమర్శిస్తాడు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతాడు, సక్రమంగా పన్నులు చెల్లిస్తాడు, పర్యావరణాన్ని పరిరక్షిస్తాడు, పౌర హక్కులను గౌరవిస్తాడు. మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, జవహర్లాల్ నెహ్రూ వంటివారు దేశాన్ని ప్రేమించారు. కానీ ప్రభుత్వాలను, విధానాలను ప్రశ్నించారు, విమర్శలను స్వీక రించారు. జాతీయవాదం అనేది దేశం లేదా జాతి అత్యున్న తమని భావించేది రాజకీయ సిద్ధాంతం. ప్రభుత్వమే దేశ మని, పార్టీనే దేశమని, నాయకుడే దేశమని చెప్పి విమర్శ ను దేశద్రోహంగా చిత్రీకరిస్తారు. జార్జ్ ఆర్వెల్ మాటల్లో దేశభక్తి ప్రేమ ఆధారంగా ఉంటుంది, జాతీయవాదం అధి కారం ఆధారంగా ఉంటుంది. పాశ్చాత్య దేశాల అనుభవాలు మనకు సుపరిచితమే. ఉదాహరణకు హిట్లర్ జర్మనీని ప్రపంచంలో అత్యున్నత జాతిగా ప్రకటించాడు. ఫలితంగా ప్రజాస్వామ్యం పతనం, మీడియా నియంత్రణకు లోనైంది. మైనారిటీలపై దాడులు పెరిగాయి, రెండవ ప్రపంచ యుద్ధంలో లక్షలాది ప్రాణనష్టమును మిగిల్చింది. అత్యుత్సాహ జాతీయవాదం ఎంత ప్రమాదకరమో తెలియజేసింది. అలాగే ఇటలీలో ముస్సోలిని దేశభక్తిని జాతీయవాదంగా మార్చి ఫాసిస్టు పాలన నిర్మించాడు. ప్రజాస్వామ్యం బలహీనపడింది. ఇక ప్రస్తుతం అమెరికాలో ట్రంప్ 'అమెరికా ఫస్ట్' నినాదం కొంతమందికి దేశభక్తిగా కనిపించినా, విమర్శకుల దృష్టిలో అది అధిక జాతీయవాద రాజకీయాలకు దారి తీసింది. ఇక మన దేశంలో స్వాతంత్ర్య పోరాటంలో జాతీయవాదం బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా ఒక విముక్తి ఉద్యమం జరిగింది. కానీ నేడు జాతీయవాదం రూపం మారింది. ఇక్కడ ప్రస్తుతం నిరుద్యోగంపై ప్రశ్నిస్తే దేశద్రోహులౌతాము, పేపర్లు లీకయితే, పర్యావరణ నాశనంపై మాట్లాడితే దేశ వ్యతిరేకులౌతాము, ఎన్నికల వ్యవస్థపై సందేహాలు వ్యక్తం చేస్తే దేశానికి శత్రువులమవుతాము. ప్రజాస్వామ్యంలో ఇవన్నీ సహజమైన ప్రశ్నలు. ప్రస్తుత జాతీయవాద రాజకీయాలు విమర్శకుల అభిప్రాయం ప్రకారం రాజకీయాల్లో జాతీయవాదం ప్రధాన ఎన్నికల వ్యూహంగా మారింది. ఉదాహరణకు సైన్య విజయాల రాజకీయాకరణ ఆరో



పణలు, మతపరమైన గుర్తింపుతో దేశభక్తిని అనుసంధానం చేయడం, విభేదించే స్వరాలను 'అర్బన్ నక్సల్', 'దేశద్రోహి'గా ముద్రించడం అనే విమర్శలు పెరిగాయి. మీడియాద్వారా భావోద్వేగ జాతీయవాద ప్రచారాన్ని ఉధృతం చేయడం పెరిగింది. అందువల్ల ఈ అంశాన్ని వివిధ కోణాల నుండి పరిశీలించడం అవసరం. డాక్టర్ అంబేద్కర్ అభిప్రాయం ప్రకారం దేశానికంటే రాజ్యాంగ విలువలు (సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, న్యాయం) ముఖ్యమైనవని, దేశాన్ని ప్రేమించడం అంటే ఈవిలువలను కాపాడటమని, జెండాకు సెల్యూట్ చేయడం మాత్రమే దేశభక్తి కాదని, ఆకలితో ఉన్న పౌరుడికి ఆహారం అందించడం, విద్యను అందించడం, అడవులను రక్షించడం, అవినీతిని ప్రశ్నించడం కూడా దేశ భక్తే అవుతుందని చెప్పారు. దేశభక్తి అంటే జరిగే అన్యాయాలను, తప్పులను చూసిగుండెల్లో మంటలు రేగాలి, ప్రశ్నించాలి, పోరాడాలి. కానీ దేశం నిజంగా ఎంత అభివృద్ధి చెందిందో, ప్రజలు ఎంత సంతోషంగా ఉన్నారో, ఎంత స్వేచ్ఛగా జీవిస్తున్నారో కొలవడానికి ప్రపంచవ్యాప్తంగా అనేక సూచీలు ఉన్నాయి. ఉదాహరణకువివిధ రకాల సూచీలను చుస్తే ఆకలి సూచీలో (గ్లోబల్ హంగర్ ఇండెక్స్) నివేదికలో 123 దేశాలకుగాను భారత్ 102వ స్థానంలో (పిల్లల పోష కాహార లోపం, రక్తహీనత, శిశుమరణాలు వంటి సమస్యలు కొనసాగుతున్నాయి). 'రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్' విడుదల చేసిన 2026 సంవత్సరానికిగాను ప్రపంచ పత్రికా స్వేచ్ఛా సూచికలో 180 దేశాలలో భారత్ 157వ స్థానంలోను, 2026గాను ప్రపంచ సంతోష సూచికలో 147దేశాలలో భారత్ 116వ స్థానంలోను, అవినీతి అవగాహన సూచికలో 182 దేశాలలో భారత్ 91వ స్థానంలోను, వాతావరణ మార్పుల పనితీరు సూచిక 2026లో పరిశీలించిన 67 దేశాలలో భారత్ మొత్తంమీద 23వ స్థానంలోనునిలిచింది, ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం వారి మానవ అభివృద్ధి సూచికలో 193దేశాలలో భారత్ 130వస్థానంలోను, తాజాగా'మహిళలు, శాంతి, భద్రత సూచిక'లో ప్రపంచవ్యాప్తంగా 181 దేశాలలో భారత్ 131వ స్థానంలో, రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వశాఖ ఇటీవలి గణాంకాల ప్రకారం గత మూడేళ్ల కాలంలో జాతీయ రహదారులపై మొత్తం 21వంతెనలు (15 పూర్త యినవి 6 నిర్మాణంలో ఉన్నవి) కూలిపోయాయి. విస్తృత కోణంలో చూస్తే గత ఐదేళ్లలో దేశవ్యాప్తంగా వందలాది వంతెనలు రహదారి మౌలిక సదుపాయాలు కూలిపోయి నట్లు సోషల్ మీడియా విశ్లేషణలు, నిర్మాణ సంబంధిత సమాచారం అంచనా వేస్తున్నాయి. వీడెమ్ ఇన్స్టిట్యూట్ లిబరల్ డెమోక్రసీ ఇండెక్స్ ప్రకారం సూచీ ప్రకారం భారతదేశం 'ఎలక్టోరల్ ఆటోక్రసీ' (ఎన్నికల నిరం కుశత్వం) దేశంగా వర్గీకరించబడింది. ఎకనామిస్ట్ ఇంటెలి జెన్స్ యూనిట్ (ఈ.ఐ.యూ) డెమోక్రసీ ఇండెక్స్ప్రకారం భారతదేశాన్ని 'పాక్షిక లోపాలు గల ప్రజా స్వామ్య' దేశంగా వర్గీకరించారు. నిజమైన దేశభక్తి ఈ సూచీలను చూసి దేశాన్ని మెరుగుపరచుకోవాలని కోరుతుంది. అతి జాతీయవాదం మాత్రం ఈసూచీలను పట్టించుకో కుండా 'విశ్వగురువు' అనే ప్రచారానికే పరిమితం అయ్యే ప్రమాదం ఉంది. డోనాల్డ్ ట్రంప్ మన దేశ ప్రతిష్టను, అంతర్గత వ్యవహారాలను, ఎగుమతులపై పన్ను పెంపు, పెట్రోల్ రష్యాదగ్గర కొనగూడదు అని ఇలా చాలారకాలుగా వ్యవహరించినా మనవిశ్వగురువు ఏమి జరగనట్టు వ్యవహరిస్తున్నారు. దేశభక్తి ప్రజాస్వామ్యాన్ని బలపరుస్తుంది, అతి జాతీయవాదం ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచే ప్రమాదం కలిగి ఉంటుంది. ప్రభుత్వాన్ని ప్రేమించడం దేశభక్తి కాదు, దేశాన్ని ప్రేమించడం దేశభక్తి. నాయకుడిని ప్రశ్నించడం దేశద్రోహంకాదు, ప్రజాస్వామ్య బాధ్యత. దేశభక్తి 'నా దేశం

# గుంటూరు వార్త

## విద్యుత్ ప్రాజెక్టులు గడువు లోగా పూర్తి చేయాలి: మంత్రి గొట్టిపాటి

అమరావతి,జూలై 1, ప్రభాతవార్త: రాష్ట్రంలో విద్యుత్ అంతరాయాలు, లో ఓల్టేజ్ సమస్యల నివారణ దిశగా అధికారులు పని చేయాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు. ట్రాన్స్‌కో పరిధిలో చేపడుతున్న ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బుధవారం నాడు రాష్ట్ర సచివాలయంలో విద్యుత్ శాఖ



ఉన్నతాధికారులతో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో విద్యుత్ సరఫరా, ప్రాజెక్టుల పురోగతి, థర్మల్ విద్యుత్ ఉత్పత్తి, బీఈఎస్ఎస్ ప్రాజెక్టులు, భవిష్యత్తు విద్యుత్ అవసరాలపై సమీక్షించారు. ట్రాన్స్ కో పరిధిలో జరుగుతున్న ప్రాజెక్టు పనుల్లో జాప్యానికి తావులేకుండా కాంట్రాక్టర్లతో సమావేశాలు నిర్వహించి, గడువు లోపు ప్రాజెక్టులను పూర్తి చేయించే బాధ్యత అధికారులు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. థర్మల్ విద్యుత్ కేంద్రాల పనితీరు



గణనీయంగా మెరుగుపడిందని అధికారులు సమావేశంలో మంత్రి గొట్టిపాటికి వివరించారు. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ వరకు ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పీఎల్ఎఫ్) 80 శాతానికి పైగా నమోదైందని తెలిపారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఇది 45 నుంచి 50 శాతం మధ్యే ఉండేదని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి గుర్తుచేశారు. థర్మల్ కేంద్రాల్లో కనీసం 15 రోజుల విద్యుత్ ఉత్పత్తికి సరిపడా నాణ్యమైన బొగ్గు నిల్వలు ఎల్లప్పుడూ ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు ఏపీ జెన్‌కోను మరింత బలోపేతం చేసి, రాష్ట్ర అవసరాలకు స్వీయ విద్యుత్ ఉత్పత్తిని పెంచడం ద్వారా విద్యుత్ కొనుగోళ్లను తగ్గించే దిశగా కృషి చేయాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ (బీఈఎస్ఎస్) నిర్వహణకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. విద్యుత్ రంగ సేవలపై ప్రజల్లో మరింత సంతృప్తి పెరిగేలా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. ఈ సమీక్షకు సమీక్షకు జెన్కో, ట్రాన్స్ కో జేఎండీలు పుల్లారెడ్డి, ప్రవీణ్ చంద్, డైరెక్టర్లు హాజరయ్యారు.

## కాలపురుషిని సంతకం.. పుస్తకం విడుదల చేసిన రాజ్యసభ ఎంపీ భాష్యం రామకృష్ణ

గుంటూరు కార్పొరేషన్, జులై 1 ( ప్రభాత వార్త ) : ప్రముఖ వాస్తు నిపుణులు నర్రా రామకృష్ణ రచించిన ఖికాలపురుషుని సంతకం ఖి పుస్తకాన్ని రాజ్యసభ ఎంపీ భాష్యం రామకృష్ణ స్థానిక నవభారత్ నగర్ లోని బుధవారం తన కార్యాలయంలో మార్కెట్లోకి విడుదలచేశారు. వాస్తు నిపుణులు నర్రా రామకృష్ణ రచించిన ఈ ఖికాలపురుషుని సంతకం ఖి అనే పుస్తకం ఈ మధ్య ఒక



సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి అంకితం చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఈ సందర్భం గా భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ ఒక అభిమానిగా ఈ పుస్తకాన్ని మార్కెట్లోకి విడుదల చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. సిఎం చంద్రబాబు తీసుకొనే నిర్ణయాలు, క్యాపిటల్ నిర్మాణం కావచ్చు వ్యవసాయం, రైతులపై తీసుకునే శ్రద్ధ వంటి అనేక అంశాలు నన్ను తనకు అభిమానిని చేశాయని ఆయనకు అంకితం చేసిన కాలపురుషిని సంతకం విడుదల చెయ్యడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రచయిత నర్రా రామకృష్ణ మాట్లాడుతూ చంద్రబాబుకు ఉన్న అసాధారణమైన ఆలోచనా విధానం పబ్లిక్ ఇమేజ్ , బ్రాండింగ్, నిర్ణయాల అమల్లో ప్రత్యేక శైలి, విపత్తుల ఎదుర్కొనే విధి, కార్య నిర్వహణలో చూపే కార్యసిద్ధి , టెక్నాలజీ పట్ల,అభివృద్ధి పట్ల ఉన్న విజన్ ఈ పుస్తకం రాయడానికి నన్ను ప్రేరేపించాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్రా రామకృష్ణ మిత్రులు గోనుగుంట్ల వెంకట్, ఎన్నారై విద్యాసంస్థల డైరెక్టర్ పిడికిటి తిలక్ బాబు, నూతలపాటి గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో 21 వేల మందికి రూ.9 కోట్లకు పైగా పెన్షన్లు - ఎమ్మెల్యే

గుంటూరు, జులై 1,ప్రభాతవార్త :గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 45వ డివిజన్ గౌతమీ నగర్‌లో బుధవారం నిర్వహించిన"పేదల సేవలో" కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి, రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణలు ఎన్టీఆర్ సామాజిక భద్రతా పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై స్పందనలు సేకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ప్రతి నెలా ఒకటో తేదీ కోసం వృద్ధులు,



వితంతువులు, వికలాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు, మంచానికే పరిమితమైన లబ్ధిదారులు ఎంతో ఆశగా ఎదురుచూస్తారని తెలిపారు. అలాంటి వారికి ప్రభుత్వం అందిస్తున్న సామాజిక భద్రతా పెన్షన్లు నిజమైన ఆపన్నహస్తంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.గౌతమీ నగర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రతి అర్హత కలిగిన లబ్ధిదారునికి పెన్షన్ అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ మహత్తర కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా భాగస్వాములై సహకారం అందిస్తున్నారని చెప్పారు.ఈ సందర్భంగా గౌతమీ నగర్‌కు చెందిన ఇద్దరు మహిళలకు కొత్తగా వితంతు పెన్షన్లు మంజూరు చేసినట్లు గళ్ళా మాధవి వెల్లడించారు. భర్తలు మరణించిన అనంతరం వారు అందుకుంటున్న పెన్షన్లను భార్యల పేర్లపై కొనసాగిస్తూ ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనే ఈ నెల 19 మందికి కొత్త వితంతు పెన్షన్లు మంజూరయ్యాయని తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలో ప్రతి నెలా 21 వేల మందికి పైగా లబ్ధిదారులకు రూ.9 కోట్లకు పైగా వ్యయంతో సామాజిక భద్రతా పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు. గతంలో రూ.2 వేలుగా ఉన్న పెన్షన్‌ను రూ.4 వేలకు పెంచడంతో పాటు, మంచానికే పరిమితమైన బాధితులకు రూ.15 వేల వరకు పెన్షన్ అందజేస్తూ వారి జీవితాల్లో భరోసా నింపుతున్న ప్రభుత్వం ముఖ్యమంత్రి నాయకత్వంలో సంక్షేమ పాలన అందిస్తోందని గళ్ళా మాధవి పేర్కొన్నారు. రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ పాల్గొనడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, సీనియర్ నాయకులతో కలిసి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు.

## జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం ముగ్గురు వ్యక్తులు సజీవ దహనం

..కాపాడేందుకు స్థానికులు ప్రయత్నించినా ఫలితం శూన్యం

యడ్లపాడు, జులై 1, ప్రభాతవార్త : ఉమ్మడి గుంటూరు మరియు పల్నాడు జిల్లా సరిహద్దు ప్రాంతము గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం తుమ్మలపాలెం పంచాయితీ పార్వతీ పురం గ్రామ సమీపంలోని 16వ నెంబరు జాతీయ రహదారిపై రెండు లారీలు ఢీకొని మంటలు





చెలరేగి ఇరువురు డ్రైవర్లు, ఒక క్లీనరు సజీవ దహనం జరిగిన సంఘటన బుధవారం తెల్లవారు జామున చోటు చేసు కుంది. ..సంఘటనకు సంబంధించి స్థానికుల సమాచారం మేర జాతీయ రహదారి ఫ్లైఓవర్ పై ఒక లారీ డీజిల్ అయిపోయి బ్రేక్ డవున్ అవ్వటం లారీ ముందుకు కదలక సుమారు అర్ధ రాత్రి నుండి అక్కడే నిల్చి పోవటం జరిగింది. ..అయితే గ్రానైట్ లోడు కలిగిన లారీ తాడిపత్రికి చెందిన ఎపి 02 టిఇ 2679 నంబరు లారీ చిలకలూరిపేట వైపు నుండి గుంటూరు వైపు వెళుతున్న క్రమంలో అగి ఉన్న లారీను గుర్తించలేకపోవటంతో లారీ సమీపంలోకి వచ్చేసరికి లారీని తప్పించే క్రమంలో కుడివైపు డివైడర్‌ను బలంగా ఢీకొనటంతో డివైడర్‌పై ఉన్న ఇనుప గడ్డర్లు ఎగిరి దూరంగా పడిపోవటం కారణంగా గుంటూరు వైపు నుండి చిలకలూరిపేట వైపు వెళుతున్న పేపర్ లోడు లారీ కర్ణాటక లోని కోలార్ జిల్లా శెట్టి లింగం పల్లి గ్రామంకు చెందిన ఎపి 39 వియఫ్ 1959 నంబరు లారీని బలంగా ఢీకొనటం ఢీకున్న సమయంలో గ్రానైట్ లారీ సుమారు మూడు నుండి నాలుగు మీటర్లు ఎత్తు ఎగిరి పడిపోవటం జరిగిందన్నారు...ఈ క్రమంలో లారీలోని గ్రానైట్ మరియు ఎదురు లారీలోని పేపర్ ఎగిరి రెండు లారీల క్యాబిన్‌లను కప్పి వేయటం జరిగింది. బలంగా ఢీకొనటంతో రెండు లారీల క్యాబిన్‌లు పూర్తిగా అతుక్కు పోయాయి.

పూర్తి వివరాలు లోపలి పేజీల్లో

## నగరంలో పారిశుధ్య పనుల నిర్వహణపై ఆకస్మిక తనిఖీలు

జాతీయ రహదారి సర్వీస్ రోడ్, నగరంలోని ప్రధాన రోడ్ల వెంబడి మెరుగైన పారిశుధ్యం దృష్టి సారించాలి

జంక్షన్ల అభివృద్ధి శరవేగంగా చేపట్టాలి

.జిల్లా కలెక్టర్, గుంటూరు నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారి సాయి కాంత్ వర్మ

గుంటూరు కార్పొరేషన్, జులై 1 ( ప్రభాత వార్త ) : గుంటూరు నగర పరిధిలోని జాతీయ రహదారి సర్వీస్ రోడ్, నగరంలోని ప్రధాన రోడ్ల వెంబడి మెరుగైన పారిశుధ్యం ఉండాలని, అవసరమైతే 3 షిఫ్ట్ లుగా పారిశుధ్య పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్, గుంటూరు నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారి సిఎం సాయి కాంత్ వర్మ జిఎంసి అధికారులను ఆదేశించారు. గుంటూరు నగర పరిధిలోని జాతీయ రహదారిలో కాకాని రోడ్ వై జంక్షన్ నుండి చిలకలూరిపేట వై జంక్షన్ వరకు సర్వీస్ రోడ్, నగరంలోని ప్రధాన కూడళ్లను నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ తో కలిసి జిల్లా కలెక్టర్ బుధవారం పరిశీలించారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిఎంసి



విభాగాధిపతులు, అధికారులతో సమీక్షించారు. తొలుత ఏపియుఐఎఎంఎల్ ప్రతినిధులు రూపొందించిన ప్రతిపాదనలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కి నగర కమిషనర్ నగరంలోని ప్రధానమైన జంక్షన్లు, రహదారుల అభివృద్ధి పై ప్రతిపాదనలను వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నగరంలో జంక్షన్ ల వద్ద టేబుల్ టాప్ లు పక్కగా ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ నియంత్రణకు అనువుగా జంక్షన్ లు ఉండాలని, హై మాస్ట్ లైటింగ్ ఏర్పాటు చేయు స్థలం, ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయు స్థలం శాస్త్రీయంగా ఉండాలని ఆదేశించారు. జంక్షన్ వద్ద ఫౌంటైన్ లు ఏర్పాటు చేయాలని వాటికి కావలసిన సామర్థ్యం గల పరికరాలు పెట్టాలని, ప్రతి చోటా ఆకర్షణీయంగా ఉండాలని స్పష్టం చేశారు. జంక్షన్ లు, మీడియన్ లు, రహదారులలో ఏర్పాటు చేసే విద్యుత్ దీపాలు సైతం శాస్త్రీయంగా ఉండాలన్నారు. అభివృద్ధి అనంతరం ఆయా జంక్షన్ల వద్ద ఎటువంటి ప్రకటనల హోర్డింగ్స్ లేదా బోర్డ్ లు, కేబుల్స్ ఉండడానికి వీలు లేకుండా జిఎంసి పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అభివృద్ధికి ప్రతిపాదించిన జంక్షన్లలో ట్రాఫిక్ పోలీసులతో కలిసి ట్రయల్ రన్ చేయాలన్నారు. జంక్షన్లు, రహదారుల అభివృద్ధికి 2 రోజుల్లో టెండర్స్ పిలవాలన్నారు. అలాగే నగరంలో విజిబుల్ క్లీనింగ్ ఉండాలని, అందుకు అవసరమైన తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

## ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ఐలు

గుంటూరు క్రైమ్,జులై1,ప్రభాతవార్త: గుంటూరు రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సర్వశ్రేష్ఠ త్రిపాఠి ఉత్తర్వుల మేరకు,జూన్29వ తేదీన ఏఎస్ఐ నుండి ఎస్సైగా పదోన్నతి పొందిన నెల్లూరు జిల్లాకు చెందిన అధికారులు ఎస్ ఐ లు సి.హెచ్. చిట్టిబాబు,కె. రమణయ్య,కె. నాగేశ్వరరావు, ఎస్.కే.ఏ.బాదుషా,ఎస్. వెంకటేశ్వర్లు, ఎస్.టి. ప్రసాద్ కి గుంటూరు జిల్లా నుండి నెల్లూరు జిల్లా కు



అటాచ్‌మెంట్ కేటాయించబడింది. ఈ సందర్భంగా బుధవారం వారు గుంటూరు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి రిపోర్ట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నూతనంగా పదోన్నతి పొందిన అధికారులను అభినందించి,వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే గుంటూరు రేంజ్ ఐజీపీ ఉత్తర్వుల మేరకు విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు.

## బిఆర్ స్టేడియంలో మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం నిర్మాణం పనులను వేగంగా పూర్తి చేసేలా రోజువారీ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలి

..నగర కమిషనర్ కె.మయూర్ అశోక్

గుంటూరు కార్పొరేషన్, జులై 1 ( ప్రభాత వార్త ) : గుంటూరు నగర పరిధిలోని బిఆర్ స్టేడియంలో మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసేలా రోజువారీ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ స్పష్టం చేశారు. బుధవారం



బిఆర్ స్టేడియంలో పర్యటించి, క్రీడా ప్రాధికారిక సంస్థ అధికారులు, జిఎంసి ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ల ప్రతినిధులతో అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత స్టేడియంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకొని, ప్రత్యక్షంగా పరిశీలించారు. బిఆర్ స్టేడియం పనుల వేగవంతంకు క్షేత్ర స్థాయిలో ఏ సమస్య లేనందున కాంట్రాక్టర్ తగిన కార్మికులు, సిబ్బందిని సిద్దం చేసుకొని వేగంగా చేయాలని, జిఎంసి నుండి పర్యవేక్షణకై ఈఈ, డిఈఈ, ఏఈలకు విధులు కేటాయించామన్నారు. అభివృద్ధి పనులు నిర్దేశిత డిజైన్ మేరకు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పూర్తి అయ్యేలా డిఎస్డీఓ, జిఎంసి అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. పనుల పురోగతిపై రోజువారీ సమీక్ష చేసి, తమకు నివేదిక ఇవ్వాలని ఈఈని ఆదేశించారు. ఈ పర్యటనలో డిఎస్డీఓ అఫ్రోజ్ ఖాన్, జిఎంసి డిఈఈ శ్రీనివాస్, ఏఈ గౌస్, క్రీడా ప్రాధికారిక సంస్థ అధికారులు, కాంట్రాక్టర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కార్యకర్తల గ్రీవెన్స్, డివిజన్ అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు, జులై 1,ప్రభాతవార్త :గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే గళ్ళా మాధవి కార్యకర్తల గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించి పార్టీ నాయకులు, కార్యకర్తల నుండి అర్జీలు స్వీకరించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పార్టీ నేతలు తమ సమస్యలు, ప్రజా అంశాలు, పార్టీ బలోపేతానికి సంబంధించిన సూచనలను ఎమ్మెల్యే దృష్టికి




తీసుకురాగా, వాటిని పరిశీలించి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం తెలుగుదేశం పార్టీ డివిజన్ అధ్యక్షులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి, ప్రస్తుతం జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ఈ ప్రక్రియ ఎలా సాగుతోందో అడిగి తెలుసుకుని, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడానికి బూత్ స్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని డివిజన్ అధ్యక్షులకు సూచించారు. పార్టీ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సేవలు, ఎన్నికల ప్రక్రియలకు సంబంధించిన సమాచారం చేరవేయాలని ఆమె అన్నారు.

## మీ వద్దకు - మీ గళ్ళా మాధవి" పేరుతో ప్రజలకు మరింత చేరువగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు, జులై 1,ప్రభాతవార్త :గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్, ప్రతి బూత్ పరిధిలో జూలై 1వ తేదీ నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలు తెలుసుకోవటానికి "మీ వద్దకు – మీ గళ్ళా మాధవి" కార్యక్రమం చేపట్టానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా తొలి రోజు 45వ డివిజన్‌లోని 72వ బూత్ పరిధిలో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఇక పై ప్రతి బూత్ పరిధిలో ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించడం, పార్టీని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముందుకు సాగుతున్నారు.ప్రజలకు మరింత చేరువ కావడం, సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి వేగంగా పరిష్కరించడం, పార్టీ శ్రేణులతో సమన్వయం పెంపొందించడం, ప్రభుత్వ సేవలను ప్రజలకు సమర్థవంతంగా అందించడం కోసం .."మీ వద్దకు – మీ గళ్ళా మాధవి".. కార్యక్రమం కీలక వేదికగా నిలుస్తుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

33 సంవత్సరాలుగా రైతన్నల నమ్మకాన్ని పొందిన ఏకైక ప్రత్తి విత్తన సంస్థ
తులసి సీడ్స్
ISO 9001 : 2015 Certified
సూర్య
ప్రత్తి విత్తనాలు
ప్రత్యేక లక్షణాలు
దోమపోటును తట్టుకునే హైబ్రిడ్
ప్రత్తితీత తేలిక
మరల మరల కాపు కాసే గుణం
అధిక దిగుబడి అధిక లాభం
అకీరా
ప్రత్తి విత్తనాలు







# చంద్రబాబు పాలనలో మూడుపువ్వులు, ఆరుకాయలుగా ప్రజా సంక్షేమం.. రాష్ట్ర అభివృద్ధి: ప్రత్తిపాటి

చిలకలూరిపేట, జూలై 1, ప్రభాతవార్త: చంద్రబాబు పాలనలో అమలవుతోన్న సంక్షేమం, అభివృద్ధి దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని, మూడు పువ్వులు, ఆరు కాయలు చందంగా అమలవుతున్న ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి మరే రాష్ట్రంలోనూ లేదని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.బుధవారం ఆయన రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ముస్తాక్ అహ్మద్ తో కలిసి చిలకలూరిపేట పట్టణంలోని 11, 29 వార్డుల్లో పేదల సేవల్లో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇరువురు నాయకులు పేదల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రత్తిపాటి, ముస్తాక్ అహ్మద్ విలేకరులతో మాట్లాడారు. చివరిగా ప్రత్తిపాటి స్థానిక కూటమి నాయకులతో కలిసి యడ్లపాడు, నాదెండ్ల గ్రామాల్లో సామాజిక పింఛన్లు పంపిణీ చేసి, పలు అభివృద్ధి



పనుల ప్రారంభం, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నాదెండ్లలో సీసీరోడ్ల నిర్మాణం, ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు.రాష్ట్రంలో దాదాపు 1.40 కోట్ల రేషన్ కార్డులున్న కుటుంబాలుంటే.. 65 లక్షల పైచిలుకు కుటుంబాలకు సామాజిక పింఛన్లు అందుతున్నాయని, ఇతరులకు వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరుతోందని ప్రత్తిపాటి చెప్పారు. రాష్ట్రప్రజల్లో 80శాతం మందికి ఏదో ఒక రూపంలో ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని, ఒక్క చిలకలూరిపేట పట్టణంలోనే ప్రతినెలా రూ.4.75 కోట్లను పింఛన్ల రూపంలో అందిస్తున్నామని ప్రత్తిపాటి తెలిపారు.చంద్రబాబు పాలన పేదలకు వరం.. చంద్రబాబు పాలన నిజంగా పేదలకు వరమని, జగన్ అసమర్థ పాలనతో ఐదేళ్లపాటు అభివృద్ధి, సంక్షేమానికి దూరమైన పేదలు... నేడు కూటమి ప్రభుత్వంలో సంతోషంగా జీవిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. స్వాతంత్రం వచ్చాక దేశంలో ఏ రాష్ట్రానికి సాధ్యం కాని సంక్షేమాన్ని చంద్రబాబు ప్రజలకు అందిస్తున్నారన్నారు. ప్రతి వర్గం మేలు గురించి ఆలోచించే నాయకుడు ముఖ్యమంత్రిగా ఉండటం ప్రజల అదృష్టమని ప్రత్తిపాటి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో పాటు, వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాలతో ప్రజలకు అన్నిరకాల మౌలిక వసతుల కల్పనతో పాటు, పెట్టుబడుల సాధనలో రాష్ట్రాన్ని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిపిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. వర్గాలు, పార్టీలు, ఓట్లకు అతీతంగా ప్రత్తిపాటి సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నారు : ముస్తాక్ అహ్మద్ ప్రతినెలా 1న రాష్ట్రంలో ప్రతి కుటుంబంలో పండుగ వాతావరణం కనిపిస్తోందని, చంద్రబాబు నాయకత్వ సమర్థతకు ఇది నిదర్శనమని రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ముస్తాక్ అహ్మద్ అభిప్రాయపడ్డారు. దేశంలో ఇంత భారీస్థాయిలో సామాజిక పింఛన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీయేనని, ఇది చంద్రబాబుకు తప్ప మరెవరికీ సాధ్యం కాని ప్రజా విజయమని అహ్మద్ తెలిపారు. పేదరికం లేని రాష్ట్రసాధన దిశగా అడుగులేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ కు ప్రజలు ఎప్పుడూ అండగా నిలవాలన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు ఛైర్మన్ షేక్ కరిముల్లా, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ తేళ్ల సుబ్బారావు, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ షేక్ రఫాని, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ,జవ్వాజి మదన్ మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, జిల్లా ఉపాధ్యక్షులు బత్తినేని శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు నల్లమోతు హరిబాబు, నల్లమోతు పుల్లారావు, మద్దిబోయిన శివ, ముల్లా కరిముల్లా, షేక్ మస్తాన్ వలి, బెజ్జం రవి, తోట బ్రహ్మస్వాములు, కరిముల్లా, బేరింగ్ మౌలాలి, షేక్ అబ్దుల్లా, పోపూరి రాఘవయ్య, పోపూరి రామారావు, కందిమల్ల రఘురామారావు, మద్దినేని సుబ్బారావు, వేములపల్లి బసవయ్య, నల్లమోతు అమరేశ్వరరావు, నెల్లూరి వెంకట రామయ్య, నెల్లూరి పూర్ణ చంద్రరావు, వేములపల్లి శరత్ బాబు, వెంకటేశ్వర్లు, నల్లమోతు శివప్రసాద్, అరెకట్ల కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు, కూటమి నేతలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన అధికారులకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి అభినందన



చిలకలూరిపేట, జూలై 1, ప్రభాతవార్త: వివిధ హోదాలలో పదోన్నతి పొందిన అధికారులకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అభినందనలు తెలిపారు. పంచాయితీరాజ్ ఈఈ వేణు గోపాల్ రెడ్డి ,పంచాయితీరాజ్ డిఈ గా బాల కుమార్ ,చిలకలూరిపేట మండలం ఎంపిడిఓ గా కే. బసవరాణి , పదోన్నతులు పొంది నూతనంగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా స్థానిక క్యాంప్ కార్యాలయంలో అభినందించి సత్కారం చేశారు.


## రోటరీ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేటకు జిల్లా స్థాయిలో అవార్డుల పంట

చిలకలూరిపేట, జూలై 1, ప్రభాతవార్త: పలు విభాగాల్లో విశిష్ట గుర్తింపు హైదరాబాద్‌లోని హైందవ గౌరీ కన్వెన్షన్ హాల్లో మంగళవారం జరిగిన రోటరీ డిస్ట్రిక్ట్ 3150 డిస్ట్రిక్ట్ అవార్డ్స్ నైట్ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట గత రోటరీ సంవత్సరంలో చేపట్టిన విశిష్ట సేవా కార్యక్రమాలకు గాను పలు ప్రతిష్ఠాత్మక అవార్డులను సొంతం చేసుకుంది. క్లబ్ సమిష్టి కృషికి గుర్తింపుగా ఆంధ్ర రీజియన్‌లో బెస్ట్ క్లబ్ అవార్డుతో పాటు గోల్డ్ డిస్ట్రిక్ట్ సైటేషన్ అందుకుంది. సేవా కార్యక్రమాల అమలులో, నిబంధనల పాటింపులో, ప్రజా సేవలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్లబ్‌గా జిల్లా స్థాయిలో




ప్రశంసలు అందుకుంది. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో విశేష సేవలు అందించిన రొటేరియన్ దండా లక్ష్మీనారాయణ గారికి ప్రత్యేక గుర్తింపు లభించింది. అలాగే నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవిత విశేషాలను వేలాది మంది విద్యార్థులకు పరిచయం చేసి దేశభక్తిని పెంపొందించిన రొటేరియన్ తోటకూర వెంకటనారాయణ గారికి ప్రత్యేక అవార్డు అందజేశారు. యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు విజయవంతంగా నిర్వహించిన రైలా (శిక్షణ) కార్యక్రమానికి ప్రత్యేక గుర్తింపు లభించగా, ఆ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన రైలా ఛైర్మన్ శ్రీ ఈదర వెంకట గిరీష్ బాబు గారికి జిల్లా స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పురస్కారం అందజేశారు. అదేవిధంగా ఔట్‌స్టాండింగ్ రొటేరియన్ అవార్డులను డాక్టర్ కందిమల్ల సాంబశివరావు గారు, చిలుకూరి శ్రీనివాసరావు గారు అందుకోగా, బెస్ట్ సర్వీసెస్ అవార్డును పీడీజి అన్నే రత్న ప్రభాకర్ గారు అందుకున్నారు. అలాగే క్లబ్ చేపట్టిన వాటర్ అండ్ శానిటేషన్, బేసిక్ ఎడ్యుకేషన్ అండ్ లిటరసీ, ఉమెన్ ఎంపవర్‌మెంట్, 18 సంవత్సరాల లోపు బాలికలకు బీజిఐ (క్యాన్సర్) వ్యాక్సినేషన్ కార్యక్రమం, క్యాన్సర్ అవగాహన కార్యక్రమాలు, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, నిత్యం నిర్వహిస్తున్న ఆరోగ్య సేవా కార్యక్రమాలు, ఫుడ్ కార్డుల పంపిణీ తదితర సేవా కార్యక్రమాలకు జిల్లా స్థాయిలో ప్రత్యేక అవార్డులు మరియు ప్రశంసాపత్రాలు లభించాయి. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట అధ్యక్షులు ఉప్పుటూరి ప్రసాద్, కార్యదర్శి బోడి రామ సుబ్బారావు, క్లబ్ ట్రైనర్ చిలుకూరి శ్రీనివాసరావు, పీడీజి అన్నే రత్న ప్రభాకర్, పూర్వాధ్యక్షులు ముత్తినేని వెంకటేశ్వర్లు, గల్లా సాంబశివరావు, దండా లక్ష్మీనారాయణ, తోటకూర వెంకటనారాయణ, ఈదర వెంకట గిరీష్ బాబు, పటాన్ ముక్తార్ రహ్మత్, కటకం శివరాం ప్రసాద్, తాళ్ల కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు ఉప్పుటూరి ప్రసాద్ మాట్లాడుతూ, ఈ అవార్డులు క్లబ్ సభ్యులందరి సమిష్టి కృషికి, సేవా నిబద్ధతకు లభించిన గౌరవమని, భవిష్యత్తులో కూడా సమాజానికి మరింత విస్తృతంగా సేవలు అందించేందుకు రోటరీ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.


## ఘనంగా డాక్టర్‌డే



చిలకలూరిపేట, జూలై 1, ప్రభాతవార్త: ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట నూతన అధ్యక్షురాలు తోటకూర రామ సీత ఆధ్వర్యంలో డాక్టర్స్ డే ఉత్సవాలు ఘనంగా జరిగాయి . నిబద్ధతతో ,దయా గుణంతో సేవలు చేసే వైద్యులను ప్రజలు కలకాలం గుర్తుంచుకుంటారని ఆమె అన్నారు. దశాబ్దాల తరబడి చిలకలూరిపేటలో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ చిలుకూరి శ్రీరామమూర్తి, డాక్టర్ జి రంగారావు ,డాక్టర్ లావు అరుణ, డాక్టర్ రమ్యకృష్ణ, డాక్టర్ పేర్ని కృష్ణమోహన్ , డాక్టర్ కందిమల్ల జయమ్మ , డాక్టర్ మధులత గార్లను ఇన్నర్ వీల్ సభ్యులంతా శాలువాలు కప్పి, పూల మొక్కలు బహుకరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ చిలుకూరి శ్రీరామమూర్తి, డాక్టర్ జి రంగారావు లు మాట్లాడుతూ దయాదాక్షిణ్యాలే ప్రామాణికంగా దశాబ్దల పాటు వైద్య వృత్తిలో నిమగ్నమై, పేదలకు సేవలు చేసిన డాక్టర్ బి సి రాయ్ బెంగాల్ కు ముఖ్యమంత్రిగా కూడా సుమారు 12 సంవత్సరముల పాటు పని చేసి రాష్ట్ర అభ్యున్నతికి పాటుపడ్డారని, ఆయన జయంతి రోజున డాక్టర్స్ డే జరుపుకుంటున్నామని అన్నారు . డాక్టర్లంతా దయార్ద్ర హృదయం కలిగి ఉండాలని హితవు చెప్పారు. అటువంటి డాక్టర్లను దేవుళ్ళ క్రింద ప్రజలు పూజిస్తారని చెప్పారు .డాక్టర్లందర్నీ ఇండ్లకు వెళ్లి సన్మానించిన వారిలో కార్య వర్గ సభ్యులు తియ్యగూర రమాదేవి ,నార్నే జయలక్ష్మి ,గట్టు సరోజినీ, జాయింట్ సెక్రెటరీ లక్ష్మి పాల్గొన్నారు.

## చిలకలూరిపేటలో ఘనంగా డాక్టర్స్‌డే

చిలకలూరిపేట, జూలై 1, ప్రభాతవార్త: స్థానిక పట్టణంలో రోటరీ క్లబ్ ఆఫ్ పండరీపురం ఆధ్వర్యంలో డాక్టర్స్ డే (వైద్యుల దినోత్సవం) వేడుకలను ఘనంగా నిర్వహించారు. సమాజ శ్రేయస్సు కోసం, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న వైద్యుల సేవలను కొనియాడుతూ క్లబ్ ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.డాక్టర్స్ డే రోజు పట్టణంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ కొల్లా సతీష్, డాక్టర్ సంజూష, డాక్టర్ లావు సుష్మ,డాక్టర్ కంది మళ్ళ అంకమ్మ



చౌదరి, డాక్టర్ నందూరి విజయ కృష్ణ, డాక్టర్ గ్రంధి శ్రీనివాస్, డాక్టర్ శ్రావణ్ కుమార్ లను క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు లంక ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ... సమాజంలో వైద్యుడి పాత్ర ఎంతో కీలకమైనదని, ప్రాణాలు కాపాడే వైద్యులను దైవంతో సమానంగా భావిస్తారని కొనియాడారు. రోటరీ క్లబ్ ఆఫ్ పండరీపురం అధ్యక్షులు లంక ఆదినారాయణ రెడ్డి, కార్యదర్శి పి రమణ, మాజీ అధ్యక్షులు బోనం వెంకటేశ్వర్లు దొరడ్ల మనోజ్ కుమార్, కొల్లా సింగారావు, పోలిశెట్టి రాఘవయ్య అలంకార్ మోహన్ చెంచు పున్నయ్య క్లబ్ సభ్యులు, స్థానిక ప్రముఖులు మరియు వైద్య సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా వార్త



# వైద్యం అనేది మానవత్వంతో కూడిన సేవ

## ఎమ్మెల్యే డా. చదలవాడ: పాల్గొన్న ఐఎంఏ వైద్యులు

నరసరావుపేట, జూలై 1 ప్రభాతవార్త : వైద్యం అనేది కేవలం ఒక వృత్తి కాదని, అది మానవత్వంతో ముడిపడిన ప్రాణం పోసే వరంగా చూడాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. బుధవారం స్థానిక గుంటూరు రోడ్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో డాక్టర్స్ డే



వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు కేక్ కట్ చేశారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే తనయుడు, ప్రముఖ వైద్యుడు డాక్టర్ చదలవాడ ఆదిత్యతో, డాక్టర్ నాగోతు ప్రకాష్, డాక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ వినోద్ కుమార్ రెడ్డి,డా. బండ్ల రామచంద్, డా. విజయ రెడ్డి, డా. కవితా రెడ్డి, డా. హన్విత, డా. భారతి, డా. పి గోపాలకృష్ణమూర్తి, డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ నంద్యాల రాంప్రసాద్ రెడ్డి, నరసరావుపేటకు చెందిన పలువురు ప్రముఖ వైద్యులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవిందబాబు మాట్లాడుతూ ఒక రోగి నొప్పితో ఆసుపత్రికి వచ్చినప్పుడు, వైద్యుడి ఒక్క చిరునవ్వు, భరోసా ఇచ్చే ఒక్క మాట సగం రోగాన్ని నయం చేస్తుందన్నారు. దేవుడు ప్రాణం పోస్తే ఆ ప్రాణాన్ని కాపాడే బాధ్యత వైద్యుడిదని తెలిపారు. అందుకే సమాజంలో దేవుడి తర్వాత స్థానం వైద్యులకే ఇచ్చారన్నారు. ముఖ్యంగా కోవిడ్ విపత్కర సమయంలో వైద్యులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కుటుంబాలకు దూరంగా ఉంటూ అందించిన సేవలు చిరస్మరణీయం అన్నారు. నేను కూడా ఒక డాక్టర్‌గా, ప్రజాప్రతినిధిగా మీ ముందు నిలబడ్డానని, ఈ రెండు పదవులూ సేవ చేయడానికే అని పేర్కొన్నారు. నరసరావుపేటలో వైద్య సౌకర్యాలను మరింత మెరుగుపరిచేందుకు, పేదవాడికి కూడా కార్పొరేట్ వైద్యం అందేలా చూడటమే తన లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అన్నారు.

## ఎస్‌బీఐ, రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

నరసరావుపేట టౌన్, జూలై 1 ప్రభాతవార్త : భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్‌బీఐ) 71వ బ్యాంక్ డే సందర్భంగా బుధవారం నరసరావుపేట ప్రాంతీయ వ్యాపార కార్యాలయం (ఆర్బిఓ నరసరావుపేట) ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో నరసరావుపేటలోని ఏఎంసీసీ వద్ద రక్తదాన



శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం అనేది ప్రాణదానం అని, సమాజ సేవలో భాగంగా ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ నరసరావుపేట ప్రాంతీయ వ్యాపార కార్యాలయం పి. రవి కుమార్ మాట్లాడుతూ ఎస్‌బీఐ ఎల్లప్పుడూ సామాజిక బాధ్యతలను నిర్వహించడంలో ముందుంటుందని, బ్యాంక్ డే సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరం సమాజానికి అంకితభావానికి నిదర్శనమని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రేఖ ప్రభాకర్, కె.ఈ. ప్రేమానంద్, ఎం. పాల్ బెజలీల్, చి. అనిల్ కుమార్, పి. అశోక్ కుమార్ ఎస్. గణేష్ కుమార్, కె. వేములయ్య పాల్గొన్నారు.

## ముగిసిన అంతర్జాతీయ బ్రెయిన్ సింపోసియం

నరసరావు పేట, జూలై 1 ప్రభాతవార్త : మండలం పెట్లూరివారిపలెం గ్రామంలోని ఏఎం.రెడ్డి ఫార్మసీ కళాశాలలో గత మూడు రోజులుగా జరుగుతున్న అంతర్జాతీయ బ్రెయిన్ సింపోసియం బుధవారం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో బృందా న్యూరో కేర్ వైద్యనిపుణులు భవనం హనుమ శ్రీనివాస్ రెడ్డి హాజరై, న్యూరో నావిగేషన్ అనే అంశంపై ప్లీనరీ టాక్ అందించారు. కేఎల్ యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ ప్రొఫెసర్ జగన్నాథ రావు, డైరెక్టర్ గ్రేడ్ సైంటిస్ట్ ఐసిఎంఆర్ సైంటిస్ట్ చల్ల సురేష్, కిమ్స్ హాస్పిటల్ వైద్య నిపుణులు సమత మెదడు సంబంధిత విషయాలపై విద్యార్థులకు కీలక సందేశాన్ని అందించారు. అనంతరం ఓరల్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రెజెంటేషన్




ప్రదర్శనలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ అట్లూరి శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో మొట్టమొదటిసారిగా బ్రెయిన్ సింపోసియం కార్యక్రమాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అనేకమంది విద్యార్థులకు నూతన అధునాతన రీసెర్చ్ అంశాల పట్ల ప్రత్యేక అవకాశాలు కలుగుతాయని భవిష్యత్తులో జాతీయ బహుళ జాతీయ సంస్థల తోటి మమేకమై వైజ్ఞానిక అంశాలను రిసర్చ్ నిర్వహించే అవకాశం కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. భార్గవ్ అకాడమిక్ డీన్ ఏ. పావని, విభాగాధిపతులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రైవర్ల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ప్రజా రవాణా అధికారి..

నరసరావుపేట క్రైమ్,జూలై 1 ప్రభాతవార్త : నరసరావుపేట ఏపీఎస్ఆర్టీసీ డిపోలో బుధవారం డ్రైవర్ల శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. డిపోలో ఉన్న హెవీ మోటర్ వెహికల్ డ్రైవింగ్ స్కూల్



25వ బ్యాచ్ శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా ప్రజా రవాణా అధికారి టి అజిత కుమారి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ఫోన్ మాట్లాడవద్దన్నారు.చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఏకాగ్రహతో వాహనాలను నడపాలని టి అజిత కుమారి తెలియజేశారు. డిపో మేనేజర్ డ్రైవింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ శిక్షణలో మెలకువలను తెలుసుకోవాలన్నారు. థియరీ బుక్స్ ను పంపిణీ చేశారు. మరికొద్ది రోజుల్లో 26వ బ్యాచ్ శిక్షణ కార్యక్రమం ప్రారంభిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో డ్రైవింగ్ ఇన్స్పెక్టర్ ఎస్కేఎం సుభాని, సిహెచ్. మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ పై అభిమానం చాటుకున్న బాలుడు

రొంపిచర్ల,, జూలై 1 ప్రభాతవార్త: రొంపిచర్ల మండలం సంతగుడిపాడు గ్రామంలో బుధవారం జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పర్యటించారు. పింఛన్ల పంపిణీ మరియు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక బాలుడు చేత్తో గీసిన జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా చిత్ర పటాన్ని బహూకరించి తన అభిమానాన్ని చాటుకున్నాడు. ఆ బహుమతిని చిరునవ్వుతో జిల్లా కలెక్టర్ స్వీకరించారు. బాలుడ్ని



అభినందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో కలెక్టర్ విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు. కలెక్టర్ కృతిక శుక్ల పాలనలో సంక్షేమం అర్హులైన ప్రతి ఒక్కరికి జిల్లాలో అందిస్తున్నట్లు తెలియజేశారు.

# బాధితులకు న్యాయం జరిగే విధంగా కేసుల పరిష్కారానికి కృషి చేయండి: ఎస్పీ

నరసరావుపేట క్రైమ్, జూలై 10 ప్రభాతవార్త : జిల్లా పోలీస్ కార్యాలయంలో "మే 2026" నెలకు సంబంధించి నిర్వహించిన "నేర సమీక్ష సమావేశం"లో జిల్లా ఎస్పీ బి కృష్ణారావు పాల్గొని పలు సూచనలు చేశారు జిల్లాలోని శాంతి భద్రతల పరిరక్షణ, పెండింగులో ఉన్న కేసుల విచారణ పురోగతి,రోడ్డు ప్రమాదాలు మరియు మాదక ద్రవ్యాల నివారణ చర్యలు, రౌడీషీటర్లు, ఇతర నేరస్తులపై తీసుకుంటున్న చర్యలు, పీజీర్స్ ఫిర్యాదుల పరిష్కారం, రాత్రి,పగలు గస్తీలపై ప్రజలకు పోలీస్ అధికారులు, సిబ్బంది అందిస్తున్న సేవలు మొదలగు పలు అంశాల గురించి సమీక్షించారు.డయల్ 100, 112 ద్వారా అందే కాల్స్‌కు వెంటనే స్పందించి, ఘటన స్థలానికి చేరుకొని సమస్యలు పరిష్కరించాలి. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రాత్రి గస్తీ(నైట్ బీట్)లు పెంచి, రాత్రి సమయాల్లో అనవసరంగా తిరుగుతూ, శాంతి భద్రతల పరిరక్షణకు భంగం కలిగించేవారిపైకఠినచర్యలుతీసుకోవాలి.రౌడీషీటర్లపై నిఘా ఉంచి, తరచూ నేరాలకు పాల్పడే వారిపై కొత్త రౌడీ షీట్లు ఓపెన్ చేయాలి.పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల వివరాలను సీసీటీన్స్ లో పాత

## కేజీబీవీల్లో 100 ఉత్తీర్ణత నమోదవ్వాలి

రొంపిచర్ల,జూలై 1 ప్రభాతవార్త : రెసిడెన్షియల్ విధానంలో నడుస్తున్న కేజీబీవీలలో పూర్తి స్థాయిలో ఉపాధ్యాయుల నియామకం జరిగిందని, రాబోయే పది మరియు ఇంటర్మీడియట్ పరీక్షల్లో విద్యార్థులు 100 ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా ఆదేశించారు. రొంపిచర్ల మండలం సంతగుడిపాడులోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా రూ. 2 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన బాలికల వసతిగృహ భవనాన్ని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సర్వ శిక్ష అభియాన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 200కు పైగా ప్రభుత్వ స్కూళ్లలో అదనపు తరగతి గదులు, 50 ల్యాబ్‌లు, 100కు పైగా



డార్మెటరీల నిర్మాణాలు పూర్తి చేసినట్లు వివరించారు. కేవలం చదువే కాకుండా కంప్యూటర్ విద్య, ఇంగ్లీష్ మాట్లాడే నైపుణ్యం, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థినులను భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు.కూటమి ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంతో పాటు జిల్లా అంతటా అనేక అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నరసరావుపేట ఆటో నగర్ అభివృద్ధి, మాచర్ల కేంద్రీయ విద్యాలయం, క్రిస్టియన్ పాలెంలోని అంబేద్కర్ పాఠశాలకు నాలుగున్నర ఎకరాల స్థలంలో క్రీడా మైదానం ఏర్పాటు చేయడం వంటి పనులను గుర్తుచేశారు. సంతగుడిపాడు కేజీబీవీలో సీఎస్సార్ నిధులతో త్వరలోనే 20 కంప్యూటర్లతో కూడిన అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే అరవిందబాబు హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవాలనుకునే ప్రతి విద్యార్థికి అడ్మిషన్లు కల్పించాలని ఆయన కోరారు.

## బీటీ రోడ్డు ప్రారంభం - లబ్ధిదారుల ఇళ్ల వద్దే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

నరసరావుపేట జూలై 1 ప్రభాతవార్త :పర్యటనలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ. కోటి వ్యయంతో సంతగుడిపాడు నుండి కర్లకుంట గ్రామానికి నిర్మించిన నూతన బీటీ రోడ్డును కలెక్టర్ కృతిక శుక్లా, ఎమ్మెల్యే అరవింద బాబు ప్రారంభించారు. అదేవిధంగా సంతగుడిపాడు గ్రామంలో నిర్వహించిన ఖఎన్టీఆర్ భరోసాఖి పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ కృతిక శుక్లా, ఎమ్మెల్యే అరవిందబాబు నేరుగా పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకే స్వయంగా వెళ్లి పింఛన్లను అందజేసి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

## ఓటరు జాబితా సవరణపై కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన

నరసరావుపేట జూలై 1 ప్రభాతవార్త :భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియను కలెక్టర్ కృతిక శుక్లా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పారదర్శక ఓటర్ల జాబితా తయారీ, ఓటర్ల మ్యాపింగ్ మరియు డిజిటలైజేషన్ ప్రక్రియపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరినీ మ్యాపింగ్ చేయాలని, ఓటరు జాబితా సవరణలో అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశించారు.

## .జొన్నలగడ్డలో శ్రీ వేణుగోపాలస్వామి పునఃప్రతిష్ఠ మహోత్సవం..

నరసరావుపేట టౌన్, జూలై 1 ప్రభాతవార్త :నరసరావుపేట మండలం జొన్నలగడ్డ గ్రామంలో శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి పునఃప్రతిష్ఠ మహోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ప్రత్యేక పూజ కార్యక్రమాలలో భాగంగా పంచామృతాలతో అభిషేక కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లపాటి రాము దంపతులు పాల్గొన్నారు.స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని నల్లపాటి రాము ఆకాంక్షించారు.అనంతరం గ్రామ ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## చిలకలూరిపేటలో ఘనంగా డాక్టర్స్ డే

చిలకలూరిపేట, జూలై 1, ప్రభాతవార్త: వాసవి ఫౌండేషన్ సొసైటీ చిలకలూరిపేట తరపున డాక్టర్స్ డే సందర్భంగా చిలకలూరిపేట పట్టణంలోని ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ ఆర్వీ సుబ్రహ్మణ్యం మరియు పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎవిఎస్ సురేష్ కుమార్‌ను వైద్య, సామాజిక సేవలకు గుర్తింపు మరియు ప్రోత్సాహకంగా వారి యొక్క హాస్పిటల్స్ లో శాలువాలు పూలమాలలతో వాసవి ఫౌండేషన్ సొసైటీ సభ్యులు సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్



సుబ్రహ్మణ్యం గారు మాట్లాడుతూ అర్థ శతాబ్దం క్రితం ఉన్న వైద్య సేవలు మరియు అధునాతన వైద్య సేవల గురించి తెలియజేసి ఆరోగ్యం పట్ల ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేసినారు. డాక్టర్ సురేష్ కుమార్ గారు మాట్లాడుతూ వేసవికాలం ముగిసిన సమయానికి వర్షాకాలం వచ్చే సమయంలో చిన్న పిల్లల్లో వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వాసవి ఫౌండేషన్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు అయితా వెంకటప్రసాద్, కార్యదర్శి చేబ్రోలు చంద్రశేఖరరావు, ట్రెజరర్ శిఖాకొల్లి రామారావు వాసవి ఫౌండేషన్ సభ్యులు గ్రంధి రామకృష్ణ, కొత్తమాసు జగన్మోహన్రావు, పొట్టి సుబ్బారావు, అన్నా కోటేశ్వరరావు,జల్లా మల్లికార్జునరావు, అతిథులు కొప్పురావురి నాగేశ్వరరావు(పటేల్) డాక్టర్ సురేష్ గారి సోదరుడు గుప్తా హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భార్యపై కత్తెరతో భర్త దాడి..

నాదెండ్ల (చిలకలూరిపేట) జూలై 1, ప్రభాతవార్త: పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం ఇర్లపాడు గ్రామంలో కుటుంబ కలహాలు తీవ్ర రూపం దాల్చి భర్త కత్తెరతో భార్యపై దాడి చేసిన ఘటన చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన తలతోటి వెంకయ్య మద్యం మత్తులో తన భార్య ఎస్తేరుతో గొడవకు దిగాడు. భార్యపై అనుమానంతో తీవ్ర ఆగ్రహానికి గురైన వెంకయ్య, కత్తెరతో ఆమె మెడపై దాడి చేయడంతో ఎస్తేరు తీవ్రంగా గాయపడింది.గాయపడిన మహిళను గమనించిన స్థానికులు వెంటనే 108 అత్యవసర అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అనంతరం ఆమెను చికిత్స నిమిత్తం నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా రోటరీ వైద్యులకు ఘన సన్మానం

చిలకలూరిపేట, జూలై 1, ప్రభాతవార్త: అంతర్జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు రోటేరియన్ డా. కె. జయమ్మ రోటేరియన్ డా. కె. వాసుదేవ్,



రోటేరియన్ డా. కె. రంగారావు, అలాగే రోటేరియన్ చి. శిరీష , రామారావును ఘనంగా సన్మానించారు.అంతర్జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు రోటేరియన్ డా. కందిమల్ల జయమ్మ , రోటేరియన్ డా. కె. వాసుదేవ్ , రోటేరియన్ డా. కందుల రంగారావు ,అలాగే రోటేరియన్ చి. శిరీష, రామారావునుఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సమాజానికి, ముఖ్యంగా పేద మరియు అవసరమైన ప్రజలకు అందిస్తున్న విశిష్ట వైద్య సేవలను కొనియాడుతూ వారికి శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు ఉప్పుటూరి ప్రసాద్, కార్యదర్శి బోడి రామసుబ్బారావు , చిలుకూరి శ్రీనివాసరావు , ఎ. మోహన్‌రావు గారు, టి. యశ్వంత్ రెడ్డి , ఓబూరి సాంబశివరావు పాల్గొని వైద్యులకు అంతర్జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి సేవా దృక్పథం సమాజానికి ఆదర్శప్రాయమని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు ఉప్పుటూరి ప్రసాద్ , కార్యదర్శి బోడి రామసుబ్బారావు, మనమ్ శ్రీనివాసరావు , ఎ. మోహన్‌రావు,టి. యశ్వంత్ రెడ్డి , ఓబూరి సాంబశివరావు పాల్గొని వైద్యులకు అంతర్జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి సేవా దృక్పథం సమాజానికి ఆదర్శప్రాయమని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు వైద్య వృత్తి అనేది మానవాళికి చేసే అత్యున్నత సేవ అని పేర్కొంటూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను రోటరీ క్లబ్ కొనసాగిస్తుందని తెలిపారు.

---




కేసులు అరెస్టు విషయాలు రిమాండ్ విషయాలు, ఈక్వెస్ట్, ఎఫ్ ఎస్ ఎల్ ఆర్ ఎఫ్ ఎస్ ఎల్ చార్జీషీట్ షీట్ ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలి; ప్రతి 15 రోజులకు ఒకసారి తనిఖీ నిర్వహించాలి. సాంకేతిక పరికరాలను వినియోగించి పరారీలో ఉన్న నేరస్తులు, తప్పిపోయిన వ్యక్తుల ఆచూకీ కనుగొనాలన్నారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో పెండింగులో ఉన్న పలు రకాల ఫైళ్ళను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పలు రకాల ఎంక్వైరీలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులకు సూచించారు.పలు నేరాలను ఛేధించడంలో,పలు కేసులను సమగ్రంగా దర్యాప్తు చేయుటలో, శాంతి భద్రతల సమాచారాన్ని సేకరించడంలో, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని కనిపెట్టడంలో విశేష ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు మరియు శిఖీ సిబ్బందికి ఈ సందర్భంగా ఎస్పీ ప్రశంసా పత్రాలు అందించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు జిల్లా ఎస్పీ,పరిపాలన జె వి .సంతోష్ ,అదనపు ఎస్పీ(తిళి), డీఎస్పీలు, సీఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ మళ్లింపుతో క్యూకట్టిన వైనం

యడ్లపాడు, జులై 1, ప్రభాతవార్త : జాతీయ రహదారి 16 నెంబరుపై బుధవారం ఉదయం చోటు చేసుకున్న రెండు లారీ ఢీకున్న సంఘటనతో జాతీయ రహదారిపై వాహనాల మళ్లింపు అనివార్యం



అయింది. దీనితో గుంటూరు వైపు వెళ్లే వాహనాలను, చిలకలూరిపేట వైపు వెళ్ళే వాహనాలను ఇరువైపుల సర్వీస్ రోడ్డుకు మళ్లించారు. దీనితో బోయపాలెం సెంటరు వద్ద ట్రాఫిక్ అంతరాయం ఏర్పడటం జరిగింది. వెంటనే చిలకలూరిపేట రూరల్ సిఐ సుబ్బనాయుడు, యడ్లపాడు ఎస్సై టి శివరామకృష్ణ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలంకు చేరుకొని ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు. సుమారు ఉదయం నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ట్రాఫిక్ మళ్లింపు ప్రక్రియ కొన సాగింది.

## ప్రాధమిక వైద్యులకు సత్కారం

యడ్లపాడు, జులై 1, ప్రభాతవార్త : డాక్టర్స్ డే సందర్భముగా నరేంద్ర సువర్ణ కుమారి పౌండేషన్ అధ్యక్షురాలు ఎడ్లపాడు మండల ప్రాథమిక ఆరోగ్య



కేంద్రము లో విధులు నిర్వహిస్తున్న వైద్య అధికారి భరద్వాజ డాక్టర్ను బుధవారం ఘనంగా సత్కరించినారు. వైద్యులందరిని ప్రజలు గౌరవించాలని కొనియాడినారు. డాక్టర్ రాయి యొక్క సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమములో నరేంద్ర సువర్ణ కుమారి పౌండేషన్ అధ్యక్షురాలు, ఉప అధ్యక్షుడు వై. ప్రసాదరావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పున్నారావు, వైద్య సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం చోరీ ... పోలీసులకు ఫిర్యాదు

యడ్లపాడు, జులై 1, ప్రభాతవార్త : యడ్లపాడు గ్రామంలోని కొత్తూరులో ఇంటి ముందు పార్క్ చేసి వున్న స్కూటీ ఎపి40బిఆర్8427 బండి చోరికి గురి అయింది, వివరాల్లోకి వెళితే యడ్లపాడులోని స్థానిక టెంట్ హౌస్ సుభాని ఇంటి లోని పై పోర్షన్ లో అద్దెకు ఉంటున్న డొక్కా యాదగిరి గత 5



ఏళ్ల నుండి అద్దెకు వుంటున్నారు. ఎప్పటి లాగే తన ద్విచక్ర వాహనాన్ని సాయంత్రం ఇంటి ముందు ఆవరణం లో నిలపటం జరిగిందని, అయితే ఉదయం లేచి చూసేసరికి వాహనం కనపడలేదని, చుట్టుపక్కల వాకబు చేసిన తరువాత తన బండి చోరికి గురైంది అని గుర్తించి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఎవరికైనా వాహనం కనిపిస్తే వెంటనే యడ్లపాడు పోలీసులకు సమాచారం ఇవ్వాల్సిందిగా కోరుతున్నారు.

## ఏఎన్‌యులో నూతన ట్రాన్స్‌ఫార్మర్ జనరేటర్‌లు ఏర్పాటు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూలై1,ప్రభాతవార్త: వర్సిటీలోని బాలుర వసతిగృహాల వద్ద నూతనంగా 500కెవిఏ ట్రాన్స్‌ఫార్మర్‌లను, నూతన 250 కెవిఏ జనరేటర్‌లను వీసి ఆచార్య కె.గంగాధరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన బాలుర వసతిగృహాల నిర్మాణం అనంతరం మిగిలిన నిధులతో వీటిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బాలుర వసతిగృహాలకు అంతరాయంలేకుండా విద్యుత్ సౌకర్యం అందుతుందన్నారు. వీటి ఏర్పాటుకు డిఇఇ ఎన్.వెంకటేశ్వరరావు కృషి అభినందనీయం అని కొనియాడారు. ఈ సందర్భంలో రెక్టార్ ఆచార్య శివరాం ప్రసాద్, రిజిస్ట్రార్ సింహాచలం, ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.వీరయ్య, ఆచార్య సురేష్‌కుమార్, ఆచార్య లింగరాజు, ఓఎస్‌డి రవికుమార్, సిడిసి డీన్ రవికుమార్, సిఇ వెంకటేశ్వర్లు, ఏసిఇ రెడ్డి ప్రకాష్, వికాస కార్యదర్శి జె.శ్రీనివాస్, వై.రాధాకృష్ణ, సిపిడబ్ల్యూడి ఇఇ గణేష్, డిఇఇ ఎస్ఆర్‌కె కృష్ణ, ఏఇలు ధనుంజయ్, సాయిరాం అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

## బోన్‌టెస్ట్ ఉద్యోగులు కమిటీ ముందు హాజరుకావాలి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూలై1,ప్రభాతవార్త: ఏఎన్‌యులో దినసరి ఉద్యోగులుగా, హాస్టల్ వర్కర్‌లుగా విధులు నిర్వహిస్తూ వయస్సు దృవీకరణ నిర్ధారణకు బోన్ టెస్ట్ చేయించుకున్న ఉద్యోగులు ఈనెల 6,7,8 తేదీలలో కమిటీ ముందు హాజరుకావాలని జాయింట్ రిజిస్ట్రార్ బి.సత్యవతి ఉత్తర్వులు జారీ చేశారు. ఏఎన్‌యులో సుమారు 450కి పైగా దినసరి ఉద్యోగులు, హాస్టల్ వర్కర్‌లు విధులు నిర్వహిస్తున్నారు. వీరిలో చాలామంది విధుల్లో చేరే సమయంలో వయస్సు దృవీకరణ పత్రాలు సమర్పించలేదు. ఇలా సుమారు 100మందికి పైగా ఉండటంతో వర్సిటీ కొద్ది నెలల క్రితం వీరిని వయస్సు దృవీకరణ చేసుకునేందుకు సంబందిత పత్రాలు ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగంలో సమర్పించాలని సూచించింది. దీంతో దినసరివేతన ఉద్యోగులు, హాస్టల్ వర్కర్‌లు వారికి ఉన్న విద్యార్హతలు, వయస్సు దృవీకరణ పత్రాలు సమర్పించారు. వాటిని పరిశీలించిన అధికారులు సుమారు 150మందికి పైగా ఉద్యోగులకు వయస్సు నిర్ధారణ సరిగా లేదని గుర్తించారు. వీరికి మంగళగిరిలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో బోన్ టెస్ట్‌లు చేశారు. అక్కడి వైద్యులు వీరి వయస్సు దృవీకరణకు 40 సంవత్సరాల నుంచి 50, 50 నుంచి 60ఇలా నివేదిక ఇచ్చారు. దీంతో వర్సిటీ అధికారులు కూడా స్పష్టమైన వయస్సు నిర్ధారణకు రాలేకపోయారు. వీరి వయస్సును దృవీకరించేందుకు ఒక కమిటీని నియమించారు. ఎవరైతే బోన్ టెస్ట్‌లకు హాజరయ్యారో వారు ఈ కమిటీకి వారికి సంబందించిన దృవపత్రాలను సమర్పించాలని సూచించారు.

## డెంగ్యూను తరిమికొడదాం

క్రోసూరు( జూలై 1 ప్రభాతవార్త ) జూలై నెలలో డెంగ్యూ వ్యతిరేక మాస ఉత్సవముగా ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో పల్నాడు జిల్లా కోసూరు మండలం క్రోసూరు లో ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ ఆధర్యంలో డెంగ్యూ వ్యతిరేక వ్యతిరేక మాసోత్సవాలు ప్రదర్శన, ప్రతిజ్ఞ నిర్వహించారు



ఈ సందర్భంగా సిబ్బంది ప్రజలు డెంగ్యూ వ్యాధి నివారణ పై ప్రతిజ్ఞ నిర్వహించారు వారానికి ఒకసారి నీటి నిల్వలు అన్నింటిని ఖాళీ చేసి శుభ్రం చేయాలని, దోమలు వృద్ధిని అరికట్టేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని ప్రతిజ్ఞ చేశారు ఫ్రైడే డ్రై డే , దోమతెరలు వాడాలని నినాదాలు ఇచ్చారు ఈ సందర్భంగా వైద్య అధికారులు రవికుమార్, అనిల్ కుమార్, మేరీ శ్రీకళ, మాధురి లు మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు అధిక జ్వరం, కళ్ళ వెనుక నొప్పి, కీళ్ల కండరాల నొప్పులు, చర్మంపై ఎర్రటి మచ్చలు డెంగు వ్యాధి లక్షణాలు అన్నారు ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ప్రతి ఒక్కరు విధిగా డ్రై డే పాటించాలని, కూలర్లు, డ్రమ్ములు, టైర్లు, కొబ్బరి చిప్పల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, దోమతెరలు ఉపయోగించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి రూరల్ మలేరియా సబ్ యూనిట్ సూపర్వైజర్ మల్లేశ్వర రావు, హెల్త్ సూపర్వైజర్ శివుడు, లక్ష్మి కుమారి, స్టాఫ్ నర్స్ వీరయ్య, ఆరోగ్య కార్యకర్త కామేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ ప్రేమ రాజ్ ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు

## వైద్యో నారాయణో హరి!: ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్

క్రోసూరు( జూలై 1 ప్రభాతవార్త ) . వైద్యులు దేవుళ్ళతో సమానమని, అమ్మ నాన్నలు జన్మనిస్తే అనారోగ్య సమయంలో ప్రాణాలు నిలుపుతూ వైద్యులు పునర్జన్మ ప్రసాదిస్తారని ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ అన్నారు బుధవారం జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని పల్నాడు జిల్లా క్రోసూరు మండలం క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా




శాంసన్ ఆధ్వర్యంలో ఘనంగా వైద్యులు దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా వైద్యులు రవికుమార్, అనిల్ కుమార్, మేరీ శ్రీకళ, మాధవి లను బొకేతో , జ్ఞాపికతో, కేక్ కట్ చేసి వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు బీసీ రాయ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా శాంసన్ మాట్లాడుతూ కరోనా లాంటి విపత్తుల సమయంలో తమ ప్రాణాలను అడ్డుపెట్టి కోట్ల మందికి పునర్జన్మను ఇచ్చిన వైద్యుల అమూల్య సేవలు వెలకట్టలేనివి అన్నారు 2026 జాతీయ వైద్యుల దినోత్సవం ఇతివృత్తంగా "బిహైండ్ ది మాస్క్: హూ హీల్స్ ది హీలర్స్ " అనే అంశాన్ని తీసుకొని సమాజ ఆరోగ్య పరిరక్షణకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్న వైద్యుల మానసిక, శారీరక, వృత్తిపరమైన సమస్యలను కూడా అర్థం చేసుకోవాలని ప్రచారం నిర్వహిస్తున్నారు అన్నారు జూలై ఒకటో తారీఖున జన్మించి, అదే తేదీన మరణించిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ బిథాన్ చంద్ర రాయ్ గౌరవార్థ ము ఈ రోజున నిర్ణయించారన్నారు.

## కన్నా పరామర్శ

ముప్పాళ్ల జూలై 1 ప్రభాతవార్త: ముప్పాళ్ల మండలం తొండపి గ్రామం నందు బద్దుల సుందర్ రావు ప్రమాదవశాస్తూ గాయపడిన విషయం తెలుసుకుని స్వగృహం వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో వారిని పరామర్శించి త్వరగా కోలుకోవాలని కోరిన తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు శాసన సభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రధమైనది

పెదనందిపాడు జూలై 1 (ప్రభాతవార్త) పెదనందిపాడు మండలం గోగులమూడులో నీ జడ్పీ పాఠశాలలో ఎస్ ఏ తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న కోడూరు నాగేశ్వరరావు పదవి విరమణ చేసిన సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు కోడూరు



నాగేశ్వరరావు ధర్మపత్ని లక్ష్మి నాగేశ్వరి లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. హెచ్ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ అతి సామాన్య కుటుంబం నుండి ఉపాధ్యాయ వృత్తి కి వచ్చినా కోడూరు నాగేశ్వరావు తన 32 సంవత్సరాల సర్వీసులో పెదనందిపాడు .కాకుమాను. అంకిరెడ్డిపాలెం. కాకుమాను. పాఠశాలల్లో విద్యార్థులకు ఉత్తమ విద్యాబోధన చేసి వారి అభిమానం సాధించి చివరగా మన గోగులమూడి జడ్పీ పాఠశాలలో పదవీ విరమణ చేయటం. ఒక విధంగా బాధ కలిగించినప్పటికీ ఉద్యోగులకి పదవీ విరమణ అనేది

తప్పదన్నారు. తను పనిచేసిన ప్రతి పాఠశాలలోని పేద విద్యార్థులకు తన వంతు ప్రోత్సాహక సహకారం అందజేయటం వారి ఆత్మీయులకు నిదర్శనం అన్నారు. ఉపాధ్యాయులు మధుబాబు. దాసు. పార్వతి. కోమలాదేవి .రాధా రాణి. సన్మాన గ్రహీత కుమారుదు ఈశ్వరి శ్రీ బ్రహ్మ. కుమార్తె ప్రమీల భార్గవి. పలువురు విద్యార్థు లు. వారి తల్లిదండ్రులు పదవీ విరమణ చేసిన కోడూరు నాగేశ్వరరావు లక్ష్మీ నాగేశ్వరి దంపతులను పూలమాలలు పట్టు శాలువల తో పాటు మెమెంటోలు సన్మాన పత్రాలతో అత్యంత ఘనంగా సత్కరించారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు సజీవదహనం

యడ్లపాడు, జులై 1, ప్రభాతవార్త : ఉమ్మడి గుంటూరు మరియు పల్నాడు జిల్లా సరిహద్దు ప్రాంతము గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం తుమ్మలపాలెం పంచాయితీ పార్వతీ పురం గ్రామ సమీపంలోని 16వ నెంబరు జాతీయ రహదారిపై రెండు లారీలు ఢీకొని మంటలు చెలరేగి ఇరువురు డ్రైవర్లు, ఒక క్లీనరు సజీవ దహనం జరిగిన సంఘటన బుధవారం తెల్లవారుజామున చోటు చేసు కుంది. ..సంఘటనకు సంబంధించి స్థానికుల సమాచారం మేర జాతీయ రహదారి ఫ్లైఓవర్ పై ఒక లారీ డీజిల్ అయిపోయి బ్రేక్ డవున్ అవ్వటం లారీ ముందుకు కదలక సుమారు అర్థ రాత్రి నుండి అక్కడే నిల్చి పోవటం జరిగింది.

..అయితే గ్రానైట్ లోడు కలిగిన లారీ తాడిపత్రికి చెందిన ఎపి 02 టిఇ 2679 నంబరు లారీ చిలకలూరిపేట వైపు నుండి గుంటూరు



వైపు వెళుతున్న క్రమంలో అగి ఉన్న లారీను గుర్తించలేకపోవటంతో లారీ సమీపంలోకి వచ్చేసరికి లారీని తప్పించే క్రమంలో కుడివైపు డివైడర్‌ను బలంగా ఢీకొనటంతో డివైడర్‌పై ఉన్న ఇనుప గడ్డర్‌లు ఎగిరి దూరంగా పడిపోవటం కారణంగా గుంటూరు వైపు నుండి చిలకలూరిపేట వైపు వెళుతున్న పేపర్ లోడు లారీ కర్ణాటక లోని కోలార్ జిల్లా శెట్టి లింగం పల్లి గ్రామంకు చెందిన ఎపి 39 వియఫ్ 1959 నంబరు లారీని బలంగా ఢీకొనటం ఢీకున్న సమయంలో గ్రానైట్ లారీ సుమారు మూడు నుండి నాలుగు మీటర్లు ఎత్తు ఎగిరి పడిపోవటం జరిగిందన్నారు.

..ఈ క్రమంలో లారీలోని గ్రానైట్ మరియు ఎదురు లారీలోని పేపర్ ఎగిరి రెండు లారీల క్యాబిన్‌లను కప్పి వేయటం జరిగింది. బలంగా ఢీకొనటంతో రెండు లారీల క్యాబిన్‌లు పూర్తిగా అతుక్కు పోయాయి. ఈ విషయం స్థానిక ప్రజలు గమనించి వెంటనే సంఘటన ప్రాంతానికి చేరుకొని లారీ క్యాబిన్‌లలో నుండి వస్తున్న డ్రైవర్ల అర్తనాధాల అధారంగా కప్పివేసిన రాళ్లను, పేపర్ కట్టలను తొలగించుకుంటూ ముందుకు పోయి వారిని కాపాడే ప్రయత్నం చేయటం ప్రారంభించుతున్న తరుణంలో ఒక్కసారిగా అప్రాంతము అంతా పొగ వ్యాపించి ఒక్కసారిగా మంటలు దావళంగా వ్యాపించి మంటలు ఒక్కసారిగా ఎగిసి పడేసరికి ఎక్కడి వారు అక్కడ నుండి పక్కకు రాక తప్పలేదు. మంటల దాటికి కొంత సేపు వినపడిన అర్తనాదాలు చివరికి మూగపోయాయన్నారు.



..ప్రమాదం జరిగిన సమయం సుమారు ఉదయం 5.15గంటల ప్రాంతములో చోటు చేసు కుంది. సంఘటన గుర్తించిన స్థానికులు సెంటరు నుండి జాతీయ రహదారి ఫ్లైఓవర్ పైకి సుమారు అయిదు



వందల మీటర్లు ఉంటుంది. స్థానికులు సంఘటన ప్రాంతానికి వచ్చి క్యాబిన్లపై కప్పి ఉన్న నాపరాయి, పేపర్ కట్టలను తొలగించేందుకు విశ్వ ప్రయత్నం చేసి చివరికి ఒకరిని లోపలికి పోయి లాక్కు వచ్చేందుకు ప్రయత్నించారు. అయితే డ్రైవర్ లోపల క్యాబిన్‌లో ఇరుక్కు పోవటం వల్ల ఎంత లాగినా అతను బయటకు వచ్చేందుకు వీలుకాలేక పోయింది. ఇంతలో పొగ, మంటలు వ్యాపించటం వారి ప్రయత్నం విఫల మైంది. విషయాన్ని వెంటనే అగ్నిమాపక, పోలీసులకు చేరవేయటం జరిగిందన్నారు.

..లారీల డ్రైవర్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి : నాపరాయి లారీ డ్రైవర్ మేకల రవికుమార్‌గా గుర్తింపు, నంద్యాల జిల్లా నేరేడుచర్ల గ్రామవాసి అయిన రవికుమార్‌కు భార్య అపర్ణ, ఇద్దరు పిల్లలు ఉన్నారని, అదేవిధంగా రెండో మృతుడు నాపరాయి లారీకి చెందిన క్లీనర్ రమేష్‌గా గుర్తించారు. రెండవ పేపర్ లారీ లోడు డ్రైవర్ ధర్మపతిగా పోలీసులు గుర్తించారు.

..సంఘటనా స్థలంకు అగ్నిమాపక సిబ్బంది రెండు వాహనాల ద్వారా మంటలను అదుపులోకి తీసుకు వచ్చినా అప్పటికే జరగవల్సిన నష్టం జరిగిపోయింది. సంఘటనా స్థలాన్ని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ విచ్చేసి పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు అందజేసారు. జాతీయ రహదారిపై వెళ్ళే వాహనాలను క్రిందకు దింపి సర్వీస్ రోడ్డున వెళ్లేవిధంగా ట్రాఫిక్ మార్పులు చేసి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.



..ప్రమాదానికి గల కారణం : జాతీయ రహదారిపై ప్రమాదంకు ప్రధాన కారణం ఫ్లైఓవర్ పై ఒక లారీ బ్రైక్ డవున్ అయ్యింది. ఇది సుమారు అర్ధ రాత్రి సమయంలో చోటు చేసు కుంది. అప్పటి నుండి లారీ డ్రైవర్ ఏమి చేయాలో పాలు పోక లారీని అక్కడే వదిలివేయటం జరిగింది. ఇంతలో తెల్లవారు జామున ఈ సంఘటన చోటు చేసు కుంది.

..జాతీయ రహదారి పర్యవేక్షణ బృంధం ఎక్కడ : జాతీయ రహదారిపై సంబంధిత రహదారి అధికారులు ఒక వాహనంతో ప్రత్యేక బృంధాన్ని ఏర్పాటు చేశారు. వారి పని కేవలం నిత్యం రహదారిపై తిరుగుతూ పర్యవేక్షణ చేయాలి. మరి అర్ధ రాత్రి సమయంలో వాహనం రోడ్డు మధ్యలో అగిపోవటం వీరి పర్యవేక్షణ లేకపోవటం కారణంగా లారీ అగిన విషయం తెలియక ఇబ్బందులు పడ్డారు వాహన దారులు. వీరు పర్యవేక్షణలో లారీ అగితే సంబంధిత వాహన దారునికి సహాయ పడాల్సిన నిబంధన వీరికి ప్రధాన మైంది. మరి వీరు జాతీయ రహదారిపై పర్యవేక్షణ ఎక్కడ చేస్తున్నట్లు వాహన దారులకు వీరి సహాయం ఎక్కడ అందుతున్నట్లు అని స్థానికులు అగ్రహ వ్యక్త పరుస్తున్నారు. వీరే సమయానికి వచ్చి ఉంటే ఈ ప్రమాదం సంభవించేది కాదని, ముగ్గురు మృత్యువాతకు గురి అయ్యే వారు కాదని, పూర్తిగా జాతీయ రహదారి పర్యవేక్షణ బృందం తప్పిదమేనని వీరంటున్నారు. వీరే సకాలంలో వచ్చి ఉంటే అగి ఉన్న లారీ చుట్టూ సూచికల గుర్తులు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా పర్యవేక్షించే వారని, దీని కారణంగా ప్రమాదం జరిగేది కాదంటున్నారు. ఈ ప్రమాదానికి పూర్తి తప్పిదం జాతీయ రహదారి పర్యవేక్షణ బృంధందేనని అంటున్నారు. భవిష్యత్‌లో నైనా ఇటువంటి ప్రమాదాలకు తావు లేకుండా జాతీయ రహదారి ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టవల్సి ఉంటుందన్నారు.

..స్థానికులకు కంటకన్నీరు తెప్పించిన విషయం లారీలో డ్రైవర్లను కాపాడేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో ఒక లారీలోని డ్రైవర్ నన్ను కాపాడండి నాకు ఇద్దరు చిన్నారులు ఉన్నారు వారి భవిష్యత్ నాపై ఉంది అంటూ అర్తనాధాలు స్థానికులను కల్చివేసింది. ఎంత ప్రత్నించినా వారిని కాపాడలేకపోయామన్న బాధ చివరికి స్థానికులను కల్చి వేసింది.

## సమగ్ర ఓటర్ల కోసమే జనగనణ : ఎంఎల్సి ఆలపాటి

తెనాలి మున్సిపాలిటీ జులై 1(ప్రభాతవార్త): సమగ్ర ఓటర్ల కోసమే జనగనణ కార్యక్రమమని, ప్రజాస్వామ్యంలో ప్రతీ ఓటు కీలకమేనని,ఓటర్ వెరిఫికేషన్ ద్వారా అర్హులు అయిన ఓటర్లను గుర్తించి అనర్హులను తొలగించటం ముఖ్య ఉద్దేశమని శాసనమండలి సభ్యులు ఆలపాటి



రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు.బుధవారం సాయంత్రం పట్టణంలోని9,10 వార్డుల్లో సమగ్ర ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని,తెనాలి నియోజకవర్గ పరిశీలకులు అప్పసాని రాజేష్ తో కలిసి పరిశీలించి, ఇంటింటికి వెళ్లి ఓటర్లతో ముఖాముఖి మాట్లాడారు.ఈ సందర్భంగా ఓటర్ వెరిఫికేషన్ ద్వారా అనర్హుల ఓట్లు తొలగించడం,అర్హులకు అలాగే కొత్త ఓటర్లను చేర్పించడం లాంటి కార్యక్రమాల్లో బిఎల్ఏ లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. బిఎల్ఓ తో పాటుగా ఇంటింటి సర్వే కి వెళ్లి ఓటరు యొక్క వివరాలు సేకరించి సమగ్ర ఓటర్ జాబితాలో సహాయపడాలని బిఎల్ఏ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎం.డి ఖుద్దూస్,ప్రధాన కార్యదర్శి వసంతం అశోక్, పార్టీ సీనియర్ నాయకులు,వేమూరి శేషగిరిరావు,తాడిబోయిన హరిప్రసాద్,కడియాల సుధాకర్,దిలీప్,రవి, సాంబయ్య, బొంతా నారాయణ, జన్ను శశికుమార్, యడ్లపల్లి శాంతకుమారి,పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాజిక సేవకులు,కుర్రా శ్రీను జన్మదినం సందర్భంగా గోవులకు దాణా పంపిణీ:

తెనాలి జులై1(ప్రభాతవార్త): శ్రీ శివలింగేశ్వర స్వామి భక్త బృంద సేవ సమితి అధ్యక్షులు, సామాజిక సేవకులు,రక్తదాత కుర్రా శ్రీను జన్మదినం సందర్భంగా, బుధవారం పట్టణంలోని బుర్రిపాలెం రోడ్డులో గల గోశాల యందు, కుర్రా శ్రీను మిత్రబృందం షేక్ మీరావలి, ఎన్ఆర్కే శర్మ ఆధ్వర్యంలో, కుర్రా శ్రీను సుజాత దంపతులు గోవులకు మేత మరియు దాణా అందజేశారు. అనంతరం స్థానిక రైల్వే స్టేషన్ వద్ద గల శ్రీ




శివలింగేశ్వర స్వామి భక్త బృంద సేవ సమితి అన్నదాన కేంద్రం వద్ద, పేదలు వృద్ధులు నిరాశ్రయులు వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కుర్రా శ్రీను స్నేహితులు, బంధుమిత్రులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో, షేక్ మీరావాలి,ఎన్ఆర్కె శర్మ, యలవర్తి సాంబశివరావు, ఆరాధ్యుల శివ,బేతపూడి పవన్ కుమార్,షేక్ కాలేషా,మాజీ కౌన్సిలర్ కుర్రా సుజాత,కె.యశ్వంత్ కుమార్, మునిపల్లి వంశీ,షేక్ మోలాలి,బి.పోతురాజు, మరియు సేవా సమితి సభ్యులు శ్రీనుకి శుభాకాంక్షలు తెలిపారు.

## పారిశుధ్య కార్మికుల హాజరును పరిశీలించిన మున్సిపల్ కమీషనర్

తెనాలి మున్సిపాలిటీ జులై1(ప్రభాతవార్త): మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు బుధవారం పట్టణంలోని 8వ పారిశుధ్య డివిజన్‌లో పబ్లిక్ హెల్త్ కార్మికుల హాజరును పరిశీలించారు. పారిశుధ్య కార్మికులు ఎవరు ఏ ఏ పనులు చేసేది అడిగి తెలుసుకున్నారు.కార్మికులు పనిపట్ల శ్రద్ధ వహించాలని ,చెత్తను తడి చెత్త పొడి చెత్తగా విభజన చేసి సేకరించాలని కార్మికులకు సూచించారు. అనంతరం మున్సిపల్ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు తో కలిసి 23వ వార్డు చంద్రబాబు నాయుడు కాలనీలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. లబ్ధిదారులకు సకాలంలో పెన్షన్ పంపిణీ చేయాలని పెన్షన్ల పంపిణీలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.23 వ వార్డులోని రాజీవ్ గృహకల్ప పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. అభివృద్ధి పనుల్లో భాగంగా కాలువలలో పడిన మట్టిని తొలగించి నీటిపారుదలకు ఆటంకం లేకుండా చూడాలని శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. దానితో పాటు 23వ వార్డు పంట కాలువ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న కల్వర్టు నిర్మాణ పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. రాజీవ్ గృహకల్ప అపార్ట్మెంట్ ఎదురుగా ఉన్న చెట్ల కొమ్మలను ,చెత్తను జెసిపి ద్వారా తొలగించాలని సిబ్బంది కి సూచించారు. సవివర ఓటర్ జాబితా సవరణ ప్రక్రియలో బిఎల్ఓ లకు సహకరించాలని నగరదీపికలకు సూచించారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ గుమ్మడి ప్రసాద్ , సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాయవాది గౌరీశంకర్ కార్యాలయం ప్రారంభించిన మంత్రి నాదెండ్ల

తెనాలి జులై1(ప్రభాతవార్త): తెనాలి పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది హరిదాసు గౌరీశంకర్ ఆధ్వర్యంలో సుమారు 15 మంది న్యాయవాదులతో ఏర్పాటు చేసిన నూతన న్యాయవాద కార్యాలయాన్ని తెనాలి నియోజకవర్గ శాసనసభ్యులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార, పౌరసరఫరాలు



మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ బుధవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, న్యాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా, నిబద్ధతతో, సమర్థవంతమైన న్యాయ సేవలు అందించాలని ఆకాంక్షించారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఈ కార్యాలయం సేవలందించాలని అభిలషిస్తూ,హరిదాసు గౌరీశంకర్ కి మరియు వారి బృందంలోని న్యాయవాదులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, న్యాయవాదులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## పెదనందిపాడులో 91 పెన్షన్లు పంపిణీ



పెదనందిపాడు జులై 1 (ప్రభాతవార్త) పెదనందిపాడు మండలంలో పెన్షన్లకు అర్హత గల పెన్షన్లు 6507. మంది ఉండగా ఒకటో తేదీ 5925 మందికి పెన్షన్లు అందజేశామని పెదనందిపాడు మండలంలో 91 పెన్షన్లు పంపిణీ చేసినట్టు పెదనందిపాడు ఎంపీడీవో జి లక్ష్మీదేవి తెలిపారు.

## పాఠశాలకు ఫ్యాన్లు మరియు ఎలక్ట్రికల్ బెల్ బహూకరణ

పెదకూరపాడు జులై 1 (ప్రభాతవార్త) మండలం 75త్యాళ్ళూరు పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బుధవారం పాఠశాల పూర్వ విద్యార్థి, ఇనుమెళ్ల హైస్కూల్లో బయాలజీ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న గోగిరెడ్డి తిరుపతి రెడ్డి తాతయ్య,అమ్మమ్మ గుత్తికొండ కోటి రెడ్డి, అన్నపూర్ణమ్మ



జ్ఞాపకార్థం పాఠశాలకు ఫ్యాన్లు మరియు ఎలక్ట్రికల్ బెల్ ను బహుకరించారు.వీటిని వారి మేనమామ గుత్తికొండ నాగి రెడ్డి అందజేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీనివాస రెడ్డి, పీసి చైర్మన్ జీ.వి.హను మంతరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.దాతకు పాఠశాల యాజమాన్యం ధన్యవాదాలు తెలియజేశారు.

## వైద్యుల సేవలు వెలకట్టలేనివి

పెదకూరపాడు జులై 1 (ప్రభాతవార్త)జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. విద్య తోటి వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు.



అనంతరం ఆమె మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించి ప్రాణాలు కాపాడే వైద్యుల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. రోగుల పట్ల మరింత సేవా దృక్పథంతో అంకితభావంతో పనిచేసి వైద్య వృత్తికి వన్నె తీసుకురావాలని ఆయన తోటి వైద్యులకు పిలుపునిచ్చారు. అనంతరం పలు విభాగాలకు చెందిన సిబ్బంది, వైద్యులను సత్కరించారు. అనంతరం వైద్య సిబ్బంది ఏర్పాటుచేసిన కేకును వైద్యులు డాక్టర్ జాన్ కోషే, డాక్టర్ రాకేష్ లతో కలసి కోసి ఆనందం వ్యక్తం చేశారు... కార్యక్రమంలో హెడ్ సిస్టర్ విజయలక్ష్మి, ఫిజియోథెరపీ వైద్యురాలు రూప, స్టాఫ్ నర్సులు శ్రీ లక్ష్మీ, విజయ, ప్రియాంక, సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ శ్రీలక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ అరుణ వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## భర్త ఆకృత్యాలతో విసిగిన వివాహితకు లభించని మద్దతు

ఎఫ్ఐఆర్ కట్టినా స్పందించని పోలీసులు:

తెనాలి జులై1(ప్రభాతవార్త): పెళ్లయిన నాటి నుంచి భర్త పెట్టే హింసను భరిస్తూ అతని ఆగడాలను తట్టుకుంటూ విసిగి వేసారిన ఓ వివాహితకు భర్త పై ఎఫ్ఐఆర్ కట్టినా కూడా పోలీసులు స్పందించట్లేదు. వివరాల్లోకి వెళితే తెనాలి పట్టణం ఐతానగర్ కు చెందిన జెట్టి క్రాంతిప్రియ కు భర్త జెట్టి మురళీకృష్ణ తో 2001 లో వివాహం కాగా అప్పటినుండి నిత్యం నరకం చూపిస్తున్నాడు. ప్రతిరోజూ తాగి రావటం, తెలిసిన వారి అందరి దగ్గర అప్పులు చేయటం,నిత్యం భార్యను కొట్టడం



హింసించటం లాంటివి చేస్తున్నా ఇంకా మారతాడులే అని భరిస్తూ ఉంది.గతంలో మొదటి కూన్పుకి పుట్టింటికి వెళ్ళగా,దాదాపు పది నెలలుగా తీసుకువెళ్లకపోవటంతో, పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడి పంపించటం జరిగింది. ఇక అప్పటినుండి ప్రతిరోజు తాగి రావడం తనని కొట్టటం అందరి వద్ద అప్పులు చేస్తూ హింసిస్తున్న క్రమంలో తనపై కేసు పెట్టడం జరిగింది. అనంతరం పెద్ద మనుషుల మాటమీద అతనికి ఉన్న నాలుగు ఎకరాల పొలాన్ని ఇద్దరు కుమారుల పేరు మీదికి మార్పిస్తాము అన్న షరతుతో, రాజీ పడటం జరిగింది. అయినా కూడా అతనిలో మార్పు రాకపోగా వేధింపులు ఇంకా ఎక్కువ అయ్యాయి ఇది భరించలేని క్రాంతి ప్రియ గత నెల రోజుల క్రితం తన భర్త పై, అతనికి ఎవ్వరూ అప్పులు ఇవ్వవద్దని ఇంట్లో భార్య బిడ్డలను హింసించి ఎటు వెళ్లిపోయాడని పేపరు ప్రకటన ఇచ్చింది. అయినా సమస్య పరిష్కారమవుకపోవటంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి గ్రీవెన్స్ కార్యక్రమం ద్వారా ఫిర్యాదు చేయగా దానిని పట్టణంలోని టూటౌన్ పోలీస్ స్టేషన్ కు రిఫర్ చేశారని దీనిపై మాట్లాడటానికి టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు వెళ్లగా పోలీసులు స్పందించట్లేదని క్రాంతి ప్రియ ఆవేదన వ్యక్తం చేశారు. ఎఫ్ఐఆర్ నమోదు అయిన కూడా తన భర్త మురళీకృష్ణ కు మద్దతుగా పోలీసులు ప్రవర్తిస్తున్నారని, తనకు న్యాయం చేయాలని, ఆనాటి పెద్ద మనుషుల సమాక్షములో తీసుకున్న నిర్ణయం ప్రకారం మురళీకృష్ణ పేరు మీద ఉన్న నాలుగు ఎకరాల పొలాన్ని తన ఇరువురు కుమారుల పేరు మీదకి మార్చి, ఈరోజు తనకు ఉండటానికి ఇల్లు లేకుండా చేసిన మురళి కృష్ణ పై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయవలసిందిగా ఆమె విజ్ఞప్తి చేస్తుంది.

## డెంగ్యూ మాసోత్సవ ర్యాలీ ప్రారంభించిన డాక్టర్ సుభాష్ రమాదేవి

తెనాలి జులై1(ప్రభాతవార్త): పట్టణంలోని పద్మశాలిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ దేవరపల్లి సుభాష్ రమాదేవి తెనాలిలో జెండా ఊపి డెంగ్యూ మాసోత్సవ



ర్యాలీని ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ దేవరపల్లి సుభాష్ రమాదేవి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి వైరస్ వలన వస్తుందని కానీ ఒకరి నుంచి ఒకరికి దోమ కాటు వలన వ్యాప్తి చెందుతుందని తెలిపారు. తెనాలి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ మాట్లాడుతూ,ఏడిస్ దోమ కాటు వలన ఈ వ్యాధి ఒకరి నుంచి ఒకరికి వ్యాప్తి చెందుతుందని తెలిపారు .

## వైద్యులకు ఘనసత్కారం

చిలకలూరిపేట, జూలై 1, ప్రభాతవార్త: జాతీయ వైద్యుల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రముఖ వైద్యులు డా. గట్టు రంగారావు, డా ముప్పాళ్ళ హనుమంతరావు ను సత్కరించటం జరిగింది. వారి ఆసుపత్రులకు వెళ్ళి వారిని విడివిడిగా అభినందించటం జరిగింది. ఈ సందర్భంగా గార్డ్స్ ఉపాధ్యక్షులు గేరా యాకోబు మాట్లాడుతూ పవిత్రమైన వృత్తి వైద్య వృత్తి అని, వైద్యులు దేవునితో సమానం అన్నారు. సేవా దృక్పథంతో వైద్యం చేసే వైద్యులు సదా పూజింపబడతూ ఉంటారన్నారు. ఈ సందర్భంగా సేవా దృక్పథం కలిగిన వైద్యులు డా.గట్టు రంగారావు, డా.ముప్పాళ్ళ హనుమంతరావు ను సత్కరించటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గార్డ్స్ కార్యదర్శి పొనుగుబాటి బుల్లిబాబు మాజీ ఏజిపి దాసరి చిట్టిబాబు, సభ్యులు దార్ల బుజ్జిబాబు, డి. మనోజ్, పి. దావీదు కి.చంద్రశేఖర్, బాజీ, షేక్ గౌస్ తదితరులున్నారు.



## చిలకలూరిపేట తహశీల్దార్‌గా వేణుగోపాల్‌రావు బాధ్యతల స్వీకారం

చిలకలూరిపేట, జూలై 1, ప్రభాతవార్త: చిలకలూరిపేట తహసీల్దార్ గా నూతనంగా భాద్యతలు చేపట్టిన శ్రీ వేణుగోపాల్ రావు ను రెడ్ క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా మేనేజ్ మెంట్ కమిటీ సభ్యులు చుక్కా విన్సెంట్ పాల్, రెడ్ క్రాస్ మాజీ కార్యదర్సులు కొప్పారావూరి నాగేశ్వరావు, ధూళిపాళ్ళ శ్రీనివాస్ లు కల్సి అభినందనలు తెలిపి సన్మానించారు. ఆర్ ఆర్ హెచ్ డి ఎస్ సంస్థ సీఈఓ పులిపాటీ కెనడీ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వేణుగోపాల్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ కార్యక్రమ నకు తప్పకుండ సహకరిస్తానని తెలిపారు



## జాలాది హైమావతి ఉద్యోగ విరమణ సన్మానమహోత్సవం

చిలకలూరిపేట, జూలై 1, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణంలోని మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ పోలిరెడ్డి పాలెం నందు ప్రధానోపాధ్యాయులుగా పనిచేయుచున్న జాలాది హైమావతినిన్న 20 06. 2026 న పదవి విరమణ చేసిన సందర్భంగా ఈ రోజు పాఠశాల యందు ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిలకలూరిపేటమండల విద్యాశాఖ అధికారి బి.సత్యనారాయణ సింగ్ హాజరై హైమావతి గత 35 సంవత్సరాలుగా ఉపాధ్యాయురాలుగా ప్రధానోపాధ్యాయురాలుగా విధులు సక్రమంగా నిర్వహించి ఎంతోమంది విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చి దిద్దారని క్రమశిక్షణ కలిగిన విద్యార్థులను తయారు చేయుటలో ఈ టీచర్ విజయం సాధించారని పాఠశాల యందు ఉపాధ్యాయులు మరియు పేరెంట్స్ తో సమాజంతో సఖ్యతగా మెలుగుతూ పాఠశాల అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని వారి కృషి వలన పాఠశాలకు ఎక్కువ మంది విద్యార్థులు కావడం జరిగిందని వీరు ఈ పాఠశాలలో చేరిన తర్వాత విద్యార్థులు నమోదు శాతం మూడు రెట్లు పెంచారని వారి సేవలను కొనియాడారు. ఆయన శేష జీవితం నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని కోరారు, భారతరత్న ఇందిరాగాంధీ మున్సిపల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కేరా నాగేశ్వరరావు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం(ఎస్టీయు )రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కే కోటేశ్వరరావు మున్సిపల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు అందరు హాజరై వారి పదవీ విరమణ సన్మానంలో జాలాది హైమావతి వారి భర్త రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్ టీచర్ సిహెచ్ సుబ్బారావు దంపతులను ఘనంగా సత్కరించడం జరిగింది . పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం పి శైలజ ఉపాధ్యాయులు పోటు శ్రీనివాసరావు జి ఆదిలక్ష్మి, కె అరుణ సిహెచ్ నవ్యశ్రీ పేరెంట్స్ కమిటీ చైర్మన్ కరీమున్ మరియు కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని శాలువా దండలతో హైమావతి దంపతులను ఘనంగా సత్కరించారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి బి సత్యనారాయణ సింగ్‌ను శాలువాదండలతో సత్కరించి గౌరవించడం జరిగింది.




## కార్యకర్తలకు అండగా జనసేన.. ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం

చిలకలూరిపేట, జూలై 1, ప్రభాతవార్త: చిలకలూరిపేట: జనసేన పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పార్టీ అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అహర్నిశలు కృషి చేస్తున్నారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కోకన్వీనర్ పెంటేల బాలాజి, నరసరావుపేట పార్లమెంట్ జనసేన పార్టీ నిర్మాణ సారధుల సమాచార సేకరణ కమిటీ సీనియర్ నాయకులు మండలనేని చరణ్ తేజ స్పష్టం చేశారు. పార్టీ ఆవిర్భావం నుండి ఎన్నో ఒడిదుడుకులను తట్టుకొని, జెండా మోసిన ప్రతి ఒక్క కార్యకర్తను, నాయకుడిని జనసేన పార్టీ గుండెల్లో పెట్టుకుంటుందని, రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం మరియు గుర్తింపు లభిస్తుందని వారు భరోసా ఇచ్చారు. బుధవారం చిలకలూరిపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేసే ప్రక్రియలో భాగంగా, నరసరావుపేట పార్లమెంట్ జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ పరిశీలకులు, జనసేన పార్టీ రాష్ట్ర ముఖ్యాతిముఖ్యం, మాజీ మంత్రివర్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి గురువారం చిలకలూరిపేట నియోజకవర్గానికి విచ్చేస్తున్నట్లు వారు అధికారికంగా వెల్లడించారు.ఈ పర్యటనలో భాగంగా గురువారం సాయంత్రం 5:00 గంటలకు స్థానిక ఎన్.ఆర్.టి సెంటర్ లోని "శ్రీనివాస ఫంక్షన్ హాల్" లో నియోజకవర్గ స్థాయి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరగనుందని,. ఈ సమావేశంలో నరసరావుపేట పార్లమెంట్ పరిధిలో పార్టీ బలోపేతం, భవిష్యత్తు కార్యాచరణ, స్థానిక సమస్యలపై విస్తృతంగా చర్చించనున్నారు. అలాగే, క్షేత్రస్థాయిలో పార్టీ కోసం పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తల నుంచి అభిప్రాయాలను, సమాచారాన్ని సేకరించనున్నారని పేర్కొన్నారు. బైపాస్ బ్రిడ్జి వద్ద ఘన స్వాగతం – భారీ ర్యాలీ గురువారం సాయంత్రం చిలకలూరిపేటకు చేరుకోనున్న రాష్ట్ర నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డికు జనసేన శ్రేణులు ఘన స్వాగతం పలికేందుకు తరలిరావాలని వీరు కోరారు. నరసరావుపేట రోడ్డులో గల బైపాస్ బ్రిడ్జి వద్ద వందలాది బైక్‌లతో జనసైనికులు, వీరమహిళలు ఆయనకు ఎదురేగి స్వాగతం పలుకుదామని కోరారు. అక్కడ నుండి భారీ ర్యాలీగా ప్రదర్శన నిర్వహిస్తూ సమావేశ వేదిక అయిన శ్రీనివాస ఫంక్షన్ హాల్‌కు చేరుకుంటారని వివరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని పెంటేల బాలాజి, మండలనేని చరణ్ తేజ పిలుపునిచ్చారు. చిలకలూరిపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న జనసేన పార్టీ మండల, పట్టణ, గ్రామ స్థాయి నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు, సోషల్ మీడియా ప్రతినిధులు, మరియు పార్టీకి వెన్నెముకగా నిలిచిన వీరమహిళలు అందరూ ఈ భారీ ర్యాలీలో, ఆత్మీయ సమావేశంలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా, బాలినేని శ్రీనివాసరెడ్డి పర్యటనను ఒక పండుగలా నిర్వహించి, చిలకలూరిపేటలో జనసేన పార్టీ సత్తా చాటాలని వారు పిలుపునిచ్చారు.



## సాయికృష్ణ మృతదేహం ఇంకా లభించకపోవడం దురదృష్టకరం
### మందకృష్ణ మాదిగ

తాడేపల్లి, జూలై 1, ప్రభాతవార్త : విజయవాడ కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన గాదె సాయికృష్ణ లాకప్ డెత్ తీవ్ర సంచలనం సృష్టిస్తోందని, ఈ కేసు విచారణ కోసం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయడాన్ని ఎమ్మార్పీఎస్ తరపున పూర్తిగా స్వాగతిస్తున్నామని ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పేర్కొన్నారు. తన కుమారుడిని కోల్పోయిన సాయికృష్ణ తల్లి పడుతున్న ఆవేదన వర్ణనాతీతమని, బాధితుడి కుటుంబానికి ఎమ్మార్పీఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఘటన జరిగి నెల రోజులు గడుస్తున్నా బాధితులకు ఇంకా పూర్తి



న్యాయం జరగకపోవడం, ఇంతవరకు సాయికృష్ణ మృతదేహం లభించకపోవడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడాల్సిన కృష్ణలంక సీఐ నాగరాజు, పోలీస్ యూనిఫాంలో రౌడీలా ప్రవర్తించడం తీవ్రంగా ఖండించదగినదన్నారు. కొంతమంది నేరగాళ్లకు అతను సింహస్వప్నం కావచ్చు కానీ, ఈ విషయంలో మాత్రం చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని నిజమైన రౌడీ తరహాలోనే వ్యవహరించారని, ఆయన ప్రవర్తించిన తీరు ఏమాత్రం సరైన విధానం కాదని మంద కృష్ణ మాదిగ విమర్శించారు. ఏ ప్రభుత్వంలోనైనా సరే, పోలీసులు ఇలా చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తే ఆ తప్పు నేరుగా ప్రభుత్వంపైనే పడుతుందని, ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతింటుందని ఆయన గుర్తుచేశారు. అయితే ఈ తీవ్రమైన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించి, వెంటనే సిట్ వేయడం హర్షించదగ్గ పరిణామమన్నారు. మరోవైపు, తమ కష్టకాలంలో మా కుటుంబాన్ని పరామర్శించడానికి, ధైర్యం చెప్పడానికి స్వయంగా విచ్చేసిన ఎమ్మార్పీఎస్ నేత మంద కృష్ణ మాదిగ రాక తమకు ఎంతో సంతోషాన్ని, ధైర్యాన్ని ఇచ్చిందని సాయికృష్ణ కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఇంటింటికీ అర్హులైన లబ్దిదారులకు పెన్షన్లు అందజేత

సత్తెనపల్లి, జూలై 1, ప్రభాతవార్త: ఇంటి ఇంటికి వెళ్లి వృద్ధులకు దివ్యాంగులకు అర్హులైన లబ్ధిదారులకు సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పెన్షన్లు పంపిణీ చేశారు. సత్తెనపల్లి నియోజకవర్గం లో ఉదయాన్నే ప్రారంభమైన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ లు అందిస్తున్నాం పెద్దఎత్తున ప్రజలకు సంక్షేమం అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్.. ప్రజలకు అభివృద్ధి తో కూడిన సూపరి పాలన అందిస్తున్నామని తెలిపారు. పేదల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ద్వారా లక్షలాది మంది నిరుపేదలకు ఆర్థిక భరోసా లభిస్తుందన్నారు., నిరుపేదల సంక్షేమమే ధ్యేయమని తెలపిఆరు. ప్రతి నెలా 1వ తేదీనే లబ్ధిదారుల ఇళ్ల వద్దకే పెన్షన్ల పంపిణీ జరుగుతోందని తెలిపారు. ఏపీలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ నిరుపేదల కోసం రూ.4 వేల పెన్షన్‌ను అందిస్తున్న కూటమి ప్రభుత్వం.పెన్షన్ల పంపిణీ విధానంలో దేశానికే ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం నిలుస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## సర్.. ప్రక్రియపై గ్రామస్థులకు అవగాహన: ఎమ్మెల్యే 'కన్నా'

సత్తెనపల్లి, జూలై 1, ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణం 35,52 వ బూత్ లు మరియు ముప్పాళ్ల మండలం తొండపి గ్రామం 269వ బూత్ నందు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్)ప్రక్రియ పర్యవేక్షణ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ విధివిధానాలు, బాధ్యతలు, అమలు ప్రక్రియపై సవివరంగా వివరించి అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు చేపట్టాల్సిన కార్యాచరణ, ఎన్నికల సన్నద్ధత, ఓటరు జాబితాల నిర్వహణ, క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన కార్యక్రమాలపై కన్నా గారు అవగాహన కల్పించారు. ఈ ప్రక్రియ లో బీఎల్ఏలకు స్పష్టమైన, ఖచ్చితమైన మార్గదర్శకాలు అందించారు. ప్రతి బూత్‌లో 100 శాతం కవరేజీ లక్ష్యంగా పనిచేయాలని కన్నా సూచించారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ఉన్న వారందరి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, లోపాలను సవరించుకోవాలని ఆదేశించారు. ప్రతి బీఎల్ఏ తమ బూత్ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి, ఫారం6, ఫారం7, ఫారం8 ద్వారా కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి ఓట్ల తొలగింపు, చిరునామా మార్పులు, డూప్లికేట్ ఓటర్ల గుర్తింపు వంటి పనులు పూర్తి చేయాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి బూత్‌లో కనీసం 95 మంది ఓటర్ల ఫోటోలు, మొబైల్ నంబర్లు, ఆధార్ లింక్ కొత్తవి ఉండేట్లు చూసుకోవాలి. 1819 ఏళ్ల యువతను గుర్తించి, కనీసం 2,500 మందిని అదనంగా నమోదు చేయాలి. ప్రస్తుతం ఉన్న మరణించిన ఓటర్ల వివరాలను ధృవీకరించి తొలగింపు చర్యలు చేపట్టాలి. ప్రతి బీఎల్ఏ వారానికి కనీసం నాలుగు రోజులు ఫీల్డ్‌లో ఉంటూ డైరీ నిర్వహించాలి. ప్రతిరోజు సాయంత్రం 6 గంటల లోగా నియోజకవర్గ కార్యాలయానికి నివేదిక సమర్పించాలి. ఓటర్ల సమస్యలు (పేరు, వయస్సు, చిరునామా తప్పులు) 72 గంటల్లో పరిష్కరించి, ఎన్నికల అధికారులకు అప్‌లోడ్ చేయాలి. ఈ స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో ఓటర్ల నమోదుకు దోహదపడాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే 'కన్నా'



సత్తెనపల్లి,జూలై 1, ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణంలో చింతాడ వివాహ వేడుకకు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ హాజరై నూతన వధువును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సుందర్‌రావుకు కన్నా పరామర్శ

సత్తెనపల్లి,జూలై 1, ప్రభాతవార్త: సత్తెనపల్లి నియోజకవర్గం ముప్పాళ్ల మండలం తొండపి గ్రామం నందు బద్దుల సుందర్ రావు ప్రమాదవశాస్తూ గాయపడిన విషయం విదితమే. విషయం తెలుసుకుని ఎమ్మెల్యే కన్నా ఆయన స్వగృహం వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో పరామర్శించారు.



## ఉదయాన్నే పెన్షన్లు పంపిణీ



సత్తెనపల్లి,జూలై 1, ప్రభాతవార్త: సత్తెనపల్లి శాసన సభ్యుడు కన్నా లక్ష్మీనారాయణ ఆదేశాల తో సత్తెనపల్లి మున్సిపాల్టీ 24 వార్డ్ 62 వ బూత్ లో భరోసా ఫెన్సషన్స్ పంపిణీ చేయడం జరిగింది. ని కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జీ మాజీ రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాసరావు వార్డ్ అధ్యక్షులు పనిదేరపు నరసింహరావు టౌన్ క్లస్టర్ 2 జింకా వెంకట నాగ లోకేశ్వరరావు తుళ్ళూరు మోహన్ బాబు గుంటి ప్రసాద్ కొత్త సత్యనారాయణ సముద్రాల నరసింహరావు దేవతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## ఓటర్ల జాబితా సవరణలపై అవగాహన

సత్తెనపల్లి,జూలై 1, ప్రభాతవార్త: సత్తెనపల్లి మండలం లోని 15వ యూనిట్ పరిధిలో పెదమక్కెన, గర్నెపూడి గ్రామాలలోని బి యల్ ్ఒ లు, మరియు బి ఎల్ ఏ ల తో సమావేశాన్ని ఏర్పాటు చేసి బి ఎల్ ్ఒ లకు బి ఎల్ ఏ లకు సంబంధించిన సమస్యలను నివృత్తి చేసి అర్హువులకు ఓటు హక్కు ఉండే విధంగా అనర్హవుళ్ళను, చనిపోయిన వారిని గుర్తించి ఓటర్ లిస్ట్ నుండి వారిని తొలగించేవిధంగా, పారదర్శకంగా ఓటరలిస్ట్ వచ్చేవిధంగా, ఇప్పటివరకు మీ అందరి సహకారం తో 68 పూర్తిచేసుకొని మిగిలిన 32 ఈ నెల 14వ తేదీ లోపు ఈ కార్యక్రమం పూర్తిచేయాలనీ, 18సం. నిండిన ప్రతిఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని, 15వ యూనిట్ ఇంచార్జి కోమటినేని శ్రీనివాసరావు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో 23,24,25,26,27 బూత్ ఇంచార్జిలు టి. సాంబశివరావు, ఎమ్. సాంబశివరావు, ఎమ్. లింగయ్య, ఎమ్. రాజేష్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.



## బ్రిడ్జి నుంచి కాలువలోకి దూసుకెళ్లిన బైక్.. వ్యక్తి పరిస్థితి విషమం



ఎడ్లపాడు,జూలై 1, ప్రభాతవార్త: ఎడ్లపాడు మండలం లింగారావుపాలెం మైదవోలు మార్గంలో ఉన్న బ్రిడ్జి వద్ద ప్రమాదం జరిగింది. గుంటూరు వైపు నుంచి వస్తున్న ద్విచక్ర వాహనదారుడు మలుపును సరిగ్గా గమనించక బైక్‌తో సహా నేరుగా కాలువలోకి దూసుకెళ్లాడు. ఈ ప్రమాదంలో ఆ వ్యక్తి తలకు బలమైన గాయం కావడంతో పరిస్థితి అత్యంత విషమంగా మారింది. సమాచారం అందుకున్న వెంటనే 108 సిబ్బంది (ఈఎమ్‌టీ ప్రసాద్, పైలట్ నరేష్) ఘటనా స్థలానికి చేరుకుని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితుడిని బయటకు తీసి చిలకలూరిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అతడిని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి (బిబిబీ) తరలిస్తున్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ప్రజల జీవితాల్లో భరోసా నింపుతున్నాయి

తాడేపల్లి, జూలై 1, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుదు నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం పేదలు, నిరుపేదలు, వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, క్యాన్సర్ బాధితులు, మంచాన పడిన రోగులు తదితర బలహీన వర్గాల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను ప్రతి నెల ఒకటో తేదీన ఇంటి వద్దకే అందజేస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు గుత్తికొండ ధనుంజయరావు పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గంలోని 10వ క్లస్టర్ పరిధిలోని 17, 18, 19, 20, 24 8వ వార్డుల ఆంజనేయ కాలనీలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో గుత్తికొండ ధనుంజయ రవు పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ప్రభుత్వం వృద్ధులు, వితంతువులు, చేనేత, గీత కార్మికులు తదితర అర్హులకు నెలకు రూ.4,000, వికలాంగులకు రూ.6,000, పూర్తి వైకల్యం, కొన్ని దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి రూ.10,000, ప్రత్యేక అర్హత కలిగిన కొంతమంది లబ్ధిదారులకు రూ.15,000 వరకు పింఛన్లు అందిస్తూ వారి జీవితాలకు అండగా నిలుస్తోందన్నారు. జూలై 2026 నెలలో రాష్ట్రవ్యాప్తంగా 62,19,648 మంది లబ్ధిదారులకు రూ.2,711.79 కోట్ల ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ప్రభుత్వం విడుదల చేసింది. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు పింఛన్ల రూపంలో మొత్తం రూ.68,598.44 కోట్లను లబ్ధిదారులకు అందించినట్లు అనే వివరించారు.. ఈ పంపిణీ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బట్టు సదానంద శాస్త్రి, బట్టు రమేష్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఇన్నోవేటివ్ బ్రెయిన్ హెల్త్ చెకప్ ను అందుబాటులోకి తీసుకువచ్చిన లలిత పివీఎస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్

గుంటూరు జులై 1, ప్రభాతవార్త :లలిత పివీఎస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ గుంటూరు లలితా వెల్ నెస్ క్లినిక్ ఇన్నోవేటివ్ బ్రెయిన్ హెల్త్ చెకప్ ను అందుబాటులోకి తీసుకొచ్చారు. వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స చేయడం కంటే, ముందుగానే ప్రమాద కారణాలను గుర్తించి నివారించడమే ఈ క్లినిక్ ముఖ్య ఉద్దేశం. జూలై నెలను ప్రపంచవ్యాప్తంగా బ్రెయిన్ హెల్త్ అవేర్నెస్ మాసంగా జరుపుతారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాలు ప్రకారం ప్రతి ముగ్గురిలో ఒకరికి వారి జీవితకాలంలో ఏదో ఒక నాడి సంబంధిత వ్యాధితో బాధపడతారు. మెదడు సంబంధిత వ్యాధులు ప్రపంచవ్యాప్తంగా అంగవైకల్యానికి ప్రధాన కారణంగా నిలుస్తాయి. బ్రెయిన్ స్ట్రోక్, డిమాండ్షియా, మైగ్రేన్, ఏపీ ఎస్పీ, పార్కినర్స్ వ్యాధి, నరాల బలహీనత నిద్ర సమస్యలు ఆందోళన డిప్రెషన్ వంటి అనేక సమస్యలను ముందస్తు పరీక్షలు జీవనశైలి మార్పులు సరైన వైద్య సలహాలతో



గణనీయంగా నివారించవచ్చు అని అన్నారు. మిలీ హిసరీట్య , జీవనశైలిని ర ర్శీలించ్చ వార్కి తగిన ఆరోగ్గ రరీక్షల కేజీనిసూచ్చస్తతరు. ప్రెయిన్హెల్తచెకప్ లో ప్రరి నింగ్ఎంఆర్ఐ ప్రెయిన్, కాట రోటిడ్ డారర్ని రరీక్షలు, మెమరీ టెస్,ట్యాబి పి, షుగ్రు వుంటి ర్స్ ఫ్యకర్ట్యె ప్రరి నింగ్ తోటు మలీట్యడిపినని రీ టుం సలహాలతోకూడినపూర్తమెదడు ఆరోగ్గ రరీక్షచేయబడును,అదనుంగా గుండె ఆరోగ్గం , మధుమేహుం, అధిక రకపోత టు, పురుషులుమర్యుమహిళలకు ప్రరత్యట క కాట నె ర్ ప్రరి నింగ్, గాటస్ట్రప్ట్యలివర్ ఆరోగ్గ రరీక్షలు, మహిళల సమప్రగ్ ఆరోగ్గ రరీక్షలు, మాసర్త్య హెల్త చెకప్, ఎగికూటటివ్హెల్తచెకప్ వుంటి అనేక ప్రరత్యట కేజీలు అందుబాటులో ఉన్నాయి.ఈ మెడిన్ జనరల్ సరరీ నిపుణులు, డైటిషియన్, కోచ్, ఫిజియోథెరపిస్, ట్యకినిని కల్ ఫ్యరమిస్, ట్యమెడికల్ రషల్ వరిరతోని కూడిన బహుళ విభాగాల నిపుణుల బదుం ప్రరతి వటకినిత సమప్రగ్గారర్శీలించ్చ అవసరమైన రరీక్షలను సూచ్చస్తతరు. రరీక్షల అనుంతరుం ఆహారుం, వాట యాముం, జీవనశైలి మారు లు, ముందుల వినియోగ్, వాట ధి నివారణ, తదురర్ చ్చకితె లపై వటకిగ్గత సలహాలుఅందజేస్తతరు.ఈ వెల్నెస్ కిని ప్రరత్యట కత ఏమిటుంటే, అవసరమైన అని మెడికల్ మర్యు సర్కిల్స్ప్ షాలిటల వైదుట ల సుంప్రరదుంపులు సుంబుంధిత వెల్నెస్ట కేజీలోనే అందుబాటులో ఉంటాయి. దుంతో రోగలకు ఒకే చోట సమప్రగ్ వైదట సేవలు లభస్తతయి.లలితా వెల్నెస్ వారుంలో ఏడు రోజులూ ఉదయుం 8.00 గంటలు నుండి సాయంత్రం 4.00 గంటల వరకు సేవలు అందుబాటులో ఉంటాయి. ఈ వెల్ నెస్ క్లినిక్ ను లలిత గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ పివి రాఘవ శర్మ అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఈఓ డాక్టర్ పి అనురాగ్, డైరెక్టర్లు డాక్టర్ పి విజయ, డాక్టర్ బి స్రవంతి, డాక్టర్ పి నరేష్, డాక్టర్ జి,సిరి చందన, డిఎన్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, విభాగ పతి డాక్టర్ ఎస్ ఉమా శంకర్, డాక్టర్ ఎం ప్రదీప్, డాక్టర్ యు వీరమ్మ, డాక్టర్ ఎన్ వి శివరామకృష్ణ, డాక్టర్ ఆనంద్, డాక్టర్ వివి సత్యనారాయణ, డాక్టర్ జయదీప్, డాక్టర్ చైతన్య శివ, డాక్టర్ ఎస్ అనిల్, డాక్టర్ స్వాతి, డాక్టర్ సుష్మ,డాక్టర్ సుప్రజా డాక్టర్ శ్వేత, డాక్టర్ భువనతో పాటు ఇతర వైద్యులు అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

## శోభితం అవార్డుల ఫంక్షన్ లో మెరిసిన మంగళగిరి రోటరీ క్లబ్

మంగళగిరి, జూలై 1, ప్రభాతవార్త : మంగళగిరి రోటరీ క్లబ్ 20252026 సంవత్సరకాలంలో వైవిధ్య సేవాకార్యక్రమాలకు గాను రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3150 పరిధిలో జరిగిన'శోభితం' అవార్డుల ఫంక్షన్ లో ఏకంగా 18 అవార్డులు, ఒక ప్రశంసాపత్రం కైవసం చేసుకుంది. ఈ మేరకు బుధవారం సాయంత్రం స్థానిక వీజే జూనియర్ కళాశాలలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంగళగిరి రోటరీ క్లబ్ తాజా మాజీ ప్రెసిడెంట్ ప్రెగడ రాజశేఖర్, ప్రెసిడెంట్ నిరంజన్ గుప్తా పారేపల్లి, కార్యదర్శి వడ్లమూడి శ్రీనివాసరావు, చార్టర్ ప్రెసిడెంట్ అనిల్ చక్రవర్తి ఇసునూరు, పూర్వ కార్యదర్శి అందె మురళీమోహనరావు, రొటేరియన్ జొన్నాదుల బిక్షారావు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా మంగళగిరి రోటరీ క్లబ్ తాజా మాజీ అధ్యక్షుడు ప్రెగడ రాజశేఖర్ మాట్లాడుతూ



2025. 2026 రోటరీ సంవత్సరం జూన్ 30న ముగిసిందని, ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ 3150లో ఉన్నటువంటి అన్ని రోటరీ క్లబ్ లు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అనేక రోటరీ సేవాకార్యక్రమాలకు గుర్తింపుగా హైదరాబాద్ లో మంగళవారం రాత్రి అవార్డ్స్ నైట్ కార్యక్రమం జరిగిందని పేర్కొన్నారు. రోటరీ డిస్ట్రిక్ట్ 3150లో ఉన్నటువంటి అనేక రోటరీ క్లబ్ లతో పోటీ పడి మన మంగళగిరి రోటరీ క్లబ్ 18 అవార్డులు, ప్రశంసాపత్రాన్ని అందుకున్నట్లు చెప్పారు.ప్రధానంగా అమరావతి రీజియన్ లో మన మంగళగిరి రోటరీ క్లబ్ ఉత్తమ క్లబ్ గా స్వర్ణం, వ్యక్తిగతంగా డిస్ట్రిక్ట్ 3150 పరిధిలో బెస్ట్ సెక్రటరీగా నిరంజన్ గుప్తా పారేపల్లికి కాంస్యం, అవుట్ స్టాండింగ్ రొటేరియన్ గా అనిల్ చక్రవర్తి ఇసునూరు, ఉత్తమ ప్రశంస అవార్డు గాజుల శ్రీనివాసరావు అందుకున్నారని రాజశేఖర్ తెలిపారు. ఇంతటి గుర్తింపునకు కారణం మన మంగళగిరి రోటరీ క్లబ్ పుట్టుకలోనే ఒక అద్భుతం 2019లో అనిల్ చక్రవర్తి దీక్షాదక్షతలు గల నాయకుని సమక్షంలో ఈ రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి పురుడు పోసుకుందన్నారు. మంగళగిరి రోటరీ క్లబ్ లో ఉన్నటువంటి ప్రతి రొటేరియన్ కూడా అనిల్ చక్రవర్తి సారథ్యంలో సమన్వయంతో పనిచేయడంతో ఈ రోజున మనం ఇన్ని అవార్డులు అందుకోగలిగామన్నారు. మంగళగిరి రోటరీ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ అనిల్ చక్రవర్తి మాట్లాడుతూ తన చేతితో ఎప్పుడైనా తిరిగా రాయలేను అనుకున్నటువంటి చేయి కోల్పోయిన దివ్యాంగుడు మంగళగిరి రోటరీ క్లబ్ ఇచ్చిన కృత్రిమ చేతితో మళ్లీ పరీక్ష రాసి పాసవ్వడం, మళ్లీ తాను నడవలేను అనుకున్న వ్యక్తి మనమిచ్చిన కృత్రిమ కాళ్లతో మళ్లీ నడవడం... ఇట్లాంటివి తమకు ఇలాంటివి మంచి అవార్డ్స్ అని చెబుతూ.. ఈ రోజు మంగళగిరి రోటరీ క్లబ్ సాధించినటువంటి 18 అవార్డులు తమకు అదనపు ఆనందాన్నిచ్చాయన్నారు.

## ఎస్ఆర్ఎం ప్రొఫెసర్లకు కేంద్ర పరిశోధక ప్రాజెక్టులు
### మొత్తం 24 మందికి రూ.13.71 కోట్లు మంజూరు

మంగళగిరి, జూన్ 1, ప్రభాతవార్త: వివిధ రంగాల్లో నూతన పరిశోధనలపై ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రొఫెసర్లు దృష్టి సారించారు. దేశ రక్షణ, మానవ ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన పలు పరిశోధనల్లో వీరు తమ ప్రతిభను చూపుతున్నారు. వీరి పరిశోధనా పటిమను గుర్తించిన పలు కేంద్ర ప్రభుత్వ పరిశోధనా రంగ సంస్థలు మొత్తం 24 మంది ఎస్ ఆర్ ఎం ప్రొఫెసర్లకు ఈ ఏడాది రూ.13.71 కోట్ల విలువైన పరిశోధక ప్రాజెక్టులను మంజూరు చేశాయి. జనవరి నుంచి ఇప్పటి



వరకూ అందిన రీసెర్చ్ ప్రతిపాదలను పరిశీలించిన కేంద్ర పరిశోధనా రంగ సంస్థలు వచ్చే రెండేళ్ల వ్యవధిలో రీసెర్చ్ ను పూర్తి చేసి నివేదికను అందజేయాలని ప్రొఫెసర్లకు సూచించాయి.

ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రొఫెసర్లు డాక్టర్ సుదర్శన్ గోవిందరాజన్, డాక్టర్ పార్ధసారథి, డాక్టర్ చిరంజీవి, డాక్టర్ పవన్కుమార్, డాక్టర్ బరున్కుమార్ బర్మన్, డాక్టర్ ఉత్తమ్కుమార్, డాక్టర్ మంగళంపల్లి కిరణ్, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ కృష్ణప్రసాద్, డాక్టర్ సుజిత్ కల్లూరి, డాక్టర్ సీమారాణి, డాక్టర్ కోరుపల్లి చిరంజీవి, డాక్టర్ యంగళరావు, డాక్టర్ ప్రతీక్ గుప్తాతో పాటు డాక్టర్ సుదేష్ణ, డాక్టర్ కౌశిక్ సహ, డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ వెంకట రమేష్. డాక్టర్ దేబజ్యోతి కుందు, డాక్టర్ రంగభాష్యం, డాక్టర్ మనాబ్ కుందు, డాక్టర్ రామ్ బరా వర్మ, డాక్టర్ కమలేష్ సహ, డాక్టర్ సురేందర్ కౌర్, డాక్టర్ సోని వాద్వాలు కేంద్ర పరిశోధక ప్రాజెక్టులు అందుకున్న వారిలో ఉన్నారు. వీరందరికీ పరిశోధనల నిమిత్తమ్ కేంద్రం రూ.13.71 కోట్లను మంజూరు చేసింది. కేంద్ర ప్రభుత్వంలో ప్రతిష్టాత్మకంగా భావించే అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఏఎన్ఆర్ఎఫ్), డీఆర్డీవో, ఐసీఎంఆర్, డీఎస్టీ, డీబీటీ వంటి కేంద్ర సంస్థలు ఈ గ్రాంట్లను విడుదల చేశాయి. రాష్ట్రంలోని ఒకే యూనివర్సిటీకి ఈ స్థాయిలో పరిశోధక ప్రాజెక్టులు మంజూరు కావడం విశేషం.

**ప్రొఫెసర్లకు ప్రత్యేక ప్రశంసలు**

యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య సతీష్ కుమార్, రీసెర్చ్ డీన్ డాక్టర్ రంజిత్ థాపా, రిజిస్ట్రార్ డాక్టర్ వినాయక్ కల్లూరిలు గ్రాంట్లు అందుకున్న ప్రొఫెసర్లను ప్రత్యేకంగా అభినందించారు. మంగళవారం రాత్రి హాయ్ ల్యాండ్ లో వీరందరికీ ప్రత్యేకంగా విందు ఏర్పాటు చేసి వారి పరిశోధనా రంగ కృషిని ప్రశంసించారు. పరిశోధనలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, మెటీరియల్ కొనుగోలు విషయంలో పూర్తిగా సహకారం అందిస్తామని వైస్ ఛాన్సలర్ ఆచార్య సతీష్ కుమార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీన్లు డాక్టర్ సీవీ టామి, డాక్టర్ విష్ణుపథ్ తదితరులు పాల్గొన్నారు.

# శత్రుత్వాన్ని సాగనంపండి




**న్యూఢిల్లీ/ ఇస్లామాబాద్, జులై 1:** భారత్ - పాకిస్థాన్‌ల మధ్య పహల్గాం ఉగ్రదాడితో మొదలైన అగ్ని జ్వాలలు ఇంకా రగులుతూనే ఉన్నాయి. ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా 'ఆపరేషన్ సిందూర్' చేపట్టడంతోపాటు సింధు జలాల ఒప్పందాన్ని సైతం భారత్ నిలిపివేసింది. ఆపరేషన్ సిందూర్ జరిగి సంవత్సరం పూర్తయింది. అగ్ని జ్వాలలు ఇంకా రగులుతూనే ఉన్నాయి. అయితే ఇప్పటికైనా ఇరు దేశాల మధ్య శాంతి నెలకొల్పే ప్రయత్నం చేయాలని ప్రముఖులు కోరుకుంటున్నారు.

ఈ మేరకు భారత్ - పాకిస్థాన్‌కు చెందిన 117 మంది ప్రముఖులు ప్రధాని మోడీ, షెహబాజ్ షరీఫ్‌లకు బహిరంగ లేఖ రాశారు. ఇరు దేశాల మధ్య పూర్తి స్థాయిలో దౌత్య సంబంధాలు పునరుద్ధరించాలని కోరారు. ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలతో కోట్లాది మంది యువత అవకాశాలు, అభివృద్ధి, భవిష్యత్ దెబ్బతింటోందని వారు లేఖలో పేర్కొన్నారు. ఇప్పటికైనా శత్రుత్వానికి ముగింపు పలికి ఇరు దేశాల మధ్య శాంతి నెలకొల్పే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ లేఖను సెంటర్ ఫర్ పీస్ అండ్ ప్రోగ్రెస్ విడుదల చేసింది. దీనిపై భారత్‌కు చెందిన 61 మంది, పాకిస్థాన్‌కు చెందిన 56 మంది ప్రముఖులు సంతకాలుచేశారు. ఏ రాజకీయ పార్టీకి తాము మద్దతు తెలపడం లేదని, దాదాపు 200 కోట్లమంది ప్రజల సంక్షేమం, భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని కోరుతున్నట్లు ఆ లేఖలో పేర్కొన్నారు. భారత్ తరఫున సంతకాలు చేసిన ప్రముఖుల్లో నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూఖ్ అబ్దుల్లా, పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ, కశ్మీర్ మత, రాజకీయ నాయకుడు మిర్వైజ్ ఉమర్ ఫరూఖ్, ఆర్జేడీ రాజ్యసభ సభ్యుడు మనోజ్ ఝా, ఎజెయుపి నాయకుడు, టిఎంసి మాజీ మంత్రి హుమాయున్ కబీర్ ఉన్నారు. పాకిస్థాన్ తరఫున పాక్ మాజీ విదేశాంగ మంత్రి ఖుర్షీద్ మహ్మూద్ కసూరి, మాజీ దౌత్యవేత్త అష్రఫ్ జహంగీర్ ఖాజీ, పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీ సభ్యుడు ఇస్ఫన్యార్ భండారా, అణు భౌతిక శాస్త్రవేత్త, రచయిత పర్వేజ్ హుడ్‌భాయ్ తదితరులు ఉన్నారు. అంతేగాక ఆ లేఖలో పలు సూచనలు కూడా చేశారు. ఇరు దేశాల మధ్య పూర్తి స్థాయి దౌత్య సంబంధాలు పునరుద్ధరించాలి. న్యూఢిల్లీ, ఇస్లామాబాద్‌లో హైకమిషనర్లను తిరిగి నియమించాలి. సాధారణ వీసా సేవలు పునఃప్రారంభించాలి. వాణిజ్య విమానాల కోసం గగనతలాన్ని తిరిగి తెరవాలి. అట్టారి -వాఘా సరిహద్దును వాణిజ్యం, ప్రయాణాల కోసం మళ్లీ ప్రారంభించాలి. శ్రీనగర్- ముజఫరాబాద్ బస్సు సర్వీసును తిరిగి ప్రారంభించాలని ఇరు దేశాల ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.



## సప్తపదిలేకుండా హిందూ వివాహమే కాదు

### గుజరాత్ హైకోర్టు సంచలన తీర్పు

**అహ్మదాబాద్,జూలై 1:** హిందూ వివాహ వ్యవస్థ విశిష్టతను చాటిచెబుతూ గుజరాత్ హైకోర్టు ఒక చరిత్రాత్మక తీర్పును వెలువరించింది. హిందూ సంప్రదాయాల ప్రకారం సప్తపది (ఏడడుగులు) వంటి శాస్త్రోక్తమైన క్రతువులు నిర్వహించకుండా, కేవలం మ్యారేజ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ పొందినంత మాత్రాన ఆ పెళ్లి చట్టబద్ధంగా చెల్లుబాటు కాదని హైకోర్టు స్పష్టం చేసింది. హిందూ వివాహం అనేది కేవలం పాటలు, డ్యాన్స్‌లు, విందు వినోదాల కోసం జరుపుకునే వేడుక కాదని, వధూవరులు పవిత్రమైన అగ్ని సాక్షిగా ఏడు అడుగులు వేయడమే వివాహానికి ఆధ్యాత్మిక, సామాజిక, చట్టపరమైన హోదాను కల్పిస్తుందని జస్టిస్ ఇలేష్ వోరా, జస్టిస్ ఆర్.టి. వాచ్ఛానిలబెంచ్ తేల్చిచెప్పింది. యూకేలో నివసిస్తున్న కౌశల్ సోనార్ అనే వ్యక్తి అప్పీల్‌పై విచారణ జరుపుతూ కోర్టు ఈ తీర్పునిచ్చింది. అహ్మదాబాద్‌కు చెందిన ఒక మహిళ తన సంతకాలను మోసపూరితంగా సేకరించి మ్యారేజ్ సర్టిఫికేట్ పొందిందని, తమ మధ్య ఎలాంటి సంప్రదాయ వివాహ క్రతువులు జరగలేదని కౌశల్ కోర్టును ఆశ్రయించాడు. గతంలో ఫ్యామిలీ కోర్టు ఈ పిటిషన్‌ను తిరస్కరించగా, ఆయన హైకోర్టును ఆశ్రయించారు. విచారణలో సదరు మహిళ కూడా తమ మధ్య ఎలాంటి పెళ్లి ఆచారాలు జరగలేదని అంగీకరించింది. దీంతో, హిందూ వివాహ చట్టం ప్రకారం సప్తపది లేని వివాహం అసలు పెళ్లే కాదని స్పష్టం చేస్తూ, గతంలో ఫ్యామిలీ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేస్తూ ఆ పెళ్లి చెల్లదంటూ హైకోర్టు తీర్పునిచ్చింది.



## ట్రైలర్‌ను ఢీకొన్న బస్సు

### 8 మంది సజీవదహనం, 22మందికి తీవ్రగాయాలు

### రాజస్థాన్‌లో విషాదం

**జైపూర్, జులై 1:** రాజస్థాన్‌లోని దౌసా జిల్లాలో బుధవారం తెల్లవారుజామున ఢిల్లీ- ముంబై ఎక్స్‌ప్రెస్‌వేపై ఒక ప్రయాణికుల బస్సు ట్రైలర్‌ను ఢీకొట్టి మంటలు చెలరేగడంతో కనీసం ఎనిమిది మంది మృతి చెందగా, 20 మందికి పైగా గాయపడ్డారు. ఉత్తరాఖండ్‌లోని రిషికేశ్ నుండి మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు దాదాపు 37 మంది ప్రయాణికులతో ప్రయాణిస్తున్నబస్సులో తెల్లవారు జామున 3:30 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. ట్రైలర్‌ను ఢీకొట్టడానికి ముందే బస్సుపై డ్రైవర్ నియంత్రణ కోల్పోయినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తెలిసింది. ఈ ధాటికి భారీ మంటలు చెలరేగి, కొద్ది నిమిషాలకే వాహనాన్ని చుట్టుముట్టాయి, దీంతో పలువురు ప్రయాణికులు బస్సు లోపల చిక్కుకుపోయారు. ప్రత్యక్ష సాక్షుల ప్రకారం, ఆ సమయంలో చాలా మంది ప్రయాణికులు నిద్రపోతున్నారు, బస్సు వెనుక భాగంలో మొదట మంటలు చెలరేగడంతో భయాందోళనలు, గందరగోళం నెలకొన్నాయి. ప్రమాద తీవ్రతకు పై బెర్త్‌లలోని ప్రయాణికులు కిందపడిపోవడంతో వారికి తీవ్ర గాయాలైనట్లు సమాచారం. సమాచారం అందిన వెంటనే పోలీసులు, అత్యవసర బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని జిల్లా ఆసుపత్రికి తరలించగా, అక్కడ ఎనిమిదిమంది ప్రయాణికులు మరణించినట్లు వైద్యులు ప్రకటించారు. మరో 20మంది చికిత్స పొందుతుండగా, తీవ్రంగా గాయపడిన ఒక ప్రయాణికుడిని మెరుగైన చికిత్స కోసం జైపూర్‌కు తరలించారు.

## మంత్రివర్గప్రక్షాళనపై సిఎం విజయ్ ఫోకస్

### వివాదాలలో చిక్కిన ఇద్దరు మంత్రులకు ఉద్వాసనే



**చెన్నై,జూలై 1:** తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం ప్రభుత్వంలో భారీ ప్రక్షాళన జరగబోతోంది. ప్రభుత్వ ప్రతిష్టను కాపాడుకోవడంతో పాటు పాలనా వేగాన్ని పెంచేందుకు వీలుగా మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణకు సీఎం విజయ్ ముహూర్తం ఖరారు చేసినట్లు తెలుస్తోంది. తమిళనాడు నిబంధనల ప్రకారం ముఖ్యమంత్రితో కలిపి గరిష్టంగా 35 మందికి మాత్రమే మంత్రివర్గంలో చోటు ఉంటుంది. ప్రస్తుతం కేబినెట్‌లో అన్ని స్థానాలూ భర్తీ అయి ఉండటంతో కొత్తవారికి అవకాశం ఇవ్వాలంటే కొందరిపై వేటు వేయడం తప్పనిసరిగా మారింది. ముఖ్యంగా అన్నాడిఎంకే నుంచి టివికెలో చేరిన సీనియర్ నేతలకు సముచిత స్థానం కల్పించడం కోసమే సిఎం విజయ్ ఈ కసరత్తు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే ఇద్దరు వివాదాస్పద మంత్రులను కేబినెట్ నుంచి తప్పించడం ఖాయంగా కనిపిస్తోంది. ప్రస్తుత సమాచారం ప్రకారం తాంబరం ఎమ్మెల్యేగా గెలిచిన మంత్రి శరత్ కుమార్, సామాజిక సంక్షేమశాఖ మంత్రి జగదీశ్వరిలకు మంత్రిపదవులు ఊడటం దాదాపు ఖాయమైంది. ఐపిఎల్ మ్యాచ్ సందర్భంగా మంత్రి శరత్ కుమార్ వివాదాస్పద రీతిలో కనిపించిన ఒక వీడియో సోషల్ మీడియాలో హల్చల్ చేసింది. ఇది ప్రతిపక్షాలకు పెద్ద ఆయుధంగా మారడంతో పాటు ప్రభుత్వంపై విమర్శలకు దారితీసింది. ప్రముఖ రౌడీషీటర్ రాకెట్ రాజాతో మంత్రి జగదీశ్వరి దిగిన కొన్ని పాత ఫోటోలు ఇంటర్నెట్‌లో వైరల్ అయ్యాయి. దీనికి తోడు తోటి మంత్రి కీర్తనతో ఆమెకు ఉన్న తీవ్ర విభేదాలు పార్టీకి, ప్రభుత్వానికి తీవ్ర అప్రతిష్ట తెచ్చిపెట్టాయి. ఈ నేపథ్యంలో వీరిద్దరినీ సాగనంపడమే శ్రేయస్కరమని సిఎం విజయ్ భావిస్తున్నట్లు సమాచారం. తప్పించబోయే ఇద్దరి స్థానాల్లో అన్నాడిఎంకే నుంచి వచ్చిన సి.విజయభాస్కర్ వంటి సీనియర్లను రాబోయే ఉప ఎన్నికల్లోగెలిపించి మంత్రివర్గంలోకి తీసుకునే యోచనలో ముఖ్యమంత్రి ఉన్నారు. మిత్రపక్షాల నుంచి కూడా ఒత్తిడి పెరుగుతోంది. టివికె మిత్రపక్షమైన విసికె నేత వన్నియరసు శాఖను మార్చాలని, తమకు మరింత ప్రాధాన్యత ఉన్న కీలక శాఖను కేటాయించాలని ఆ పార్టీ డిమాండ్ చేస్తోంది. ఐయూఎంఎల్ మంత్రి షాజహాన్ పోర్ట్‌ఫోలియోపై కూడా ఒక ఖచ్చితమైన నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంది. అయితే ఈ మంత్రివర్గ ప్రక్షాళన తక్షణమే జరిగే అవకాశం లేదు. రాష్ట్రంలో మరికొన్ని నెలల్లో వివిధ అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఉప ఎన్నికల ఫలితాలు పూర్తిగా వెల్లడైన తర్వాతే, సమీకరణాలను బట్టి సీఎం విజయ్ తన కేబినెట్ పునర్వ్యవస్థీకరణపై అధికారిక నిర్ణయాన్ని ప్రకటిస్తారని టీవీకే సీనియర్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

## మరో 2 కొత్త హైవేలు

### రూ.14,115 కోట్లతో నిర్మాణం

### కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ, జులై 1:** దేశంలో రవాణా వ్యవస్థను మరింత బలోపేతం దిశగా కేంద్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా బుధవారం ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన నిర్వహించిన కేంద్ర ఆర్థిక వ్యవహారం మంత్రిత్వ కమిటీ జరిగిన కేబినెట్ భేటీలో రహదారులకు విస్తరణకు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ మేరకు దేశ వ్యాప్తంగా పలు జాతీయ రహదారుల ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.6,970 కోట్లతో ఢిల్లీలో 6 లేన్‌లతో 'ద్వారకా సొరంగం' నిర్మించాలని ప్రాజెక్టుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే (ఎన్‌హెచ్248బిబి)ను వసంత్ కుంజ్‌లోని నెల్సన్ మండేలా మార్గ్‌తో అనుసంధానించే 8.1 కిలో మీటర్ల మేర ఆరు లేన్ల రోడ్డు సొరంగ నిర్మాణం చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టును జాతీయ రహదారుల (ఒరిజినల్) ఎన్‌హెచ్(ఓ) పథకంలో భాగంగా హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ (హెచ్ఏఎం) కింద అభివృద్ధి చేయనున్నారు.

అలాగే ఉత్తర్‌ప్రదేశ్‌లో కాన్పూర్ నుంచి కబ్రాయ్ వరకు 4 లేన్ల యాక్సెస్ కంట్రోల్డ్ హైవే నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. దీనిని గ్రీన్‌ఫీల్డ్ హైవేగా నిర్మించనున్నారు. ఇందుకూ గానూ రూ.7,145 కోట్లతో కేటాయింపునకు ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తే దేశంలో రవాణా వ్యవస్థ మరింత బోలోపేతం అవుతుందని, ఇది దేశ ప్రగతికి కూడా దోహదపడుతుందని మంత్రి వర్గం పేర్కొంది.

## చోరీ సొమ్మును బాత్‌రూమ్‌లో దాచేవాళ్లం

### అయోధ్య విరాళాల చోరీ కేసులో నిందితుల వెల్లడి

**అయోధ్య,జూలై 1:** అయోధ్య రామ మందిరంలో విరాళాల చోరీ కేసు దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అరెస్టైన ఎనిమిది మంది నిందితుల్లో ఒకరైన అవినాశ్ శుక్లాను పోలీసులు విచారించారు. చోరీ చేసిన నగదును ముందుగా మరుగుదొడ్లలో దాచేవాళ్లమని, తర్వాత అవకాశం చూసుకుని బయటకు తరలించేవాళ్లమని చెప్పినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. విరాళాల లెక్కింపు ప్రక్రియలో ఆలయ ట్రస్టీ అనిల్ మిశ్రా కీలక పాత్ర పోషించేవారని కూడా అవినాశ్ చెప్పినట్లు తెలుస్తోంది. ఈ ఆరోపణలపై అధికారిక నిర్ధారణ ఇంకా వెలువడలేదు. దర్యాప్తు ప్రకారం విరాళాల లెక్కింపు గది తాళాల్లో ఒకటి రామశంకర్ అలియాస్ టిన్నూ యాదవ్ వద్ద ఉండేది. మరో తాళం బ్యాంకు సిబ్బంది వద్ద ఉండేదని నిందితుడు తెలిపాడు. పలువురు కలిసి పక్కా ప్రణాళికతో చోరీకి పాల్పడేవారని, ఒకరు నగదు తీస్తుండగా మిగిలినవారు అతడికి అడ్డుగా నిలిచేవారని వెల్లడించాడు. ఆలయ ప్రాంగణంలో ఎక్కడెక్కడ సిసి కెమెరాలు ఉన్నాయో తమకు ముందే తెలుసని, వాటికి కనిపించకుండా కదిలేవాళ్లమని కూడా నిందితుడు చెప్పినట్లు సమాచారం. సిసిటివి పర్యవేక్షణ ఉన్నప్పటికీ తమ కదలికలను ఎవరూ నిశితంగా గమనించలేదని పేర్కొన్నట్లు తెలుస్తోంది. చోరీ చేసిన సొమ్ముతో భూములు, ఇల్లు కొనుగోలు చేసినట్లు కూడా నిందితుడు అంగీకరించినట్లు పోలీసులు చెబుతున్నారు. దీంతో నిందితుల ఆస్తులు, బ్యాంకు లావాదేవీలపై దర్యాప్తు అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ కేసులో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం జూన్ 13న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసింది. అంతకుముందే జూన్ 5న అవినాశ్ శుక్లా ఇంటి నుంచి రూ.58 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు బయటపడింది. మిగిలిన మొత్తాన్ని జూన్ 5 నుంచి 8 మధ్య బ్యాంకు ఖాతాల ద్వారా తిరిగి చెల్లించినట్లు సమాచారం. దీంతో ఎఫ్ఐఆర్ నమోదు కాకముందే నిధుల రికవరీ ప్రక్రియ ప్రారంభమైనట్లు దర్యాప్తులో తేలింది.

**కుంభ్‌మేళానుంచే అయోధ్య విరాళాలచోరీ**

2025 మహా కుంభమేళా సమయంలో భక్తుల రద్దీ, విరాళాలు ప్రవాహాన్ని ఆసరాగా చేసుకుని భారీగా నిధులు పక్కదారి పట్టించినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ కుంభకోణంలో బావ, బావమరిది అయిన అనుకల్ప్ మిశ్రా, లవకుశ్ మిశ్రా కీలక సూత్రధారులుగా ఉన్నారని, నిధులను దారి మళ్లించడంలో వీరే ప్రధాన పాత్ర పోషించారని పోలీసులు ధృవీకరించారు. ఈ కేసుకు సంబంధించి మొత్తం ఎనిమిది మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి సుమారు రూ.79.85 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పర్యవేక్షణలో జరిగే నగదు లెక్కింపు ప్రక్రియలోని లొసుగులని ఆసరాగా చేసుకుని నిందితులు చేతివాటం ప్రదర్శించారు. సిసిటివి కెమెరాల కంటపడకుండా దుప్పట్లలో నగదును దాచి తరలించినట్లు విచారణలో వెల్లడైంది. నిందితులపై నేరపూరిత కుట్ర, నమ్మకద్రోహం వంటి పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ప్రధాన నిందితులైన అనుకల్ప్, లవకుశ్ దొంగిలించిన సొమ్ముతో ఫామ్‌హౌస్, రూ.65 లక్షల విలువైన ఇల్లు మరియు పలు ప్లాట్లను కొనుగోలు చేసినట్లు నిర్ధారణ అయింది. స్కార్పియో వంటి విలాసవంతమైన కారును కొనుగోలు చేసేందుకు కూడా సిద్ధమయ్యారు. వారి జీవనశైలిలో అకస్మాత్తుగా వచ్చిన మార్పులే పోలీసుల అనుమానాలకు కారణమయ్యాయి.

## సంక్షిప్త వార్తలు

### పాక్-అఫ్ఘాన్ సరిహద్దుల్లో తాలిబన్ల డ్రోన్ దాడులు



**కాబూల్,జూలై 1:** పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్‌ల మధ్య సరిహద్దు ఉద్రిక్తతలు మరింత తీవ్రరూపం దాల్చాయి. పాకిస్థాన్ భూభాగంపై ఆఫ్ఘనిస్థాన్ తాలిబన్ దళాలు డ్రోన్లతో దాడులు చేశాయి. పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్, ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సులలోని పలు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిగాయి. ఇవి ఇస్లామిక్ స్టేట్ ఖొరాసన్ (ఐసిస్‌కే) ఉగ్రవాద సంస్థ స్థావరాలని, వాటిని ధ్వంసం చేసేందుకే దాడులు చేశామని తాలిబన్ ప్రభుత్వం ప్రకటించింది. పాకిస్థాన్‌పై దాడులను తాలిబన్లు సమర్థించుకు న్నారు. ఆఫ్ఘనిస్థాన్‌లో పౌరులపై దాడులు, విద్రోహ చర్యలకు ఈ స్థావరాల నుంచి ప్రణాళికలు రచిస్తున్నారని ఆరోపించారు.

### ఎంపి మహువా మొయిత్రాపై కోడిగుడ్లతో దాడి

**కోల్‌కత్తా,జూలై 1:** పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటి నుంచి ఆ రాష్ట్రంలో రాజకీయ దాడులు జరుగుతూనే ఉన్నాయి. ప్రతిపక్ష టిఎంసి ముఖ్య నాయకులే లక్ష్యంగా ఈ దాడులు కొనసాగుతున్నాయి. ఇప్పటికే తృణమూల్ కాంగ్రెస్ ముఖ్య నాయకుడు అభిషేక్ బెనర్జీ పైనా, కొందరు మాజీ మంత్రులపైన భౌతిక దాడులు జరిగాయి. తాజాగా మహిళా ఎంపీపై మహువాపై దాడికి పాల్పడ్డారు. టిఎంపి ఎంపీ మహువా మొయిత్రా పశ్చిమ బెంగాల్‌లో పార్టీ కార్యకర్తలతో సమావేశంలో ఉండగా ఈ ఘటన చోటు చేసుకుంది.

### గ్యాంగ్‌రేప్ నిందితుల హోటళ్లు కూల్చివేత

**జైపూర్,జూలై 1:** రాజస్థాన్‌లో 13 యేళ్లబాలికపై సామూహిక అత్యాచారంచేసిన నిందితులకు సంబంధించిన నాలుగు హోటళ్లను అధికారులు కూల్చేశారు. రాజస్థాన్‌లోని, శ్రీగంగానగర్‌కు చెందిన పదమూడేళ్ల బాలిక జూన్ 18న కిడ్నాప్‌నకు గురైంది. బాలికను స్థానిక రిక్షా కార్మికుడు ఎత్తుకెళ్లి ఒక హోటల్ నిర్వాహకుడికి ఇచ్చేశాడు. ఆ హోటల్ ఓనర్ బాలికపై హోటల్‌లో అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం ఇతర హోటళ్లకు కూడా బాలికను తీసుకెళ్లాడు. నాలుగు హోటళ్లలో చిన్నారిపై అత్యాచారం, లైంగికదాడి జరిగింది. దాదాపు ఐదు రోజులపాటు బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డారు. వివిధ హోటళ్లలో మొత్తం 30 మంది వరకు ఈ దారుణానికి ఒడిగట్టారు.

### బోరుబావిలో పడిన చిన్నారి మృతి



**అంబాలా, జూలై 1:** హర్యానాలోని అంబాలా జిల్లాలో విషాదం చోటుచేసుకున్నది. బోరుబావిలో పడిన నాలుగేళ్ల బాలుడు మృతి చెందాడు. సుమారు 21 గంటల పాటు రెస్క్యూ ఆపరేషన్ జరిగింది. ఆ చిన్నారిని బయటకు తీసినా ఆ బాలుడు మృతిచెందినట్లు గుర్తిం చారు. సుమారు 220 అడుగుల లోతులో ఆ పిల్లోడు బోరుబావిలో చిక్కుకున్నాడు. బుధవారం తెల్లవారుజామున 3.40 నిమిషాలకు నిర్‌వాయిర్ సింగ్‌ను బోర్‌వెల్ నుంచి బయటకు తీశారు. మంగళ వారం ఉదయం నుంచి రెస్క్యూ ఆపరేషన్ జరిగింది.

### 'సింధుజలాలపై ఏకపక్ష నిర్ణయాలు భవిష్యత్తుకు ముప్పు'



**ఇస్లామాబాద్,జూలై 1:** సింధు నదీ జలాల ఒప్పందం విషయంలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవద్దని పాకిస్థాన్ భారత్‌ను హెచ్చరించింది. ప్రాంతీయ శాంతి, స్థిరత్వానికి ఈ ఒప్పందం అత్యంత కీలకమని, దీనిని ఉల్లంఘిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేసింది. ఇస్లామాబాద్‌లో నిర్వహించిన ఒక సదస్సులో పాక్ ఉప ప్రధాని ఇషాక్ దార్, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పిపిపి) అధ్యక్షుడు బిలావల్ భుట్టో జర్దారీ ఈ మేరకు వ్యాఖ్యానించారు. సింధు జలాల ఒప్పందం సక్రమంగా అమలు కాకపోతే, అంతర్జాతీయ వ్యవస్థల మనుగడే ప్రశ్నార్థకమవుతుందని వారు అభిప్రాయపడ్డారు.




## మగవాళ్లను చంపడం ఎలా..?

### మెట్రోరైల్‌లో మహిళ చదివిన పుస్తకంపై హాట్ చర్చలు

**న్యూఢిల్లీ,జూలై 1:** మెట్రో రైళ్లలో ప్రయాణించేటప్పుడు కొందరు ఫోన్లు చూస్తుంటే, మరి కొందరు పుస్తకాలు చదువుతూ కనిపిస్తుంటారు. అలాగే ఓ యువతి మెట్రోలో ఓ పుస్తకం చదువుతోంది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో ఒక రేంజ్‌లో హల్‌చల్ చేస్తోంది. ఆమె చేతిలో ఉన్న పుస్తకం పేరు మగాళ్లను చంపడం ఎలాఅని ఉండటమే ఇందుకు కారణం. ఆ టైటిల్ చూడగానే తోటి ప్రయాణికులతోపాటు నెటిజన్లు సైతం ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఎవరో తీసిన ఈ వీడియో కాస్తా ఇంటర్నెట్‌లో విపరీతంగా వైరల్ కావడంతో, ఇప్పటివరకు దీనికి ఏకంగా 19 మిలియన్లవ్యూస్, 4లక్షలకు పైగా లైకులు వచ్చాయి. ఈ వీడియో చూసిన నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. కొందరు దీన్ని కేవలం ఒక కామెడీగా తీసుకుంటే, మరి కొందరు మాత్రం ఇటీవలి కాలంలో సంచలనంసృష్టించిన సియాకేసుతో ముడిపెడుతూ తీవ్రమైన చర్చకు తెరలేపారు. ఆ మహిళ నిజంగానే ఆపుస్తకం లోపలఉన్న కంటెంట్‌ను చదువుతుందా లేక కేవలం కవర్ పేజీ మాత్రమే అలా ఉందా అనేది వీడియోలో స్పష్టంగా లేదు. కేవలం పుస్తకం టైటిల్‌ను బట్టే ఆమె ఆలోచనలను తప్పుపట్టలేమని, పాఠకుల దృష్టిని ఆకర్షించడానికి ఇలాంటి వివాదాస్పద టైటిళ్లు పెట్టడం సహజమేనని కొందరు అభిప్రాయపడుతున్నారు.

## పదవీవిరమణకు ఒక్కరోజు ముందు టీచర్ నియామక ఉత్తర్వు

### జార్ఖండ్‌లో ప్రభుత్వ జాప్యానికి కొలువును కోల్పోయిన టీచర్

**రాంచి,జూలై 1:** ప్రభుత్వ నియామక ప్రక్రియలో దొర్లే జాప్యానికి ఝార్ఖండ్‌లో ఉదంతమే నిదర్శనం. దశాబ్దాలుగా పారా టీచర్‌గా సేవలందించిన ఒక వ్యక్తికి, తన పదవీ విరమణకు కేవలం ఒక్కరోజు ముందు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా శాశ్వత నియామక పత్రంఅందింది. ఆ హోదాలో విధుల్లో చేరకుండానే ఆయన ఉద్యోగ విరమణ చేయాల్సిరావడం గమనార్హం. మ్హారా జిల్లాకు చెందిన నంద్ లాల్ రవాణీ (60) 2006 నుంచి పారా టీచర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. 2016లో ఆయన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)లో ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్ర ప్రభుత్వం 2023లో పారా టీచర్ల క్రమబద్ధీకరణ కోసం చేపట్టిన నియామక ప్రక్రియకు ఆయన దరఖాస్తు చేసుకోగా, అప్పటికి ఆయన వయసు 57 యేళ్లు. మూడేళ్ల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం, 2026 జూన్ 29న ఆయనకు శాశ్వత అసిస్టెంట్ టీచర్‌గా నియామక ఉత్తర్వులు అందాయి. సరిగ్గా మరుసటి రోజే (జూన్ 30న) ఆయన 60 యేళ్ల పూర్తి కావడంతో పదవీ విరమణ పొందారు. జూన్ 29న రాంచీలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ మొత్తం 1,042 మంది నూతన ఉపాధ్యాయులకు నియామక పత్రాలను అందజేశారు. రవాణీ సైతం ఇదే వేదికపై ముఖ్యమంత్రి నుంచి పత్రం అందుకున్నారు. ఇదే తరహాలో పాలము జిల్లాకు చెందిన నియుమ్ అన్సారీ అనే మరో ఉపాధ్యాయుడికి, ఆయన మే 31న పదవీ విరమణ చేసిన తర్వాత నియామక పత్రం అందడం గమనార్హం. ఈ ఉదంతంపై నంద్‌లాల్ రవాణీ స్పందిస్తూ, 2006 నుంచి విద్యాబోధన చేస్తున్నాను. శాశ్వత ఉద్యోగం కోసం ఎన్నో యేళ్లుగా ఎదురుచూశాను. సోమవారం నాడు నియామక పత్రం అందినా, మరుసటి రోజే పదవీ విరమణ చేయాల్సి రావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పారా టీచర్ల విషయంలో ప్రభుత్వం వయోపరిమితి సడలించినప్పటికీ, నియామక ప్రక్రియలో చోటుచేసుకున్న విపరీతమైన జాప్యం వల్లే ఈ అసాధారణ పరిస్థితి తలెత్తిందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## సంగీత దర్శకుడు ఇళయరాజాకు కోర్టు షాక్



**న్యూఢిల్లీ,జూలై 1:** సంగీత దర్శకుడు ఇళయరాజాకు న్యాయస్థానంలో భారీ షాక్ తగిలింది. ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సరిగమ ఇండియా లిమిటెడ్ సంస్థతో నడుస్తున్న కాపీరైట్ వివాదంలో ఢిల్లీ హైకోర్టు బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో ఇళయరాజాకు వ్యతిరేకంగా ఇచ్చిన మధ్యంతర స్టే (ఇంజంక్షన్ ఆర్డర్)ను ఎత్తివేయడానికి కోర్టు నిరాకరించింది. ఫలితంగా, ఆ 134 సినిమాల్లోని పాటలపై ఇళయరాజాకు ప్రస్తుతానికి ఎలాంటి హక్కులు ఉండవని స్పష్టమైంది. ఈ వివాదం మొత్తం 134 సినిమాలలోని సౌండ్ రికార్డింగ్‌లు, లిరిక్స్, మ్యూజికల్ వర్క్స్‌కు సంబంధించింది. ఇందులో ఇళయరాజా క్లాసిక్స్ అయిన అన్నకిలి, 16 వయతినిలే, కవిక్కుయిల్, భారతి, పల్లవి అను పల్లవి, ముల్లుమ్ మలరుమ్, రాజా పార్వై, నెట్రికన్, కల్యాణరామన్ వంటి ఎన్నో సూపర్ హిట్ చిత్రాలు ఉన్నాయి. ఈ సినిమాల మ్యూజిక్ రైట్స్, ఓనర్‌షిప్ తమదేనంటూ సరిగమ్మ సంస్థ కోర్టును ఆశ్రయించింది. తమకు తెలియకుండా ఇళయరాజా ఈ పాటలను వేరే ప్లాట్‌ఫారమ్‌లకు లైసెన్స్ ఇస్తున్నారని, యాజమాన్య హక్కులు క్లెయిమ్ చేస్తున్నారని ఆరోపించింది.

దీనిపై విచారణ జరిపిన జస్టిస్ తుషార్ రావు నేతృత్వంలోని సింగిల్ బెంచ్ గత ఫిబ్రవరి 13న ఇళయరాజాపై ఎక్స్‌పార్టీ మధ్యంతర స్టే విధించింది. ఈ ఆర్డర్ ప్రకారం సరిగమ కాపీరైట్ కలిగి ఉన్న పాటలను వాడటం, వేరొకరికి లైసెన్స్ ఇవ్వడం లేదా ఓనర్‌షిప్ క్లెయిమ్ చేయడం వంటివి ఇళయరాజా చేయకూడదు. ఈ స్టేను రద్దు చేయాలంటూ ఇళయరాజా దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు తాజాగా తిరస్కరించింది.

# కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలం

- శ్రీకాళహస్తి నియోజకవర్గస్థాయి టిడిపి కార్యకర్తల సమావేశంలో మంత్రి నారా లోకేష్



**రేణిగుంట, జూలై 1 ప్రభాతవార్త:** కార్యకర్తలే పార్టీకి బలమని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. తిరుపతి జిల్లా రేణిగుంట మండలం ఎల్లమంద్యం పంచాయతీ కొత్తపాలెం వద్ద జరిగిన శ్రీకాళహస్తి నియోజకవర్గ స్థాయి టిడిపి కార్యకర్తల సమావేశం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ అధ్యక్షతన బుధవారం వేడుకగా జరిగింది. సభా ప్రాంగణ పరిసరాలు పసుపు జెండాలతో పసుపు మయంగా మారిపోయాయి. పార్టీకి కష్టకాలంలో సేవలు చేసిన దాదాపు 200 మంది కార్యకర్తలకు ఉత్తమ కార్యకర్తలుగా నారా లోకేష్ వేదిక మీదగా మెమెంటోలు అందుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి నారా లోకేష్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలే పార్టీకి బలమని అన్నారు. తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలకు అన్యాయం జరగదన్నారు. ప్రతి కార్యకర్తకు సొంతింటి కల సహకారం చేస్తామన్నారు. పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు పేద ప్రజలకు చేసిన సేవలు అన్నిర్వచనీయమన్నారు. చిత్తూరు జిల్లా మహిళలు చదువుకోవడానికి తిరుపతిలో మహిళా యూనివర్సిటీ స్థాపించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రతిరోజు వేలాదిమంది భక్తులు దర్శించుకునే శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధి తిరుమల నందు నిత్యాన్నదాన పథకాన్ని ప్రారంభించారన్నారు. ఎన్టీఆర్ ఎలాగైతే ప్రజాసేవకు అంకితమయ్యారో అదేబాటలో ముఖ్యమంత్రి చంద్రబాబు పయనిస్తున్నారని, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న శ్రమజీవిగా అభివర్ణించారు. తెలుగుదేశం పార్టీ నియమ నిబద్ధత క్రమశిక్షణలకు నిజమైన చిరునామా అన్నారు. పార్టీ కార్యకర్తలంతా ఏకతాటిపై ఉండి ప్రతిపక్ష పార్టీలకు గుండెల్లో దడ పుట్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ కోఆర్డినేటర్ దామచర్ల సత్య, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు పనబాక లక్ష్మి, ఉభయ చిత్తూరు జిల్లాల గ్రంధాలయ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి, మార్కెటింగ్ చైర్మన్ చెంచయ్య నాయుడు, శ్రీకాళహస్తి సీనియర్ టిడిపి నాయకులు మునిరాజా నాయుడు, కాసారం రమేష్, తిరుపతి పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడు చెర్లోపల్లి సుబ్రహ్మణ్య రెడ్డి, రేణిగుంట మండల టిడిపి అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, రేణిగుంట పట్టణ టిడిపి అధ్యక్షుడు మహబూబ్ బాషా, సింగిల్ విండ్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, రేణిగుంట మండల టిడిపి సీనియర్ నాయకులు దేవర్ల రమణ, కన్నన్ రెడ్డి, ముచ్చెలి భాస్కర్ రెడ్డి, మునిస్వామి నాయుడు, జి.పాలెం టిడిపి సీనియర్ నాయకులు రాజశేఖర్‌రెడ్డి, మహిళా నాయకురాలు లూవీనా మేరీ, ఏర్పేడు టిడిపి సీనియర్ నాయకులు ధనుంజయులు నాయుడు, అడిషనల్ ఎస్పీ శ్రీలత, రూరల్ సీఐ మంజునాథరెడ్డి, ఏర్పేడు సీఐ శ్రీకాంత్, గాజులమండ్యం ఎస్ఐ హరీష తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్తు

- పారిశ్రామిక విద్యుత్ వినియోగదారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎండి శివశంకర్ లోతేటి



**తిరుపతి, జూలై 1 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీఎస్పీడిసిఎల్ పరిధిలో పరిశ్రమలకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేస్తున్నామని ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి తెలిపారు. పారిశ్రామిక విద్యుత్ సమస్యల పరిష్కారానికి సిఎండి శివశంకర్ బుధవారం పారిశ్రామిక వినియోగదారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా 5 మంది పారిశ్రామిక వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలపై ఫిర్యాదు, పరిశ్రమలకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేయాలని కోరారు. ఈ సందర్భంగా సిఎండి శివశంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పారిశ్రామిక విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలతో నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పరిశ్రమలకు విద్యుత్ సరఫరాలో ఎలువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ప్రాంతాల్లో సబ్‌స్టేషన్ల నిర్మాణానికి చర్యలు చేపట్టామని వివరించారు. అదేవిధంగా పారిశ్రామిక విద్యుత్ సర్వీసులకు అంతరాయం లేని విద్యుత్తును సరఫరా చేసేందుకు వీలుగా ప్రత్యేక ఫీడర్లను ఏర్పాటు చేశామన్నారు. పారిశ్రామిక విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని సంస్థ అధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా నుంచి ఆర్బిటల్ గ్లాస్ ఇండస్ట్రీ ప్రతినిధి కె.హరిబాబు మాట్లాడుతూ తమకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని తెలియజేశారు. ఈ అంశంపై అధికారులు స్పందిస్తూ సరఫరాలో అంతరాయాలను నిరోధించేందుకు వీలుగా లైన్ పెట్రోలింగ్ నిర్వహించి, లోటుపాట్లను సరిదిద్దుస్తామని తెలియజేశారు.

**స్మార్ట్ మీటర్ల ఏర్పాటు వేగవంతం:** ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో స్మార్ట్ మీటర్ల ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని ఆ సంస్థ సిఎండి శివశంకర్ అధికారులు, సిబ్బందికి సూచించారు. ఆ సంస్థ అధికారులతో బుధవారం సాయంత్రం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ సంస్థ పరిధిలో స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు ప్రాధాన్యత నిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వ విద్యుత్ సర్వీసులతోపాటు కొన్ని ఇతర కేటగిరీల సర్వీసులకు కూడా స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేశామని వివరించారు. స్మార్ట్ మీటర్ల పనులను మరింత వేగవంతం చేయాలని సంబంధిత అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) విభాగం ద్వారా వినియోగదారులకు మరింత మెరుగైన సేవలను అందించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని సిఎండి శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. విద్యుత్ బిల్లింగ్ ప్రక్రియలో పారదర్శకతను పెంపొందించడంతో పాటు ఆన్లైన్ చెల్లింపులను సరళతరం చేస్తున్నామని తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడే సందర్భంలో సమాచారాన్ని వినియోగదారులకు ముందుగానే తెలియజేసేందుకు వీలుగా మొబైల్ మిత్ర యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కె.గురవయ్య, కె.రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు జె.రమణా దేవి, ఆర్.పద్మ, ఎం.మురళి కుమార్, కె.ఆదిశేషయ్య, ఎన్.శోభా వాలెంటీనా, సిహెచ్ రామచంద్రరావు, కె.సంపత్ కుమార్, ఎస్.రమణ, పిఆర్ఓ తోట మధుసూదన తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరుని సేవలో లోకేష్



శ్రీకాళహస్తీశ్వరునికి దండం పెడుతున్న మంత్రి లోకేష్

**శ్రీకాళహస్తి, జూలై 1 ప్రభాతవార్త:** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బుధవారం శ్రీకాళహస్తీశ్వరునికి భక్తి శ్రద్ధలతో పూజలు జరుపుకున్నారు. ఆలయం వద్ద శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఘనస్వాగతం పలికారు. నారా లోకేష్ రాగా దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఇఓ బికె వెంకటేశు పర్యవేక్షణలో వేదపండితులతో మేళతాళాలతో స్వాగతం పలికారు. నారా లోకేష్ ఎంతో సంతోషంగా భక్తితో స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్నారు. ఆలయమర్యాదలతో దక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. ఏర్పాట్లును చైర్మన్ కొట్టె సాయిప్రసాద్, ఇఓ వెంకటేశు, ఎఇఓలు లోకేష్‌బాబు, విద్యాసాగర్‌రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు హరియాదవ్, పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్‌లు పర్యవేక్షించారు. మంత్రి లోకేష్‌కు స్వాగతం పలికిన వారిలో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, పట్టణ టిడిపి అధ్యక్షుడు విజయకుమార్ తదితరులున్నారు.

# కైలాసగిరి ఎకో పార్కు ప్రారంభం



టూరిజం ఎకో పార్కును ప్రారంభించిన ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టె సాయిప్రసాద్

**తొట్టంబేడు, జులై 1 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పట్టణానికి సమీపంలోని కైలాసగిరుల్లోని 50హెక్టార్లలో రూ.2 కోట్లతో రూపొందించిన 'ఎకో పార్కు'ను బుధవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్ వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. ఈ ఎకో పార్కులో ప్రకృతి సౌందర్య, అరుదైన సంపద, కుటుంబ వినోదంలతో మేళవించి రూపొందించారు. పిల్లలకు ఆటస్థలాలు, లోటస్ పాండ్, రైఫిల్ షూటింగ్, బోటింగ్ అర్చరి, వర్చువల్ రియాల్టి, కుటీర వనాలు, రాసి నక్షత్ర, నవగ్రహవనాలు, తులసి వనాలు, మీచ్ గార్డెన్ కెపిరియాలను ఏర్పాటు చేసారు.

ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టెసాయి ప్రసాద్, సత్యవేడు శాసనసభ్యుడు కోనేటి ఆదిమూలం అటవీశాఖ చీఫ్ కన్‌సర్వేటర్ వై.శ్రీనివాసులు రెడ్డి, తిరుపతి సర్కిల్ జిల్లా అటవీశాఖ అధికారి వి.సాయిబాబా, జిల్లా అధికారులు కుమారి బబిత, హారిక, కెవి.శ్రీకాంత్, రేంజ్ అధికారి, లోకేష్, బుజ్జిబాబు, సుబ్బరాయుడు, డెప్యూటీ రేంజ్ అధికారులు దేవరాజులు, ప్రవీణ్‌కుమార్, సుహాసిని, ఇతర అటవీ తదితరులు పాల్గొన్నారు.

## మావిగన్, అమరావతిల్లో ప్రజల మద్దతు ఎవరికి ఉందో

# ఎన్నికల్లో తేల్చుకుందాం


- అమరావతి ప్రాంతానికి వ్యతిరేకం కాదు, అక్కడి రైతులపై పూర్తి సానుభూతి ఉంది
- రాష్ట్రమంతా అభివృద్ధి జరగాలంటే విశాఖపట్నం ఎగ్జిక్యూటివ్ రాజధానిగా రావాల్సిందే
- వైసిపి అధ్యక్షుడు, మాజీ సిఎం వైఎస్ జగన్



**విజయవాడ, జులై 1 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే ఎన్నికలు మావిగన్ వర్సెస్ అమరావతి మధ్య జరుగుతాయని వైసిపి అధినేత మాజీ సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి కీలక వ్యాఖ్యలు చేసారు. మావిగన్ ప్రతిపాదనకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. మావిగన్‌కు మద్దతు ఇచ్చేవారంతా వైసిపికి ఓటు వేస్తారని చెప్పారు. ఈ రెండు రాజధానుల్లో ప్రజల మద్దతు దేనికి ఎక్కువగా ఉందో వచ్చే ఎన్నికల్లో తేలిపోతుందని అన్నారు. తాడేపల్లిలో జగన్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తాను అమరావతి ప్రాంతానికి వ్యతిరేకం కాదని, అక్కడి రైతులపై తనకు పూర్తి సానుభూతి ఉందని జగన్ స్పష్టం చేశారు. అవినీతికి ఆస్కారం లేకుండా రాష్ట్రమంతా అభివృద్ధి జరగాలంటే విశాఖపట్నం ఎగ్జిక్యూటివ్ రాజధానిగా రావాల్సిందేనని పునరుద్ఘాటించారు. తాము ప్రతిపాదించిన రాజధాని అంశానికే కట్టుబడి ఉన్నామని చెప్పారు. రాబోయే ఎన్నికలు మావిగన్ వర్సెస్ అమరావతిల మధ్యే జరుగుతాయని, ప్రజల మద్దతు ఎవరికి ఉందో అప్పుడే తేలిపోతుందని సవాల్ విసిరారు. తమ ప్రభుత్వ హయాంలో ప్రజా సంక్షేమం గురించి చర్చ జరిగితే, నేడు చంద్రబాబు పాలనలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు, కస్టోడియల్ మరణాలపై చర్చ జరగడం బాధాకరమని అన్నారు. ఈ ఘటనలో రాష్ట్ర పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు చెందిన అధికారులు ప్రమేయం ఉందన్న ఆరోపణలు ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేశాయని జగన్ అన్నారు. ఇలాంటి ఘటనలపై ప్రశ్నిస్తే, క్రిమినల్స్‌కు మద్దతు ఇస్తున్నారని ఎదురుదాడి చేయడం సరికాదన్నారు. సాయికృష్ణను మొదట రౌడీషీటర్‌గా పేర్కొన్న ప్రభుత్వం, ప్రజల ఆగ్రహం వ్యక్తమవడంతో యూటర్న్ తీసుకుని కుటుంబ సభ్యులను సచివాలయానికి పిలిపించుకుందని జగన్ విమర్శించారు. కుటుంబాలు, చిన్నారులతో కలిసి ప్రశాంతంగా గడిపే బీచ్‌లను కూడా ప్రభుత్వం వదలడం లేదు. బీచ్ షాక్స్ పేరుతో కొత్త మద్యం సంస్కృతికి తెరలేపుతోంది అంటూ వైసిపి అధినేత జగన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తాడేపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, కూటమి ప్రభుత్వ నిర్ణయాలు రాష్ట్ర సామాజిక వాతావరణాన్ని పూర్తిగా చెడగొట్టేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు, విదేశీ పెట్టుబడులు తీసుకురావడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పెట్టుబడులను ఆకర్షించే చేతగాని ఈ ప్రభుత్వం, కేవలం అవినీతి, దోపిడీ రాజకీయాలకే ప్రాధాన్యం ఇస్తోందని దుయ్యబట్టారు. 'రాష్ట్రానికి కొత్తగా విదేశీ పెట్టుబడులు రావడం లేదు కానీ, ఇక్కడ దోచుకున్న సొమ్ము మాత్రం విదేశాలకు వెళ్తోంది' అంటూ జగన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

**సర్ పేరుతో పెద్ద కుట్ర:** ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పేరుతో రాష్ట్రంలో పెద్ద కుట్ర జరుగుతోంది. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం పేదవాడి ఓటు హక్కునే కాలరాస్తున్నారు అంటూ వైసిపి అధినేత జగన్ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. టిడిపి శ్రేణులు ఒక ప్రత్యేక యాప్‌ను ఉపయోగించి ఓటర్ల జాబితాలో అక్రమంగా జోక్యం చేసుకుంటున్నాయని జగన్ ధ్వజమెత్తారు. తమకు అనుకూలమైన వారి ఓట్లను చేర్చుతూ, వ్యతిరేకంగా ఉన్న పేదల ఓట్లను తొలగిస్తున్నారని విమర్శించారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థను, ఎన్నికల విశ్వసనీయతను పూర్తిగా దెబ్బతీసే చర్యని జగన్ మండిపడ్డారు.

# తిరుమల సమాచారం



## జూన్‌లో గణనీయంగా పెరిగిన భక్తులు

- గత రెండేళ్ళకంటే ఈ ఏడాది అధికం
- 24.40 లక్షల మంది భక్తులు దర్శనం, రూ.125 కోట్లు హుండీ ఆదాయం

**తిరుమల, జులై 1 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని జూన్ నెలలో అత్యధికంగా 24.40లక్షల మందికి పైగా భక్తులు దర్శనం చేసుకున్నారు. భక్తుల సంఖ్యకు తగ్గట్లు తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకల రూపంలో హుండీకి రూ.125 కోట్లు ఆదాయం లభించింది. గత ఏడాది జూన్ నెల కంటే భక్తుల సంఖ్య 40వేల మంది అదనంగా దేవదేవుడిని దర్శనం చేసుకోవడం విశేషం. ముఖ్యంగా జూన్ నెలలో గురు, శుక్ర, శనివారాల్లో అదనంగా మరో పదివేల మందికి పైగా భక్తులకు ఆయా రోజుల్లో శ్రీవారి దర్శనం చేసుకునేలా చూడటం ఈ రికార్డుస్థాయి దర్శనాలకు కారణమైంది. 2025 జూన్ నెలలో ఇష్టదైవాన్ని దర్శించుకున్న భక్తుల సంఖ్య 24,08,781లక్షల మంది కాగా 2024 జూన్‌లో 22.18లక్షల మందిగా నమోదైంది. గత రెండేళ్ళతో పోల్చితే అదనంగా 2లక్షల మంది వరకు భక్తులు ఈ ఏడాది తిరుమలకు వచ్చి శ్రీవారిని దర్శించుకోవడం విశేషం. 2025 జూన్ నెలలో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీకి రూ.116.86 కోట్ల ఆదాయం మార్కును అధిగమించింది. 2024 జూన్‌లో రూ.113.65 కోట్ల వరకు భక్తులు కానుకల ద్వారా ఆదాయం నమోదైంది. 2026 జూన్‌లో రూ.125 కోట్లు రికార్డుస్థాయిలో ఆదాయం లభించింది.

# దర్శన టోకెన్లు రద్దు

- టిటిడి ప్రకటించినా భారీగా వచ్చిన భక్తులు

**తిరుమల, జులై 1 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి గురువారం ఆఫ్‌లైన్‌లో సర్వదర్శనం, దివ్యదర్శనం టోకెన్లు రద్దుచేయడంతో భక్తులు సమాచారం తెలియక భారీగా తరలివచ్చారు. తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణునివాసం భూదేవి కాంప్లెక్స్ ప్రాంతాల్లో ప్రతిరోజూ నిర్ణయించిన మేరకు ఆఫ్‌లైన్‌లో టైమ్‌స్లాట్ దర్శనం టోకెన్లు, కాలినడక భక్తులకు దివ్యదర్శనం టోకెన్లు జారీచేస్తారు. అయితే వేసవిసెలవులు ముగిసినా భక్తుల రద్దీ విపరీతంగా ఉండటంతో గురువారం స్వామివారికి నేత్ర దర్శనం, తిరుప్పావడ సేవ, సాయంత్రం పూలంగి సేవలతో సామాన్యభక్తులకు ఇబ్బందులు లేకుండా ముందుగానే గురువారం దర్శనాలకు బుధవారం టోకెన్లు ఇవ్వడం లేదని మంగళవారం టిటిడి ప్రకటించింది. దీంతో శుక్రవారం దర్శనానికి సంబంధించి గురువారం(నేటి) సాయంత్రం యధావిధిగా ఆఫ్‌లైన్‌లో తిరుపతిలో టైమ్ స్లాట్ టోకెన్లు, దివ్యదర్శనం టోకెన్లు జారీచేసేలా టిటిడి అధికారులు చర్యలు తీసుకున్నారు. భక్తులు నేరుగా తిరుమలకు చేరుకుంటే సాధారణ సర్వదర్శనమ్‌లో భక్తులను అనుమతిస్తామని టిటిడి తెలిపింది. ప్రతిరోజూ టైమ్‌స్లాట్ సర్వదర్శన టోకెన్లతో 12వేల మంది వరకు, దివ్యదర్శనం 2వేల వరకు భక్తులు తిరుమలకు వస్తున్న విషయం విదితమే.

# రేపటి అక్షర గోవిందానికి సర్వం సిద్ధం

## - టిటిడి జెఇఓ డాక్టర్ శరత్



**తిరుమల, జులై 1 ప్రభాతవార్త ప్రతినిధి:** హిందూ ధర్మపరిరక్షణలో భాగంగా టిటిడి ఆధ్వర్యంలో వకుళమాత సన్నిధిలో రేపు 'శుక్రవారం' నిర్వహించనున్న 'అక్షర గోవిందం – అన్నప్రాశన' కార్యక్రమానికి పటిష్ట ఏర్పాట్లు చేపడుతున్నట్లు టిటిడి జెఇఓ డాక్టర్ ఎ. శరత్ తెలిపారు. బుధవారం ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన వేదిక, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జెఇఓ మాట్లాడుతూ శ్రీవేంకటేశ్వరస్వామి అనుగ్రహంతో, వకుళమాత కరుణా కటాక్షాల మధ్య వేదోక్తంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాశన నిర్వహించనున్నట్లు తెలిపారు. వేద మంత్రోచ్చారణల నడుమ సంప్రదాయబద్ధంగా జరిగే ఈ పవిత్ర కార్యక్రమంలో తొలి రోజు నమోదు చేసుకున్న 25 మంది చిన్నారులు తమ తల్లిదండ్రులతో నిర్ణీత సమయానికి హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. అక్షర గోవిందంలో పాల్గొనే ప్రతి చిన్నారికి ఉచితంగా 'అక్షర గోవిందం' కిట్ అందజేయనున్నట్లు తెలిపారు. అంతకుముందు వకుళామాత ఆలయ సమీపంలోని యాగశాలలో విశ్వక్సేనారాధన, పుణ్యాహావాచనం, అగ్ని ప్రతిష్ఠ, కుంభారాధన, శ్రీదేవిభూదేవి సమేత వేంకటేశ్వరస్వామి, వకుళమాతకు చతుర్‌కలశ స్నపనం, పంచగవ్య, క్షీర, జలాభిషేకాలు, వివిధ హోమాలు వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మప్రచార పరిషత్ ఇన్‌చార్జి కార్యదర్శి డాక్టర్ మేడసాని మోహన్, డిప్యూటీ ఇఓలు వరలక్ష్మి, శివప్రసాద్, ఎస్ఇ మనోహరం, విఎస్ఓలు గిరిధర్, వేంకటేశ్వర్లు, ఇఇ మల్లికార్జున ప్రసాద్, డిఇ సరస్వతి, అదనపు ఆరోగ్య అధికారి డాక్టర్ సునీల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

**9న మేల్‌చాట్ వస్త్రాల ఇ వేలం:** తిరుమల శ్రీవారి ఆలయంతోపాటు ఇతర అనుబంధ ఆలయాలకు భక్తులు కానుకగా సమర్పించిన మేల్‌చాట్ వస్త్రాలు జులై 9న ఆన్‌లైన్‌లో ఇ వేలం వేయనున్నారు. ఉపయోగించిన పాక్షికంగా దెబ్బతిన్న 47లాట్లు ఉన్నాయి. ఆసక్తిగల బిడ్డర్లు ఇతర వివరాలకు తిరుపతిలోని టిటిడి మార్కెటింగ్ కార్యాలయాన్ని 0877-2264429 నంబరులో గానీ, టిటిడి వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తిరుమల. ఒఆర్‌జి, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్య. కొనుగోలు. ఎపి.జివొవి. ఇన్ సంప్రదించగలరు.

# వెంకయ్యనాయుడుకు బర్త్‌డే విషెస్ చెప్పిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, జులై 1 ప్రభాతవార్త ప్రతినిధి:** భారత మాజీ ఉపరాష్ట్రపతి, పద్మ విభూషణ్ ముప్పవరపు వెంకయ్య నాయుడుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వెంకయ్య నాయుడు పుట్టినరోజు సందర్భంగా చంద్రబాబు 'ఎక్స్' సామాజిక మాధ్యమం వేదికగా ఓ ప్రత్యేక సందేశాన్ని పోస్ట్ చేశారు. వెంకయ్య నాయుడు సంపూర్ణ ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని చంద్రబాబు ఆకాంక్షించారు. భారతీయ విలువలతో పాటు తెలుగు భాషాభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. "భారత మాజీ ఉపరాష్ట్రపతి, పద్మవిభూషణ్ వెంకయ్య నాయుడుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. భారతీయ విలువలను, తెలుగుదనాన్ని సమున్నతంగా చాటుతూ, తెలుగు భాషాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న మీ సేవలు అందరికీ స్ఫూర్తిదాయకం. మీరు సంపూర్ణ ఆయురారోగ్యాలతో, ఆనందంగా, మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా" అని చంద్రబాబు తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

# 16న ఆణివార ఆస్థానం

- 14న కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం
- 13న విఐపి బ్రేక్ సిఫార్సు తీసుకోరు



**తిరుమల, జులై 1 ప్రభాతవార్త ప్రతినిధి:** వడ్డీకాసులవాడికి ఈనెల 16వ తేదీ ఆణివార ఆస్థానం జరగనుండటంతో 14వ తేదీ మంగళవారం ఆలయ శుద్ధి నిర్వహించనున్నారు. ఆనందనిలయం నుంచి బంగారువాకిలి, వెండివాకిలి, మహద్వారం వరకు ఆలయంలోపల ఉప ఆలయాలు, ఆలయ ప్రాంగణం పూజాసామాగ్రి తదితర వస్తువులను సుగంధ ద్రవ్యాలు నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గంధంపొడి, కుంకుమ, కిచిలీగడ్డ తదితర వాటితో కలగలిపిన నీటితో శుద్ధిచేస్తారు. ఆ సమయంలో స్వామివారి మూలవిరాట్టును శ్వేత వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచుతారు. 16న ఆణివార ఆస్థానం వేడుకలు ఆలయంలో బంగారువాకిలిలో నిర్వహిస్తారు. 14వ తేదీ అష్టదళపాదపద్మారాధన సేవ రద్దుచేశారు. కాగా 14వ తేదీ విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేశారు. అలాగే 16వ తేదీ విఐపి బ్రేక్ రద్దుచేశారు. 15న ఎలాంటి సిఫార్సులు స్వీకరించరు. ఈ రెండు ప్రత్యేక రోజుల్లో ఆలయంలో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేశారు. సోమవారం 13వ తేదీ విఐపి బ్రేక్ దర్శనాల సిఫార్సులేఖలు తీసుకురావద్దని టిటిడి విజ్ఞప్తి చేసింది. అలాగే 15వ తేదీ బుధవారం కూడా 16వతేదీ విఐపి బ్రేక్ దర్శనాలకు సంబంధించి సిఫార్సులేఖలు స్వీకరించబోమని టిటిడి వెల్లడించింది. భక్తులు ఈ విషయాలను గమనించి టిటిడికి సహకరించాలని విజ్ఞప్తి చేసింది.

# విద్యుత్ పొదుపుపై టిటిడి ప్రత్యేక దృష్టి

## విద్యుత్ వినియోగ నియంత్రణకు ఇఓ ఆదేశాలు



**తిరుమల, జులై 1 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్ పరిరక్షణ, వనరుల సద్వినియోగం, స్వయం సమృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా టిటిడి పరిపాలనా భవనంతో పాటు అన్ని టిటిడి కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రుల్లో విద్యుత్ వినియోగాన్ని సమర్థవంతంగా నియంత్రించేందుకు టిటిడి ఇఓ ముద్దాడ రవిచంద్ర బుధవారం పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వనరుల పరిరక్షణ మార్గదర్శకాలు, టిటిడి ముఖ్య ఇంజినీర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు అన్ని విభాగాధిపతులు, కార్యాలయాల అధిపతులు ఈ ఆదేశాలను తక్షణమే అమలుచేయాలని సూచించారు. అవసరం లేని సమయంలో లైట్లు, ఫ్యాన్లు, ఎయిర్ కండిషనర్లు, కంప్యూటర్లు, ప్రింటర్లు తదితర విద్యుత్ పరికరాలను తప్పనిసరిగా నిలిపివేయాలని స్పష్టం చేశారు. 'విద్యుత్ పొదుపే వనరుల పరిరక్షణకు తొలి అడుగు' అనే లక్ష్యంతో విద్యుత్ వ్యయాన్ని గణనీయంగా ఆదా చేసేందుకు అధికారులు, ఉద్యోగులందరూ పూర్తి సహకారం అందించాలని కోరారు. తనిఖీల్లో నిబంధనల ఉల్లంఘన గుర్తిస్తే తీవ్రంగా పరిగణించి చర్యలు తీసుకుంటామని ఇఓ హెచ్చరించారు.

## మండలి వెంకట కృష్ణారావు జయంతిని

# రాష్ట్ర పండుగగా ప్రకటించాలి

- సిఎం చంద్రబాబుకు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు వినతి

**విజయవాడ, జులై 1 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన మహానేత, దివిసీమ గాంధీ, గాంధేయవాది, మాజీ మంత్రి, మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే మండలి వెంకటకృష్ణారావు జయంతిని ప్రతి సంవత్సరం ఆగస్టు 4వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికారిక పండుగ (స్టేట్ ఫెస్టివల్)గా ప్రకటించాలని అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు, అమరావతి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులకు వినతిపత్రాన్ని సమర్పించినట్లు తెలిపారు. మండలి వెంకట కృష్ణారావు తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి, విద్య, గ్రామీణాభివృద్ధి, సామాజిక సంక్షేమం, మానవతా సేవలకు జీవితాంతం అంకితమయ్యారని పేర్కొన్నారు. 1975లో నిర్వహించిన తొలి ప్రపంచ తెలుగు మహాసభలకు ప్రధాన శిల్పిగా నిలిచి ప్రపంచవ్యాప్తంగా తెలుగు జాతిని ఒకే వేదికపైకి తీసుకువచ్చిన మహోన్నత దార్శనికుడని కొనియాడారు. 1977 దివిసీమ ఉప్పెన సమయంలో మంత్రి పదవికంటే ప్రజాసేవకే ప్రాధాన్యతనిస్తూ సహాయక చర్యల్లో ప్రత్యక్షంగా పాల్గొని వేలాది బాధితులకు అండగా నిలిచారని, అందుకే ప్రజలు ఆయనను ప్రేమతో 'దివిసీమ గాంధీ'గా అభివర్ణించారని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. మండలి వెంకటకృష్ణారావు నిజాయితీ, నిరాడంబరత, గాంధేయ విలువలు, ప్రజల పట్ల అంకితభావానికి ప్రతీకగా నిలిచారని, భావితరాలకు ఆయన జీవితం ఆదర్శప్రాయమని వీరాంజనేయులు పేర్కొన్నారు. తెలుగు భాష, సంస్కృతి, సేవా భావం, సామాజిక బాధ్యత వంటి విలువలను భావితరాలకు చేరవేయడానికి ఇది గొప్ప ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. కాబట్టి, 2026 ఆగస్టు 4 నుంచి ప్రతి సంవత్సరం మండలి వెంకటకృష్ణారావు జయంతిని రాష్ట్ర అధికారిక పండుగగా ప్రకటించి ఘనంగా నిర్వహించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని జాస్తి వీరాంజనేయులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## జిల్లాలో పరిశ్రమల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి.

బాపట్ల,జులై1,ప్రభాతవార్త,ప్రతినిధి:జిల్లా పరిధిలో నిర్మాణంలో ఉన్న వివిధ పరిశ్రమల పనులను నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్వినోద్ కుమార్ సూచించారు.బుధవారం జిల్లా కలెక్టరేట్లోనిన్యూవీడియో కాన్ఫరెన్స్ హాల్లోనిర్వహించిన వీడియో



కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో నిర్మాణంలో ఉన్న వివిధ పరిశ్రమల పురోగతిని పరిశ్రమల ప్రతినిధులతో వీడియా కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పరిధిలో నిర్మాణంలో ఉన్న వివిధ పరిశ్రమల పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని పరిశ్రమల ప్రతినిధుల కు చూచించారు.జిల్లాలో ప్రతిపాదిత మరియు నిర్మాణంలో ఉన్న పరిశ్రమల పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తూ, నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయడానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.ఒక్కో పరిశ్రమ నిర్మాణ స్థితి, భూసేకరణ,మౌలిక సదుపాయాలు,విద్యుత్,నీటి సరఫరా, అనుమతులుతదితర అంశాలపై అధికారులను, పరిశ్రమల ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు.పరిశ్రమల ప్రతినిధులుపరిశ్రమలు సకాలంలో ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.పరిశ్రమల ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జి యం డి ఐ సి.రామకృష్ణ, జిల్లా టూరిజం అధికారి కె.బెనహర్ సంబంధిత శాఖల అధికారులుపాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పించన్లను పంపిణి చేసిన కలెక్టర్ వినోద్‌కుమార్

బాపట్ల,జులై1,ప్రభాతవార్త,ప్రతినిధి: ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ లబ్ధిదారులకు అందజేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.మార్టూరు మండలం డేగర్ మూడి పంచాయతీలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా



పింఛనుదారులకు ఏమైనా సమస్యలు ఉన్నవా, ప్రభుత్వం తరఫున ఏమైనా సహాయ సహకారాలు అవసరమా, పింఛన్లను ఏ విధంగా వాడుకుంటున్నారు, వారి జీవన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. డేగర్ ముడి పంచాయతీలో 1999వ సంవత్సరంలో ప్రభుత్వం ఇల్లు కట్టించి ఇచ్చిందని, వాటికి సంబంధించి ఇళ్ల పట్టాలు ఇప్పటివరకు అందజేయలేదని లబ్ధిదారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కొంతమంది వారి పొలాల కు మ్యుటేషన్ చేయించాలని కోరారు. కొంతమంది ఆరోగ్య సమస్యల ఉన్నాయని వాటికి వైద్య సేవలు సహాయం చేయాలని కోరగా కలెక్టర్ స్పందించి ఏమైనా సమస్యలు ఉన్నాయెడల ఎంపీడీవో కు తెలియజేసి వారి అవసరాలను తీర్చుకోవాలని ఎంపీడీవో ఫోన్ నెంబర్ను పెన్షన్ లబ్ధిదారులకు తెలిపారు. స్థానికంగా గల బోరింగ్ నుండి నీరు వస్తుందా లేదా అని ఆయన పరిశీలించారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కింద ఏర్పాటు చేసిన కంపోస్టు పిట్ ను పరిశీలించారు. అనంతరం ఎన్టీఆర్ నగరవనంలో మొక్కలు నాటారు. ఎన్టీఆర్ నగర వనం చుట్టూ ప్రహరీ గోడ, వాకింగ్ ట్రాక్, వాకింగ్ వచ్చేవారికి వ్యాయామ పరికరాలను ఏర్పాటు చేయాలని ఆయన ఎంపీడీవోకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి సింగయ్య, డ్రామా పిడి విజయలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్ లవన్న, బాపట్ల ఆర్డిఓ హరికుమార్, మండల తహసిల్దార్ ప్రశాంతి, ఎంపీడీవో వై శ్రీనివాసరావు, ఇతర అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు,

## పత్యేక సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

బాపట్ల,జులై1,ప్రభాతవార్త,ప్రతినిధి: ప్రత్యేక సంక్షి ప్త సవరణ ఓటర్ల జాబితా మ్యాపింగ్



ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. మార్టూరు మండలం, నాగరాజు పల్లె రోడ్డులో కలెక్టర్ బుధవారం పర్యటించారు. ప్రత్యేక సంక్షి ప్త సవరణ ఓటర్ల జాబితాలో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 2002ఓటర్ల జాబితాను 2025 ఓటర్ల జాబితాకు మ్యాపింగ్ చేస్తున్నామన్నారు.ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ సమర్థంగా చేపట్టాలన్నారు.ఇవేటి రాంబ్బాం మ్యాపు వద్ద ఓటరు మ్యాపింగ్ ప్రక్రియను పరిశీలించారు.బిఎల్ఓ పరిధిలో ఎంతమంది ఓటర్లు ఉన్నారు ఎంతవరకు జరిగింది మొదలగు వివరాలను కలెక్టర్ ఆరా తీశారు.ఇప్పటివరకు 97 మాత్రమే మ్యాపింగ్ చేసినట్లు బిఎల్ఓ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. మ్యాపింగ్ ప్రక్రియ వేగంగా చేపట్టాలని, రోజుకు 50 మందిని మ్యాపింగ్ చేయాలని,బిఎల్ఓ కు మరికొని సహాయకులుగా ఏర్పాటుచేసేవిధంగా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ లవన్న, బాపట్ల ఆర్డిఓ హరికుమార్, తహసిల్దార్ ప్రశాంతి, ఎంపిడివో శ్రీనివాసరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్లలో ఎంపిడివోలకు సైబర్ నేరాలపై అవగాహన

### డిజిటల్ అరెస్టులనేవి పచ్చి అబద్ధం: బాపట్ల జిల్లా పోలీస్ శాఖ

బాపట్ల,జులై1,ప్రభాతవార్త,ప్రతినిధి:ప్రస్తుత సమాజంలో సాంకేతికత ఎంతగా విస్తరిస్తోంది, అదే స్థాయిలో సైబర్ నేరాలు కూడా రోజురోజుకూ పెరిగిపోతున్నాయని,వీటి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని బాపట్ల జిల్లా పోలీస్ శాఖ పిలుపునిచ్చింది.జిల్లా ఎస్పీఉమామహేశ్వర్ఆదేశాల మేరకు బాపట్లలోని విస్తరణ శిక్షణ కేంద్రంలో వన్ మంత్ ఫౌండేషన్ ట్రైనింగ్ పొందుతున్న ఎంపిడివోలకు బుధవారంసైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా సోషల్ మీడియా సెల్ ఇన్స్పెక్టర్ వి.సూర్యనారాయణ ఆధ్వర్యంలో బాపట్ల పట్టణ,సోషల్ మీడియా,ఐటీ కోర్ పోలీసులతో కార్యక్రమాన్ని చేపట్టారు.



ఈ సందర్భంగా సోషల్ మీడియా ఇన్స్పెక్టర్ వి.సూర్యనారాయణ మాట్లాడుతూప్రస్తుత కాలంలో కేటుగాళ్లు కొత్త తరహా మోసాలకు తెరలేపుతున్నారని, ముఖ్యంగాడిజిటల్ అరెస్ట్ పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.అసలు చట్టంలో డిజిటల్ అరెస్ట్ అనే విధానమే లేదని ఆయన స్పష్టంచేశారు. బాపట్ల పట్టణ ఎస్సైవిజయ్ కుమార్, శిక్షణ పొందుతున్న ఎంపిడివోలు, విస్తరణ శిక్షణ కేంద్రం అధికారులు, ఐటీ కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుపై ఆకస్మిక దాడి: కేసు నమోదు!



బాపట్ల, జులై 01,ప్రభాతవార్త,ప్రతినిధి:బాపట్ల మండలం కొండుభొట్లవారిపాలెం గ్రామంలోని ఓ చౌకధరల దుకాణంపై బుధవారం పౌరసరఫరాల శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భారీ ఎత్తున నిత్యావసర సరుకుల వ్యత్యాసాలు బయటపడటంతో సదరు డీలర్‌పై జెసి కోర్టులో కేసు నమోదు చేశారు.అధికారుల కథనం ప్రకారంకొండుభొట్లవారిపాలెం గ్రామంలోపెరికల అనురాధ,ఆమె భర్త వీరబాబు శాశ్వత డీలర్‌గా చౌకధరల దుకాణం నెంబరు0757095ను నిర్వహిస్తున్నారు.ఈ దుకాణంలో సరుకుల పంపిణీపై అందిన కొన్ని ఫిర్యాదుల నేపథ్యంలో బాపట్ల సివిల్ సప్లైస్ డిప్యూటీ తాసిల్దార్ఫణికుమార్,విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ రామకృష్ణారెడ్డి తమ సిబ్బందితో కలిసి షాపును ఆకస్మాత్తుగా తనిఖీ చేశారు.

## లాకౌట్ దిశగా శ్రీచక్ర సిమెంట్?

### నష్టాల నేపథ్యంలో కార్యకలాపాలు నిలిపివేస్తున్నట్లు నిర్ణయం... కార్మికులు, సిబ్బంది, సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లకు నోటీసులు...కార్మికులతో జరిపిన చర్చలు విఫలం

కారంపూడి, జులై 1 ప్రభాతవార్త: మండల పరిధిలోని పేటసన్నెగండ్ల పరిధిలోని శ్రీచక్ర సిమెంట్ ఫ్యాక్టరీ ఉత్పత్తి కార్యకలాపాలు నిలిపివేయనున్నారు. బుధవారం సంస్థలో పనిచేస్తున్న కార్మికులు, సిబ్బంది, సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లకు నోటీసులు జారీ చేసింది. సంస్థ భారీ నష్టాలను ఎదుర్కోవడం, వర్కింగ్ కాపిటల్ పరిమితులు అందుబాటులో లేకపోవడం వల్ల యాజమాన్యం సంస్థ కార్యకలాపాలను నిలిపి వేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నోటీసు ద్వారా నెల రోజులు ముందుగా సమాచారం ఇవ్వడం, పనివేళలు ముగిసిన తర్వాత నుంచి మీ సేవలు అధికారికంగా నిలిపివేయబడతాయని సంస్థ జారీ చేసిన నోటీసులో పొందుపరిచింది. ఆ తేదీతో విధుల నుంచి రిలీవ్ అవుతారని, ఫైనల్ సెటిల్‌మెంట్ సంబంధిత నోటీసు సర్టిఫికేట్ సమర్పించిన అనంతరం ప్రాసెస్ అవుతుందని యాజమాన్యం పేర్కొంది. సంస్థలో పనిచేసిన కాలంలో అందించిన సేవలకు యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేస్తూ భవిష్యత్ కార్యాచరణలో విజయాలు సాధించాలని ఆకాంక్షించినట్లు నోటీసులో పేర్కొన్నారు. సిబ్బందికి సంబంధించి రిలీవింగ్ లెటర్లు కూడా తగిన విధంగా జారీ చేయబడతాయని శ్రీచక్ర సిమెంట్స్ తరఫున ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నోటీసు ద్వారా తెలియజేశారు. ఇదిలా ఉండగా యాజమాన్యం నిర్ణయం పట్ల శ్రీచక్ర సిమెంట్‌లో పనిచేస్తున్న కార్మికులకు ఉపాధి అవకాశాలు కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది. గత రెండు రోజులుగాకంతం కార్మికులకు యాజమాన్యం మధ్య చర్చలు జరిగాయి. చర్చల్లో యాజమాన్యం నుంచి జనరల్ మేనేజర్ రవికుమార్ వచ్చారు. మే, జూన్ నెలలకు సంబంధించి జీతాలు అందిస్తామని, కార్మాగారంలో 70 వర్కర్లు, 320 మంది కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారని తెలిపారు. శ్రీచక్ర ఫ్యాక్టరీకి ఆదాయం తగ్గిందన్నారు.

## వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు జూన్ 1 (ప్రభాతవార్త) :వికలాంగుల స్వయం సమృద్ధి సాధించే విధంగా వారి సంక్షేమానికి



ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలియజేశారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వికలాంగులకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందించే మూడు చక్రాల మోటార్ సైకిల్‌ను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం వికలాంగులకు ఆసరాగా అందించే పెన్షన్లతో పాటు వారు స్వయం సమృద్ధి సాధించేందుకు తోడ్పాటు నిస్తుందన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వ పరంగా మూడు చక్రాల వాహనాలు ఉచితంగా అందించడం జరుగుతుందని గుర్తు చేశారు. వికలాంగులు వాటిని సద్వినియోగపరచుకొని స్వయం సమృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారి, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు వెంకటేశ్వరరాజు, ఎంపీడీవో రవికుమార్, తహశీల్దార్ పార్వతి, డిప్యూటీ ఎంపీడీవో కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు ఇండక్షన్ స్టవ్‌ల పంపిణీ

కొల్లూరు, జులై 1 (ప్రభాతవార్త) : మండల పరిధిలోని పెసర్లంక గ్రామంలో కమ్యూనిటీ హాల్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు నక్కా ఆనందబాబ అంగన్‌వాడీ కార్యకర్తలకు ఇండక్షన్ స్టవ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనంద్‌బాబు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో వంట ప్రక్రియ మరింత సులవదాయకంగా చేయడానికి పొగ రహిత, సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడానికి ఈ ఇండక్షన్ స్టవ్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. సిడిపిఓ లక్ష్మీదేవి మాట్లాడుతూ అమృతలూరు ప్రాజెక్టు పరిధిలోని 308 అంగన్‌వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్‌లను అందజేశారన్నారు. వేమూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారి, కనగాల మధుసూధన్‌ప్రసాద్, సూపర్‌వైజర్ సునీత, పాల్గొన్నారు.

## గ్రామసభలకు హాజరవుదాం...సమస్యలు పరిష్కరిద్దాం

కొల్లిపర,జూలై 1 ప్రభాతవార్త: గ్రామసభలకు మండల స్థాయి అధికారులందరం హాజరు



కావాలని..అధికారులందరూ హాజరు అయితేనే ప్రజా సమస్యలు పరిష్కరించ గలుతామని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు.బుధవారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ నెల 2 వ తేదీన అన్నవరపు లంక,బొమ్మువానిపాలెం, చివలూరు,దంతలూరు,కుంచవరం,మున్నంగి,3 వ తేదీన అన్నవరం,అత్తోట,చక్రాయపాలెం,.జెముడుబాడు,దావులూరు,హనుమాన్‌పాలెం,కొల్లిపర,పిడపర్రు,శిరిపురం,తూములూరు,వల్లభాపురం 4 వ తేదీన పిడపర్తిపాలెం,5 వ తేదీన దావులూరిపాలెం గ్రామల్లో గ్రామసభలు జరుగుతాయన్నారు.గ్రామసభలను మండల గ్రామాల ప్రజలు సద్వినియోగించుకోవాలన్నారు.సమావేశంలో డిప్యూటి ఎంపీడీవోలు భార్గవ్,దానయ్య,పరిపాలనాధికారి కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల కళ్లల్లో వెలుగులు నింపటమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

కొల్లిపర,జూలై 1 ప్రభాతవార్త: పేదల కళ్ళల్లో వెలుగులు నింపటమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని



దుగ్గిరాల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి అన్నారు.బుధవారం మండల పరిధిలోని వల్లభాపురంలో టీడీపీ నాయకులతో కలసి ఆయన ఇంటింటికీ తిరిగి పెన్షన్‌లను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ మహిళలకు తల్లికి వందనం,ఉచిత బస్సు సౌకర్యం,అన్నదాతలకు అన్నదాత సుఖీభవ పథకాలు అందించి ప్రభుత్వం మేలు చేస్తుందన్నారు.కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు బొట్టా శ్రీరాములురెడ్డి,నాయకులు చంద్రారెడ్డి,కొమ్మారెడ్డి గోపిరెడ్డి,కొండా కృష్ణారెడ్డి,వల్లభాపురం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలు మెడికల్ క్యాంపులను సద్వినియోగించుకోండి

కొల్లిపర,జూలై 1 ప్రభాతవార్త: పేదలు గ్రామాలలో నిర్వహిస్తున్న ఉచిత మెడికల్ క్యాంపులను



సద్వినియోగించుకున్నట్లయితే తద్వారా దీర్ఘకాలి వ్యాధులు గుర్తించవచ్చని కొల్లిపర కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రం కొల్లిపర ప్రాథమిక సహకార సరపతి సంఘం ఆద్వర్యంలో సహకార సంఘ వారోత్సవాలు పురస్కరించుకుని నిర్వహించిన మెడికల్ క్యాంపు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.సీఈవో గుదిబండి శివనాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కొల్లిపర సహకారం సంఘం బ్రాంచి మేనేజర్ బాజీబాబా,బ్రాంచి సూపర్‌వైజర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

పిడుగురాళ్ల, జూలై 1 ప్రభాతవార్త : గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పట్టణంలోని 13, 14 వార్డుల్లో కూటమి ప్రభుత్వం ప్రతి నెల 1వ తేదీన ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లను బుధవారం కూటమి నేతలు



పంపిణీ చేశ్యారు. 13, 14 వార్డుల ఇన్‌చార్జిలు సుతార్ మల్లేశ్వరరావు, గుదే కృష్ణ, నడికుడి వెంకటేశ్వరరావు, పడికాల వెంకటేశ్వర్లు, దువ్వెనబోయిన రామారావు, నాసర్‌వలి, ఘంటా సాంబశివరావు, వీర రాఘవులు, రమేష్, వెంకటరామిరెడ్డి, పల్లపు శ్రీనివాసరావు, షేక్ నబి, గౌస్, నంబర్ రత్తయ్య, నడికుడి ముక్కంటి, నిడమాల కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, బీఎల్‌వో పనితి సౌందర్య, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యులకు సన్మానం

మాచర్ల, జులై 1 ప్రభాతవార్త: వాసవీక్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ



డాక్టర్స్‌డే వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో వాసవీక్లబ్ సభ్యులు కేకును కట్ చేసి డాక్టర్లకు డాక్టర్స్‌డే శుభాకాంక్షలు తెలిపారు. వైద్యశాలలో పనిచేస్తున్న 12 మంది వైద్యులను ఘనంగా సన్మానించారు. వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 204ఎ వైస్ గవర్నర్ మేడం నాగేశ్వరరావు, రీజియన్ ఛైర్మన్ ఒరుగంటి చెన్నకేశవరావు ,వాసవీక్లబ్ అధ్యక్షులు చుండూరు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బచ్చు రాజ్‌కుమార్, వాసవీక్లబ్ మాచర్ల చెన్నకేశవ వ్యవస్థాపక అధ్యక్షులు తిరివీధుల వెంకట నాగేశ్వరరావు, గంగిశెట్టి రాధాకృష్ణమూర్తి, ఎలక్ట్రికల్ షాప్ సాంబశివరావు పాల్గొన్నారు.

## బీఎల్‌ఓలకు సహకరించండి: మున్సిపల్ కమిషనర్

మాచర్ల, జులై 1 ప్రభాతవార్త: ఓటర్లు ఇంటి దగ్గరకు వచ్చిన బీఎల్‌ఓలకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ వేణుబాబు అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితా పరిశీలన జరుగుతుందన్నారు. ఈ నెల 14వ తేదీలోపు బీఎల్‌ఓలకు సమాచారం ఇవ్వకపోతే ఓట్ల జాబితా నుంచి తొలగించడం జరుగుతుందన్నారు.

## నారాయణ స్కూల్‌లో డాక్టర్స్‌డే వేడుకలు

మాచర్ల, జులై 1 ప్రభాతవార్త: స్థానిక నారాయణ స్కూల్‌లో జాతీయ డాక్టర్స్‌డే వేడుకలు ఘనంగా



నిర్వహించారు. పట్టణంలోని ప్రముక వైద్యులు డాక్టర్ కేపీచారి, డాక్టర్ లావణ్య, డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ సుభాషిణి, డాక్టర్ నరసింహారావులను పాఠశాల ప్రిన్సిపల్ ఉల్లారెడ్డి, సిబ్బంది వైద్యశాలకు వెళ్లి వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఏజీఎం జానకిరామిరెడ్డి, పాఠశాల ఇన్‌ఛార్జిలు ఆంజనేయులు, ఉదయలక్ష్మి, పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రవినాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోటరీక్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్‌డే వేడుకలు

మాచర్ల, జులై 1 ప్రభాతవార్త: అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మాచర్ల రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ ఎస్.మురహరిరావు, కమలాసనరావు, మురళీకృష్ణ, ఉషారాణి, రామచంద్రారెడ్డి, మోహన్‌రావు, రామకృష్ణారెడ్డి లను వ్యక్తిగతంగా కలిసి



అభినందనలు తెలిపారు. కార్యదర్శి డాక్టర్ మూఢావత్ దశరథ్ చౌహాన్, ట్రెజరర్ ఆవుల వెంకట వీరాంజనేయులు, వైస్ ప్రెసిడెంట్ ఆలేటి కోటేశ్వరరావు, డిస్ట్రిక్ట్ 3150 క్యాబినెట్ డైరెక్టర్ కొండవీటి రామకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ శోభితం అవార్డుల బహూకరణ

మాచర్ల, జులై 1 ప్రభాతవార్త: రోటరీ శోభితం అవార్డుల పంపిణీ కార్యక్రమంలో హైదరాబాదులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల రోటరీక్లబ్ వివిధ విభాగాల్లో పలు అవార్డులను పొందుకున్నారు. డిస్ట్రిక్ట్ 3150 సైటేషన్ అంశంలో గోల్డ్, స్లివర్, బ్రాంజి విభాగాల్లో రెండేసి చొప్పున,




సమాజ శ్రేయస్సు కోసం ప్రత్యేక కార్యక్రమాల విభాగంలో రెండు అవార్డులు, వివిధ కార్యక్రమాల ద్వారా సేవలకు గుర్తింపుగా పలు ప్రశంసాపత్రాలను అందుకున్నారు. వ్యక్తిగత విభాగాల్లో ఉత్తమ రొటేరియన్‌గా మూఢావత్ దశరథ్ చౌహాన్, అమరావతి రీజియన్‌లో ఉత్తమ సెక్రటరీగా ఆలేటి కోటేశ్వరరావు అవార్డులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల సత్యప్రసాద్, ఆలేటి కోటేశ్వరరావు, ట్రెజరర్ యనమదల వెంకట్రామయ్యలు ఉన్నారు.

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందిస్తాం : అనగాని శివప్రసాద్

చెరుకుపల్లి, జులై 1, ప్రభాతవార్త : అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందించడం జరుగుతుందని రాష్ట్ర మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. బుధవారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన చెరుకుపల్లి లోని చెన్నకేశవ నగర్, ఎన్టీఆర్ నగర్, కస్తూరి వారి పేట, కొత్తపేట ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన



ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ నగదును అందజేశారు. పెన్షన్ నగదు ప్రతినెల సక్రమంగా వస్తుందా , ప్రభుత్వం పెన్షన్ పెంపుదల మరియు పంపిణీ పట్ల లబ్ధిదారులు సంతృప్తిగా ఉన్నారా లేదా అని స్వయంగా లబ్ధిదారులును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చెన్నకేశవ నగర్ లో మంచినీటి సరఫరా సక్రమంగా అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, కాలనీకి 18 సంవత్సరాలుగా రహదారి నిర్మాణ లేక రాకపోకలకు తీవ్ర అవస్థలు పడుతున్నామని అనగాని శివప్రసాద్ దృష్టికి తీసుకువచ్చారు. తమకు తక్షణమే మంచినీటి సరఫరా సమస్యను పరిష్కరించడంతోపాటు రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయించాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాత ఏడుకొండలు, పట్టణ పార్టీ అధ్యక్షుడు సొంటి సుబ్బయ్య, పార్లమెంటరీ పార్టీ ఆర్గనైజేషన్ సెక్రటరీ మల్లాది రామకృష్ణ, డిస్ట్రిబ్యూటర్ కమిటీ ఛైర్మన్ మొఖమాటం రాధాకృష్ణమూర్తి, పూషడుపు కుమారస్వామి, కందుల వెంకటేశ్వరరావు, డివి శ్రీనివాసరావు, మత్తి శ్రీనివాసరావు ,ఎంపీడీవో కృష్ణ నాయక్, గ్రామపంచాయతీ కార్యదర్శి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, కార్యకర్తలు, పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్స్ డే



పొన్నూరు, జూలై 1,ప్రభాతవార్త: లయన్స్‌క్లబ్ వాకర్స్ ఫ్రెండ్లీక్లబ్ ఆధ్వర్యంలో బుధవారం డాక్టర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు సిఎస్ఆర్కే శర్మ డాక్టర్స్ డే యొక్క ప్రాముఖ్యతను, ప్రాధాన్యతను వివరించారు. ప్రతి ఒక్కరూ వైద్యులను గౌరవించాలని కోరారు. తొలుత డాక్టర్ పాండురంగారావును దుశ్శాలువాతో, మెమొంటోతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి మనోహర్, కోశాధికారి ఆత్మకూరి కిరణ్, కణ్ణి నరసింహాచారి, కోన లక్ష్మీన నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## నూరుశాతం పంపిణీ పూర్తి చేయాలి



పొన్నూరు, జూలై 1,ప్రభాతవార్త: సామాజిక ఫించన్ల పంపిణీ నూరుశాతం పూర్తి చేసే విధంగా సిబ్బంది పనిచేయాలని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు ఆదేశించారు. సామాజిక పించన్ల పంపిణీ కార్యక్రమాన్ని మునిసిపల్ కమిషనర్ రమేష్‌బాబు 17,19వార్డుల్లో పర్యటించి పరిశీలించారు. గంట గంటకు పంపిణీకి సబంధించిన వివరాలను కార్యాలయానికి తెలియజేయాలని ఆదేశించారు. తాను కూడా స్వయంగా పాల్గొని లబ్ధిదారులకు పించన్లను అందజేశారు.

## వైద్యులను గౌరవించడం మనందరి బాధ్యత

పొన్నూరు, జూలై 1,ప్రభాతవార్త: వైద్యులను గౌరవించడం మనందరి బాధ్యత అని లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళ క్లబ్ అధ్యక్షురాలు పరాశరం శేషకుమారి అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా క్లబ్ ఆధ్వర్యంలో పలువురు వైద్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శేషకుమారి మాట్లాడుతూ భగవంతుని తర్వాత కొలవబడే వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది



వైద్యులు మాత్రమేనన్నారు. లయన్స్‌క్లబ్ జోన్ ఛైర్మన్ బేతాళ ఝాన్సీరాణి మాట్లాడుతూ సమాజానికి ప్రాణదాతలుగా నిలుస్తున్న వైద్యుల సేవలను గుర్తించి, వారిని గౌరవించుకోవడానికే ప్రత్యేకంగా జూలై ఒకటో తేదీని జాతీయ వైద్యుల దినోత్సవంగా నిర్ణయించినట్లు చెప్పారు. డాక్టర్ బిసి రాయ్ జయంతి సందర్భంగా ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ నాదెళ్ళ రమణారావు, డాక్టర్ గూడపాటి దినేష్, డాక్టర్ నాదెళ్ళ హిమబిందు, డాక్టర్ సింధు లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మోహనలక్ష్మి, మాజీ అధ్యక్షురాలు మన్నవ అనసూయాదేవి, సభ్యులు అమరేశ్వరి, బి.నాగమంజరి, శబలాదేవి తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శి రమేష్‌కు ఘన నివాళి



పొన్నూరు, జూలై 1,ప్రభాతవార్త: మండల పరిధిలోని పచ్చలతాడిపర్రు సొసైటీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న అంబటి రమేష్(58) గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ రమేష్ మృతదేహంపై పుష్పగుచ్ఛాన్ని ఉంచి ఘనంగా నివాళులర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. మృతుడు రమేష్‌కు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. అంబటి మురళీకృష్ణ మృతుడు రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. అంబటి వెంట పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ నాజర్, వాణిజ్య విభాగం అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు, వైకాపా మాజీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు వట్టిప్రోలు రంగారావు, వైకాపా పోల్ మేనేజిమెంట్ కన్వీనర్ గోపిశెట్టి వాసు తదితరులున్నారు.

## సీపిఆర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

చేబ్రోలు(పొన్నూరు), జూలై 1,ప్రభాతవార్త: కార్డియో పల్మనరీ రీసిటేషన్(సీపీఆర్)పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ మొహమ్మద్ జాని సూచించారు. మండల కేంద్రమైన చేబ్రోలు



ఆర్వీఐటీలో బుధవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సీపీఆర్‌పై అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అవగాహనా సదస్సులో డాక్టర్ మొహమ్మద్ జాని మాట్లాడుతూ గుండెపోటు, ఆకస్మికంగా శ్వాస ఆగిపోయినప్పుడు వ్యక్తికి అత్యవసరముగా సరైన పద్ధతిలో సీపీఆర్ అందించడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చన్నారు.ప్రతి ఒక్కరూ సీపీఆర్‌పై అవగాహనతోపాటు ప్రాథమిక శిక్షణ పొందడం నేటి సమాజంలో అత్యంత అవసరమన్నారు. అనంతరం సీపిఆర్ నిర్వహించే విధానాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శించి, అత్యవసర పరిస్థితుల్లో పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. కళాశాల ఛైర్మన్ ఆర్ వంశీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల్లో సామాజిక బాధ్యతతోపాటు ప్రాణరక్షణకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని చెప్పారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహనా కార్యక్రమాలను నిర్వహించి విద్యార్థుల్లో నైపుణ్యాల మెరుగుకు కృషి చేస్తామన్నారు. అనంతరం డాక్టర్ మొహమ్మద్ జానీని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్వి కృష్ణయ్య, విభాగాధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఈఏపీసెట్ ఫలితాల్లో విజ్ఞాన్ విద్యార్థుల ప్రభంజనం

పొన్నూరు, జూలై 1,ప్రభాతవార్త: ఈఏపీసెట్ పరీక్షా ఫలితాల్లో గుంటూరు జిల్లాలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి అందరికంటే ముందు వరుసలో నిలిచారని విజ్ఞాన్ జూనియర్ కళాశాలల సమన్వయకర్త గుదిమెళ్ళ శ్రీకూర్మనాథ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజ్ఞాన్ జూనియర్ కళాశాలల సమన్వకర్త గుదిమెళ్ళ శ్రీకూర్మనాథ్ మాట్లాడుతూ విజ్ఞాన్ జూనియర్ కళాశాలకు



చెందిన ఎం.శ్రీవాణి(469), ఎం.సత్య(834), జి.యశ్వంత్(951), కెవి మరణికంఠకుమార్(1100), ఎం.అఖిల(1205), కె.తేజ ప్రకాష్(1321), డి.చరణ్(1418), ఎం.హరీష్(1492), కె.అనీష్‌రెడ్డి(1550), పి.భార్గవకృష్ణారెడ్డి(1579, డి.కుమారస్వామిరెడ్డి(2515), జి.హర్షవర్ధన్(2783), బి.శ్రీనివాస సంతోష్(2832), వై.విష్ణు(2880),పి.భార్గవరెడ్డి(2971), ఎం.పూరే ్ణంద్ర మౌళీశ్వర్(3190), ఎన్.వంశీకృష్ణారెడ్డి(3192), పి.సుశాంత్(3348), కె.సాయి ప్రకాష్(3613)తోపాటు మరికొంత మంది ఉత్తమ ర్యాంకులు సాధించారన్నారు. 500ల లోపు ర్యాంకులు 1 విద్యార్థి, వెయ్యిలోపు ర్యాంకులు ముగ్గురు విద్యార్థులు, 5వేల లోపు ర్యాంకులు 31మంది విద్యార్థులు, పదివేలలోపు ర్యాంకులు 60మంది సాధించారని చెప్పారు. విజ్ఞాన్ జూనియర్ కళాశాల నుంచి ఈఏపీసెట్‌కు హాజరైన విద్యార్థులందరూ ర్యాంకులు సాధించారని తెలిపారు. ప్రణాళికాబద్ధమైన విద్యాబోధన వల్లనే అన్నీ పోటీ పరీక్షల్లో తమ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని వెల్లడించారు. 49ఏళ్ళకు పైగా అనుభవం, అవగాహనతో తాము విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు విజ్ఞాన్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, విజ్ఞాన్ విద్యాసంస్థల ఉపాధ్యక్షుడు, నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, విజ్ఞాన్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ జె.మోహనరావు, వై.వెంకటేశ్వరరావు, విజ్ఞాన్ జూనియర్ కళాశాలల సిబ్బంది అభినందనలు తెలిపారు.

## వరి విత్తనాలు అందజేత

వేమూరు జూన్ 1 (ప్రభాతవార్త) : రైతు ప్రయోజనాల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్లో వ్యవసాయ శాఖ ద్వారా రాయితీపై వరి విత్తనాలను అందించే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ రైతులు వ్యవసాయ అధికారులు అందించే వ్యవసాయ సూచనలు పాటిస్తూ వ్యవసాయంలో మెళకువలు తెలుసుకోవాలని తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే విధంగా కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారి, వైస్ ఛైర్మన్ అమ్మిశెట్టి కిషోర్, వ్యవసాయ అధికార ప్రేమ్‌సాగర్, మండల పార్టీ అధ్యక్షులు గాజుల వెంకటసుబ్బయ్య, వేల్పుల రవి ప్రసాద్, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

02-07pg10_02-07pg10.qxd 01/Jul/26 11:56 PM Page 1



# స్వీడన్‌ను చిత్తుచేసిన ఫ్రాన్స్, ప్రిక్వార్టర్స్‌కు మెక్సికో




కలిసికట్టుగా ఫ్రాన్స్ అటాక్

**న్యూజెర్సీ, జూన్ 1 :** హాట్ ఫేవరెట్, రెండు సార్లు ఛాంపియన్ ఫ్రాన్స్... ముచ్చటగా మూడోసారి కప్ అందుకునే దిశగా సాకర్ ప్రపంచకప్‌లో దూసుకుపోతోంది. ఎంబాపె మ్యాజిక్ గోల్స్‌తో ఫ్రాన్స్ ప్రి క్వార్టర్‌ఫైనల్లో ప్రవేశించింది. నాకౌట్‌లో స్వీడన్‌ను 3-0 గోల్స్ తో చిత్తు చేసింది. కైలియన్ ఎంబాపె మరోసారి డబుల్ గోల్స్ (45, 74వ నిమిషం)తో మెరవగా, బ్రాడ్‌లీ బార్కోలా (53వ నిమిషం) మరో గోల్ సాధించాడు. ప్రి క్వార్టర్ ఫైనల్లో పరాగ్వేతో ఫ్రాన్స్ తలపడనుంది.

మ్యాచ్ ప్రారంభం నుంచి ఫ్రాన్స్ అటాకింగ్ గేమ్ మొదలు పెట్టింది. పలుసార్లు స్వీడన్ గోల్‌పోస్ట్‌పై దాడులు చేసింది. ఫ్రాన్స్ ఫార్వర్డ్‌ల స్పీడ్‌కు స్వీడన్ వద్ద సమాధానం లేకపోయింది. మ్యాచ్‌లో ఎక్కువసేపు బంతిని ఫ్రాన్స్ తమ ఆధీనంలోనే ఉంచుకుంది. తొలి అర్ధభాగం గోల్ లెస్‌గా ముగుస్తుందనుకుంటున్నదశలో ఎంబాపె అద్భుత గోల్‌తో ఫ్రాన్స్‌కు 1-0 ఆధిక్యం అందించాడు. ఉస్మానే డెంబెలే, మైఖేల్ ఒలిసేలు చాకచక్యంగా ఆడిన షార్ట్ కార్నర్ వ్యూహం స్వీడన్‌ను దెబ్బతీసింది. ఎడమ వైపు నుంచి బంతిని అందుకున్న ఎంబాపె.. మెరుపు వేగం తో స్వీడన్ స్ట్రైకర్ విక్టర్ గ్యోకెరెస్‌ను కింద పడేశాడు. ఆ వెంటనే కుడికాలి క్లినికల్ షాట్‌తో బంతిని గోల్ కీపర్ జాకబ్ విడెల్ జెటర్‌స్ట్రోమ్‌కు అందకుండా నెట్‌లోకి పంపాడు దీంతో ఫ్రాన్స్ మొదటి గోల్ సాధించింది.

రెండో అర్ధభాగంలో ఫ్రాన్స్ మరింత దూకుడుగా ఆడింది. 53వ నిమిషంలో మైఖేల్ ఒలిసే స్వీడన్ డిఫెన్స్‌ను దాటుకొని అందించిన బంతిని బ్రాడ్‌లీ బార్కోలా గోల్‌గా మలిచాడు. దీంతో ఫ్రాన్స్ రెండో గోల్ సాధించింది. ఇక 74వ నిమిషంలో ఫ్రాన్స్ విజయం అధికారికం గా ఖరారైంది. ఒలిసే మరోసారి స్వీడన్ డిఫెన్స్ ను ఛేధిస్తూ ఎంబాపెకు అద్భుతమైన పాస్ ఇచ్చాడు. బంతితో దూసుకెళ్లిన ఫ్రెంచ్ కెప్టెన్ బంతిని కర్ల్ చేస్తూ ఫార్ కార్నర్‌లోకి పంపాడు. స్కోరు 3-0గా మార్చాడు.



ఈక్వెడార్‌పై మెక్సికో ఆటగాళ్ల గెలుపు సంబరాలు

**40యేళ్ల తర్వాత మెక్సికో**

అమెరికా, కెనడాతో కలిసి ఆతిథ్యమిస్తున్న మెక్సికో అద్భుత ప్రదర్శనతో 40 ఏళ్ల తర్వాత నాకౌట్ మ్యాచ్‌లో విజయం సాధించింది. ఈక్వె డార్‌పై 2-0 గోల్స్ తేడాతో నెగ్గి ప్రి క్వార్టర్ ఫైనల్ చేరింది. వర్షం వల్ల గంట ఆలస్యంగా ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో హోమ్ క్రౌడ్ మద్దతు తో మొదటి నుంచే ఆధిపత్యం చూపింది. మ్యాచ్ తొలి అర్ధభాగంలో కేవలం 9 నిమిషాల వ్యవధిలోనే రెండు గోల్స్ చేసింది. జూలియన్ క్వినోనెస్ అద్భుత గోల్‌తో ఖాతా తెరవగా.. వెంటనే రౌల్ జిమెనెజ్ రెండో గోల్‌తో ఆధిక్యం పెంచాడు. గ్రూప్ దశలో జర్మనీపై సంచలన విజయం సాధించి అనూహ్యంగా అంచనాలు పెంచుకున్న ఈక్వెడార్... ఈ మ్యాచ్‌లో మాత్రం తేలిపోయింది. రెండో అర్ధభాగంలో పీరో హింకాపీ రెడ్ కార్డ్‌తో వైదొలగడంతో జట్టు 10 మందికే పరిమితమైంది.

మెక్సికో చివరిసారిగా 1986 ఎడిషన్‌లో బల్గేరియాపై నాకౌట్ విజయం సాధించింది. ఇప్పుడు అదే అజ్‌టెకా స్టేడియంలో, అదే స్కోర్ లైన్‌తో మరోసారి నాకౌట్ గెలుపొందింది. వరుసగా 7 నాకౌట్ పరాజయాల తర్వాత వచ్చి న ఈవిజయం మెక్సికోకు భారీ ఊరట ఇచ్చింది.



# కైలియన్ ఎంబాపె సరికొత్త రికార్డు

మెస్సీకి కూడా సాధ్యం కాని రికార్డును ఎంబాపె తన పేరిట లిఖించాడు. ఫిఫా ప్రపంచకప్ నాకౌట్ మ్యాచ్‌ల్లో అత్యధిక గోల్స్ కొట్టిన ఆటగాడిగా ఎంబాపె (10 గోల్స్) నిలిచాడు. అర్జెంటీనా స్టార్ లియోనల్ మెస్సీ 5 గోల్స్‌తో ఎంబాపెకు ఆమడ దూరంలో ఉన్నాడు. జస్ట్ ఫాంటైన్, వావా, ఒల్డ్‌రిచ్, పీలే చెరో ఏడు గోల్స్ సాధించారు. ఎంబాపె ఆడిన మూడు వరల్డ్‌కప్స్ 2018, 2022, 2026 నాకౌట్ స్టేజ్‌లో మొత్తం 10 గోల్స్ కొట్టాడు. 2018ఫిఫా నాకౌట్ దశలో మూడు గోల్స్, 2022 ఫిఫా నాకౌట్ దశల్లో ఐదు గోల్స్, తాజాగా 2026 ఫిఫాలో నాకౌట్ దశలో ఇప్పటికే రెండు గోల్స్ సాధించాడు.

**మెస్సీ రికార్డుకు అడుగు దూరంలో..**

ఫ్రాన్స్ సంచలనం ఎంబాపె రికార్డుల మీద రికార్డులు సాధిస్తున్నాడు. స్వీడన్‌పై రెండు గోల్స్ చేయడం ద్వారా ఎంబాపె (18 గోల్స్) ఫిఫాలో అత్యధిక గోల్స్ చేసిన ఆల్ టైమ్ ఆటగాళ్ల జాబితాలో రెండో స్థానానికి చేరుకున్నాడు. ఈ క్రమంలో జర్మనీ దిగ్గజం మిరాస్లావ్ క్లోజ్ (16 గోల్స్) రికార్డును బద్దలుకొట్టాడు. ఇక అర్జెంటీనా స్టార్ మెస్సీ 19 గోల్స్‌తో తొలి స్థానంలో ఉన్నాడు. మెస్సీ రికార్డును సమం చేయడానికి ఒక్క అడుగు దూరంలో ఉన్నాడు.



## ఓటమితో రీఎంట్రీ

**లండన్, జూలై 1:** నాలుగేళ్ల తర్వాత 44 ఏళ్ల వయస్సులో గ్రాండ్‌స్లామ్ బరిలోకి దిగిన టెన్నిస్ దిగ్గజం సెరెనా విలియమ్స్ రీఎంట్రీ ఓటమితో ప్రారంభమైంది. వైల్డ్ కార్డ్ ఎంట్రీతో వింబుల్డన్‌లో పునరాగమనం చేసిన ఈఅమెరికా స్టార్‌కు తొలి రౌండ్‌లోనే చుక్కెదురైంది. 23గ్రాండ్‌స్లామ్స్ విజేత సెరెనాపై 20ఏళ్ల ఆస్ట్రేలియా ప్లేయర్ మాయా జాయింట్ 6-3, 6-7, 6-3తో గెలుపొందింది. 44 ఏళ్ల వయస్సులోనూ తన ఆటలో పదును తగ్గలేదని సెరెనా ఈ మ్యాచ్‌లో రుజువుచేసుకుంది. తొలి సెట్‌ను 3-6తో కోల్పోయినా... రెండో సెట్‌లో సెరెనా అద్భుతంగా పుంజుకుని తన టెన్నిస్ కెరీర్ కంటే తక్కువ వయస్సు క్రీడాకారిణిపై పవర్ గేమ్ చాటింది. పోటాపోటీగా సర్వీసులు నిలబెట్టుకుంటూ సెట్‌ను టైబ్రేకర్‌కు తీసుకెళ్లింది. ఇక్కడ మాయా సర్వీసును కొల్లగొడుతూ రెండో సెట్‌ను 7-6తో ముగించి సమవుజ్జీగా నిలిచింది. దీంతో నిర్ణయాత్మక మూడో రౌండ్ మరింత ఉత్కంఠగా సాగుతుందని అభిమానులు భావించారు. కానీ, మాయా దూకుడు ముందు సెరెనా నిలవలేకపోయింది. ఈ మ్యాచ్‌ను సెరెనా కుమార్తె ఒలంపియా ప్రత్యక్షంగా వీక్షి ంచింది.

వింబుల్డన్‌లో సింగిల్స్, డబుల్స్‌లో వైల్డ్‌కార్డ్ పొందిన సెరెనా.. మహిళల డబుల్స్‌లో సోదరి వీనస్ విలియమ్స్‌తో కలిసి బరిలోకి దిగనుంది. ఈ క్రమంలో సెరెనా పేరుతో.. వింబుల్డన్ నిర్వాహకులు ఓ ప్రకటన విడుదల చేశారు. వింబుల్డన్‌లోకి తిరిగిరావడం చాలా ఆనందంగా ఉంది. దీన్ని చాలా మిస్ అయ్యా. మళ్లీ వస్తానని ఎప్పుడూ ఊహించలేదు. ఇక్కడి వాతావరణం అద్భుతంగా ఉంది. బాగా ఆస్వాదించాను. ప్రతిక్షణాన్ని ఎంజాయ్ చేశా అని సెరెనా వెల్లడించింది.

## మెరుపు హాఫ్ సెంచరీలతో చెలరేగిన అభిషేక్, శ్రేయాస్





**చెస్టర్-లీ-స్ట్రీట్, జూన్ 1:** ఇంగ్లాండ్‌తో తొలి టీ20 మ్యాచ్‌లో ఓపెనర్ అభిషేక్ శర్మ ధనాధన్ ఇన్నింగ్స్ ఆడాడు. మరో వైపు శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో మెరిశాడు. తానెదుర్కొన్న రెండో బంతినే కవర్స్ మీదుగా బౌండరీతో ఖాతా తెరిచిన అభిషేక్... ఇంగ్లాండ్ బౌలర్లను ఊచకోత కోశాడు. ఇక డాసన్ బంతికి సిక్స్ బాదాడు. ఇక మహమూద్‌నైతే ఆడుకున్నాడు. వరుసగా 4,6,6తో రెచ్చిపోయాడు. వుడ్ బౌలింగ్‌లోనూ వరుసగా మూడు ఫోర్లు కొట్టాడు. కేవలం 20 బంతుల్లోనే ఆరు ఫోర్లు, మూడు సిక్స్‌లతో మెరుపు హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. కెప్టెన్ శ్రేయాస్ బాధ్యతగా ఆడుతూ 38బంతుల్లోనే 4 ఫోర్లతో అర్ధసెంచరీ సాధించాడు.

**సంజూ, ఇషాన్ ఫ్లాప్ షో**

టీ20 ప్రపంచకప్ హీరో సంజూ శాంమ్సన్ వరుసగా మూడో మ్యాచ్‌లోనూ విఫలమయ్యాడు. సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యాడు. ఏడు బంతులు ఎదుర్కొని ఒక పరుగు చేసిన సంజూ.. మహ్మద్ బౌలింగ్‌లో బాంటన్‌కు క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. ఐర్లాండ్ తో రెండు మ్యాచ్‌ల్లో 5, డకౌట్ అయిన సంజూ.. మూడు మ్యాచ్‌ల్లో మొత్తం 6 పరుగులే చేశాడు. ఇక వన్‌డౌన్ బ్యాట్స్‌మెన్ ఇషాన్ కిషన్ కూడా ఫ్లాప్ షో కొనసాగుతోంది. ఈ మ్యాచ్‌లో ఏకంగా డకౌట్ అయ్యాడు. రెండు బంతికి రన్ తీసే ప్రయత్నంలో రనౌట్‌గా వెనుదిరిగాడు. ఇషాన్ వరుసగా రెండో మ్యాచ్‌లోనూ రనౌటైయ్యాడు. ఐర్లాండ్‌పై 1, 12 పరుగులు చేసిన ఇషాన్.. మొత్తంగా మూడుమ్యాచ్‌ల్లో13రన్స్ చేయగలిగాడు. టాప్‌ఆర్డర్‌లో వీరి ఫెయిల్యూర్ .. టీమిండియాపై ప్రభావం చూపుతోంది.

**వైభవ్‌కు నో ఛాన్స్**


టీమిండియాలోకి దూసుకొచ్చిన 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి ఈమ్యాచ్‌లోనూ తుది జట్టులో చోటు దక్కలేదు. సంజూ, ఇషాన్ కిషన్‌లలో ఒకరిని తప్పించి వైభవ్‌కు చోటు ఇస్తారని ఆశించిన ఫ్యాన్స్‌ను టీమ్ మేనేజ్‌మెంట్ నిరాశపరిచింది. సీనియర్ల వైపే మొగ్గు చూపింది. కాగా ఇంగ్లాండ్‌తో తొలి టీ20 కోసం ఏకంగా ముగ్గురు స్పిన్నర్లతో టీమిండియా బరిలోకి దిగింది. స్పిన్ ఆల్‌రౌండర్‌గా అక్షర్ పటేల్‌తో పాటు వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్‌లకు చోటు కల్పించింది.



## వింబుల్డన్‌లో ఒసాకా ఫ్యాషన్స్

**లండన్:** జపాన్ క్రీడాకారిణి నయోమి ఒసాకా.. వింబుల్డన్‌లో ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఆటతోనే కాకుండా రోజుకో ఫ్యాషన్ డ్రెస్‌తో తళతళమెరుస్తూ హోరెత్తిస్తోంది. తొలిరోజు జపాన్ డాల్‌గా కనిపించిన ఒసాకా...రెండో రోజు మరింత భిన్నంగా డ్రెస్‌తో కోర్టులోకి అడుగుపెట్టింది. ఇక ఆటపరంగా చూస్తే నయోమి ఒసాకా...అలవోకగా మూడో రౌండ్‌లోకి ప్రవేశించింది. రెండో రౌండ్‌లో క్వాలిఫయర్ అనస్టాసియా గుసనోవాపై ఒసాకా 6-3, 6-2తో వరుస సెట్లలో అలవోకగా గెలుపొంది మూడో రౌండ్‌కు చేరుకుంది.

# రెండురోజుల నష్టాలకు బ్రేక్ లాభాల్లో ర్యాలీ తీసిన సెన్సెక్స్, నిఫ్టీ





**ముంబయి, జూలై 1:** రెండురోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. ఆటో, ఎఫ్‌ఎంసీజీ, ఫైనాన్షియల్ షేర్లలో కొనుగోళ్లు పెరగడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు బలంగా ముగిశాయి. ఐటీ షేర్లపై ఒత్తిడి కొనసాగినా నిఫ్టీ మళ్లీ 24 వేల మార్క్‌ను దాటింది. గ్లోబల్ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల సంకేతాలు, పెద్దకంపెనీల షేర్లలో విలువ ఆధారిత కొనుగోళ్లు మార్కెట్‌కు మద్దతుగా నిలిచాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 443పాయింట్లు లాభపడి 76 వేల 922 వద్ద ముగిసింది. నిఫ్టీ 140 పాయింట్లు పెరిగి 24 వేల 5 వద్ద స్థిరపడింది. నిఫ్టీ ర్యాలీకి ఎటర్నల్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రధానంగా మద్దతు అందించాయి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు కూడా స్వల్ప లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయంగా యూరప్ మార్కెట్లు స్వల్పనష్టాల్లో ట్రేడ్ కాగా ఆసియామార్కెట్లు మిశ్రమంగా ముగిశాయి. అమెరికాఇరాన్ చర్చలు, యూఎస్ ట్రెజరీ రాబడుల పెరుగుదల, అమెరికా ఉద్యోగ గణాంకాలపై పెట్టుబడిదారులు దృష్టి సారించారు. వాహన విక్రయాల గణాంకాలు విడుదల చేసిన కంపెనీల్లో ఆశోక్ లేలాండ్ దాదాపు 3 శాతం, ఓలా ఎలక్ట్రిక్ 2.6 శాతం, వీఎస్‌టీ టిల్లర్స్, ఎస్కార్ట్స్ కుబోటా షేర్లు కూడా లాభాల్లో ముగిశాయి. స్టీల్ స్ట్రిప్స్ వీల్స్ షేర్ ఏకంగా 7 శాతానికి పైగా ఎగిసింది. అయితే కేపీఐటీ టెక్నాలజీస్ షేర్ భారీగా 16 శాతానికి పైగా పతనమైంది. తొలి త్రైమాసికం మాదిరిగానే రెండో త్రైమాసికంలోనూ ఆదాయం బలహీనంగానే ఉండొచ్చని కంపెనీ అంచనా వేయడంతో పెట్టుబడిదారులు అమ్మకాల బాట పట్టారు. పైసాలో డిజిటల్ షేర్ 19 శాతం ఎగసిపడగా రైట్స్ 12 శాతం, జీఎన్‌జీ ఎలక్ట్రానిక్స్, వీఏ టెక్ వాబాగ్, ట్రాన్స్‌ఫార్మర్స్ అండ్ రెక్టిఫైయర్స్ షేర్లు కూడా లాభాలతో ముగిశాయి. నాక్ ప్యాకేజింగ్ ఐపీఓకు రెండున్నర రెట్లకు పైగా సబ్‌స్క్రిప్షన్ లభించింది.

ఆస్తా స్పింటెక్స్ ఐపీఓకు 4.6 రెట్లకు పైగా స్పందన వచ్చింది. రెండు ఇష్యూలకూ పెట్టుబడిదారుల నుంచి మంచి ఆదరణ లభించింది. రెండు రోజుల నష్టాల తర్వాత మార్కెట్లు బలంగా పుంజుకోవడం పెట్టుబడిదారుల్లో ఉత్సాహాన్ని నింపింది.

# స్టాక్ మార్కెట్‌లో భారీ కుంభకోణం 221 మందిపై సెబీ నిషేధం

## రూ.144 కోట్లను వడ్డీతో చెల్లించాలని హుకుం




**ముంబయి, జూలై 1:** భారతీయ స్టాక్ మార్కెట్‌లో సెబీ భారీ మోసాన్ని బయటపెట్టింది. ఐదు లిస్టెడ్ కంపెనీల షేర్లలో ధరలను కృత్రిమంగా పెంచి, అమాయక పెట్టుబడిదారులను మోసం చేసిన భారీ పంప్ అండ్ డంప్ కుంభకోణంపై కఠిన చర్యలు తీసుకుంది. మొత్తం 221 మందిపై మార్కెట్ నిషేధం విధించడంతో పాటు, అక్రమంగా సంపాదించిన రూ.143.79 కోట్లను వసూలు చేయాలని ఆదేశించింది. 2017 నుంచి 2020 వరకు కొనసాగిన ఈ భారీ షేర్ మార్కెట్ మోసానికి హనీఫ్ షేక్ సూత్రధారిగా వ్యవహరించినట్లు సెబీ తన విచారణలో వెల్లడించింది.

మోరియా ఉద్యోగ్, 7ఎన్‌ఆర్ రిటైల్, డార్జిలింగ్ రోప్‌వే కంపెనీ, జీబీఎల్ ఇండస్ట్రీస్, విశాల్ ఫ్యాబ్రిక్స్ అనే ఐదు లిస్టెడ్ కంపెనీల షేర్లలో కృత్రిమంగా ధరలు, ట్రేడింగ్ పరిమాణాన్ని పెంచినట్లు గుర్తించింది. ఈ మోసంలో 200 మందికి పైగా వివిధ బాధ్యతలు నిర్వహించినట్లు సెబీ గుర్తించింది. ముందుగా కొందరు సమన్వయంతో కొనుగోలు, అమ్మకాల ద్వారా షేర్ ధరలను పెంచి తర్వాత వేలాది మంది రిటైల్ పెట్టుబడిదారులకు భారీ ఎత్తున ఈ షేర్లు కొనండి అంటూ ఎస్ఎంఎస్‌లు పంపించారు. ఇలా అక్రమంగా వచ్చిన నిధులను షెల్ కంపెనీలు, ఫైనాన్షియర్లు, విదేశీ మారక సంస్థల ద్వారా బదిలీ చేసి, చివరకు హనీఫ్ షేక్‌కు చెందిన సంస్థలు లేదా ఆయా కంపెనీల ప్రమోటర్లకు చేరేలా వ్యవస్థ రూపొందించినట్లు దర్యాప్తులో తేలింది. ఈ వ్యవహారంలో మొత్తం రూ.143.79 కోట్ల అక్రమ లాభాలు ఆర్జించినట్లు అంచనా వేసిన సెబీ, ఆ మొత్తాన్ని 2020 అక్టోబర్ నుంచి సంవత్సరానికి 12 శాతం వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని ఆదేశించింది. ప్రధాన నిందితుడు హనీఫ్ షేక్‌పై ఏడేళ్ల పాటు సెక్యూరిటీస్ మార్కెట్‌లో నిషేధం విధించడంతో పాటు రూ.10 కోట్ల జరిమానా కూడా విధించింది. ఆతని మరో 5సంస్థలకు ఆరేళ్ల నిషేధం, ఒక్కో సంస్థకు 2కోట్ల జరిమానా విధించింది. మిగిలిన నిందితులపై ఐదేళ్ల వరకు మార్కెట్ నిషేధం విధించడంతో పాటు రూ.5లక్షల నుంచి రూ.1 కోటి వరకు జరిమానాలు విధించింది.

# జీఎస్టీ వసూళ్లు రూ.1.94 లక్షల కోట్లు




**న్యూఢిల్లీ, జూలై 1:** దేశంలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు మరోసారి భారీగా నమోదయ్యాయి. ఈ ఏడాది జూన్ నెలలో స్థూల జీఎస్టీ ఆదాయం రూ.1.94 లక్షల కోట్లు దాటింది. నేడు విడుదలైన అధికారిక గణాంకాల ప్రకారం గతేడాది ఇదే నెలతో పోలిస్తే వసూళ్లు 13.9 శాతం పెరిగాయి. ముఖ్యంగా దిగుమతులపై వచ్చే పన్ను రాబడి గణనీయంగా పెరగడం ఈ వృద్ధికి ప్రధాన కారణంగా నిలిచింది. జూన్ నెలలో స్థూల జీఎస్టీ ఆదాయం రూ.1,94,812 కోట్లుగా నమోదైంది. గత సంవత్సరం జూన్‌లో ఈ మొత్తం రూ.1,71,105 కోట్లుగా ఉంది. ఈపెరుగుదలలో దిగుమతులపై వచ్చే జీఎస్టీ వాటానే అధికం. దిగుమతులపై పన్ను రాబడి ఏకంగా 34.6 శాతం పెరిగి రూ.60,038 కోట్లకు చేరుకుంది. దేశీయ లావాదేవీల ద్వారా సమకూరిన జీఎస్టీ ఆదాయం మాత్రం 6.5 శాతం వృద్ధితో రూ.1,34,774 కోట్లుగా నమోదైంది. దేశీయ వసూళ్ల వృద్ధి రేటు కంటే దిగుమతులపై వసూళ్ల వృద్ధి రేటు ఎక్కువగా ఉండటం గమనార్హం.

రీఫండ్‌ల తర్వాత ప్రభుత్వానికి అందిన నికర జీఎస్టీ ఆదాయం జూన్‌లో 11.2 శాతం వృద్ధితో రూ.1,62,377 కోట్లకు చేరింది. గతేడాది ఇదే నెలలో నికర వసూళ్లు రూ.1,45,984కోట్లుగా ఉన్నాయి. ఈసారి మొత్తం రీఫండ్‌లు కూడా దాదాపు 30 శాతం పెరిగి రూ.32,436 కోట్లుగా నమోదయ్యాయి. ఇందులో దేశీయ రీఫండ్‌లు 42.9 శాతం పెరిగి రూ.17,767 కోట్లకు చేరగా, ఎగుమతులపై ఐస్‌గేట్ ద్వారా ఇచ్చిన రీఫండ్‌లు 15.6 శాతం పెరిగి రూ.14,669 కోట్లుగా ఉన్నాయి. ఇక, నికర ఆదాయాన్ని విశ్లేషిస్తే దేశీయ లావాదేవీలపై వచ్చిన నికర జీఎస్టీ రాబడి కేవలం 2.6 శాతం మాత్రమే పెరిగి రూ.1,17,007 కోట్లుగా ఉంది. అదే సమయంలో దిగుమతులపై వచ్చిన నికర కస్టమ్స్ జీఎస్టీ ఆదాయం ఏకంగా 42.2 శాతం పెరిగి రూ.45,370 కోట్లకు చేరింది.


ఇది దిగుమతులపై ఆధారపడి పన్ను వసూళ్లు ఎంతగా పెరిగాయో స్పష్టం చేస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం గణాంకాలను పరిశీలిస్తే స్థూల జీఎస్టీ వసూళ్లు 8.4 శాతం వృద్ధితో రూ.6,31,699 కోట్లకు చేరాయి. గతేడాది ఇదే సమయంలో ఈ వసూళ్లు రూ.5,82,542 కోట్లుగా ఉన్నాయి. ఇదే కాలంలో నికర జీఎస్టీ రాబడి7.1శాతం పెరిగి 5,40,218 కోట్లుగా నమోదైంది. మే నెలలో కూడా జీఎస్టీ వసూళ్లు రూ.1.94 లక్షల కోట్లుగా నమోదవగా, జూన్‌లోనూ అదే స్థాయి వసూళ్లు కొనసాగడం ఆర్థిక వ్యవస్థ పటిష్ఠతకు సూచికగా నిపుణులు భావిస్తున్నారు.




## ఇండిగో లైట్ పేరుతో కొత్త టికెట్ ఛార్జీలు

**ముంబయి, జూలై 1:** దేశీయ పౌర విమానయాన సంస్థ ఇండిగో లోబడ్జెట్‌లో ప్రయాణించాలనుకునే సాధారణ ప్రజల కోసం కొత్త ఛార్జీలతెచ్చింది. హ్యాండ్ బ్యాగ్ లేదా క్యాబిన్ లగేజ్‌తో మాత్రమే ప్రయాణించే వారి కోసం "ఇండిగో లైట్" పేరుతో ఓఎకానమీ క్లాస్ ఛార్జీల కేటగిరీని ప్రవేశపెట్టింది. లగేజీ రహిత ప్రయాణికులకు విమాన టికెట్ ఛార్జీలపై మరింత రాయితీ కల్పించడం దీని ముఖ్య ఉద్దేశ్యం. ఈ ప్రత్యేక సదుపాయం ద్వారా లభించే విమాన టికెట్ల బుకింగ్స్ నేటి నుంచే ప్రారంభం అయ్యాయి కూడా. ప్రయాణికులు ఈ టికెట్లతో జూలై 15వ తేదీ నుండి ప్రయాణాలు సాగించవచ్చని ఇండిగో యాజమాన్యం అధికారికంగా ప్రకటించింది. ఇండిగోకు చెందిన అధికారిక వెబ్‌సైట్, మొబైల్ అప్లికేషన్, నేరుగా కాల్‌సెంటర్ వంటి అధికారిక యాక్సెస్ మార్గాల ద్వారా టికెట్ బుక్ చేసుకునే వారికి మాత్రమే ఇండిగో లైట్ ప్రయోజనాలు దక్కుతాయి. డొమెస్టిక్ తో పాటు అంతర్జాతీయ నాన్ స్టాప్ విమాన ప్రయాణాలన్నింటికీ ఈ విధానం వర్తిస్తుంది. ఈ సదుపాయాన్ని వన్‌వే, రౌండ్ ట్రిప్, మల్టీసిటీ బుకింగ్‌లకు కూడా సమానంగా వర్తింపజేసుకోవడం ఇండిగో లైట్ ఛార్జీల ప్రత్యేకత. పెద్దలతో పాటు పిల్లల టికెట్లకు కూడా ఈ సదుపాయం అందుబాటులో ఉంటుందని సంస్థ తెలిపింది.

## పెట్రోడీజిల్ ధరలు తగ్గించిన నయారా




**ముంబయి, జూలై 1:** దేశవ్యాప్తంగా వాహనదారులకు నయారా ఎనర్జీ భారీ ఊరటనిచ్చింది. పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. పెట్రోల్‌పై లీటర్‌కు రూ. 5, డీజిల్‌పై లీటర్‌కు రూ. 3 చొప్పున కోత విధించింది. దేశవ్యాప్తంగా ఉన్న 7వేలకు పైగా నయారా రిటైల్ ఔట్‌లెట్లలో తగ్గిన ధరలు తక్షణమే అమల్లోకి వచ్చాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చల్లారడం, కీలకమైన సముద్రమార్గాలు తిరిగి తెరుచుకోవడంతో అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గుముఖం పట్టాయి. ఈ నేపథ్యంలోనే నయారా ఎనర్జీ ఈ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రాల వారీగా ఉండే వ్యాట్ వంటి స్థానిక పన్నుల కారణంగా తుది రిటైల్ ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. నయారా ధరలను తగ్గించినప్పటికీ, ప్రభుత్వ రంగ చమురు సంస్థలు మాత్రం పాత ధరలనే కొనసాగిస్తున్నాయి. దేశంలోని 90 శాతానికి పైగా ఇంధన మార్కెట్‌ను నియంత్రించే ఐఓసీ, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ తమ ధరలలో ఎటువంటి మార్పు చేయలేదు.

## వాట్సాప్‌లో నంబర్‌లేకుండా యూజర్‌నేమ్ సెట్టింగ్ ప్రమాదకరం అని హెచ్చరిస్తున్న కేంద్రం




**న్యూఢిల్లీ, జూలై 1:** వాట్సాప్‌లో త్వరలో యూజర్‌నేమ్ పేరుతో కొత్త ఫీచర్ రాబోతోంది. ఇకపై యూజర్లు తమ నెంబర్ కనిపించకుండా యూజర్ నేమ్ సెట్ చేసుకోవచ్చు. ఫోన్ నెంబర్ షేర్ చేయకుండా యూజర్ నేమ్ ద్వారా ఇతరులతో చాట్ చేయవచ్చు. ప్రస్తుతం ప్రయోగాత్మక దశలో ఉన్న ఈ ఫీచర్‌పై కేంద్రం దృష్టి సారించింది. ఈ ఫీచర్ ఎంత వరకు ప్రమాదకరమో పరిశీలిస్తోంది.

కొత్త ఫీచర్ ద్వారా ఏమైనా ఆన్‌లైన్ మోసాలకు అవకాశం ఉందా, యూజర్ నేమ్‌ల ద్వారా ఇతర యూజర్లకు ఎలాంటి సేఫ్టీ ఉంటుంది, తప్పుడు సమాచారం చేరవేసేందుకు ఉన్న అవకాశాలు వంటి అంశాల్ని పరిశీలించనుంది. ఈ ఫీచర్‌పై కేంద్ర ప్రభుత్వం సమీక్షించిన తర్వాతే దీనికి అనుమతి లభిస్తుంది. ఈ కొత్త ఫీచర్ ఈ ఏడాది చివరి నుంచి అందుబాటులోకి రానుంది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి ఇతర సోషల మీడియా యాప్‌లలో ఉండే యూజర్ నేమ్‌లలాగే పని చేస్తుంది. ఇందుకోసం యూజర్లు తమ యూజర్ ఐడీని రిజర్వ్ చేసుకునే అవకాశం కూడా ఉంది. దీనిపై యూజర్లకు వాట్సాప్ సమాచారం కూడా ఇస్తోంది. ఈ కొత్త ఫీచర్ వల్ల ప్రయోజనాలతోపాటు ఇబ్బందులు కూడా ఉంటాయి. ఎవరితో నైనా తాత్కాలికంగా చాట్ చేయాల్సి వచ్చినప్పుడు ఫోన్ నెంబర్‌తో పని లేకుండా యూజర్ నేమ్ ద్వారానే చాట్ చేయవచ్చు. ఇతరులు కూడా అలాగే, చాట్ చేస్తే వారి ఒరిజినల్ నెంబర్ గుర్తించడం కష్టం. కొత్త ఫీచర్ అందుబాటులోకి వచ్చినప్పటికీ, ఇప్పటికే ఉన్న బ్లాక్, అన్‌నోన్ కాలర్స్ సైలెన్సింగ్ వంటి ఫీచర్లు కొనసాగుతాయి. యూజర్ నేమ్ 3 నుంచి 35 అక్షరాల వరకు ఉండొచ్చు. ఇంగ్లీష్‌లో ఏ టు జడ్ 09 వరకు అంకెలు, డాట్, అండర్‌స్కోర్ మాత్రమే వాడుకోవచ్చు. యూజర్ నేమ్ ఇతరులు యాక్సెస్ చేయాలంటే నాలుగు అంకెలతో ఒక కీ కూడా సెట్ చేసుకోవాలి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14